

# త్రైత సిద్ధాంత

## పరిశీలన


<u>రచయిత</u>

**దన్వంతరి** (M.Sc)

రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం సభ్యుడు

శ్రీకాకుళం జిల్లా






<u>ప్రచురించిన వారు</u>

**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం**

(Regd.No.: 309/2015)

త్రైత శకము-37 ప్రథమ ముద్రణ : డిసెంబర్-2015

ప్రతులు : 1000 వెల : **60 /-**

# యోగీశ్వరుల వారి సంచలనాత్మక రచనలు

## ఇందూ జ్ఞానవేదిక ప్రచురణలు

1) త్రైత సిద్ధాంత భగవద్గీత.
2) ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.
3) ధర్మము-అధర్మము.
4) ఇందుత్వమును కాపాడుదాం.
5) యజ్ఞములు (నిజమా-అబద్ధమా?).
6) దయ్యాల-భూతాల యదార్థసంఘటనలు.
7) సత్యాన్వేషి కథ.
8) మంత్రము-మహిమ (నిజమా-అబద్ధమా)
9) శ్రీకృష్ణుడు దేవుడా, భగవంతుడా.
10) గీతా పరిచయము (తెలుగు,ఇంగ్లీషు)
11) కలియుగము (ఎప్పటికీ యుగాంతము కాదు).
12) జనన మరణ సిద్ధాంతము.
13) మరణ రహస్యము.
14) పునర్జన్మ రహస్యము.
15) త్రైతాకార రహస్యము (త్రైతాకార బెర్ముడా)
16) కథల జ్ఞానము.
17) సామెతల జ్ఞానము.
18) పొడుపు కథల జ్ఞానము.
19) తత్త్వముల జ్ఞానము.
20) తిట్ల జ్ఞానము-దీవెనల అజ్ఞానము.
21) గీతం-గీత (పాటల జ్ఞానము).
22) తత్త్వార్థ బొమ్మల జ్ఞానము.
23) దేవాలయ రహస్యములు.
24) ఇందూ సాంప్రదాయములు.
25) మన పండుగలు (ఎలా చేయాలో తెలుసా?)
26) జ్యోతిష్యశాస్త్రము (శాస్త్రమా-అశాస్త్రమా?)
27) తల్లి తండ్రి.
28) గురు ప్రార్థనామంజరి.
29) త్రైతారాధన.
30) సమాధి.
31) ప్రబోధ.
32) సుబోధ.
33) ప్రసిద్ధి బోధ.
34) సుప్రసిద్ధి బోధ.
35) సిలువ దేవుడా?
36) మతాతీత దేవుని మార్గము.
37) దేవుని గుర్తు - 963.
38) మతము-పథము.
39) ప్రబోధానందం నాటికలు.
40) ఇందువు క్రైస్తవుడా?
41) నిగూఢ తత్త్వార్థ బోధిని.
42) ఆత్మలింగార్థము.
43) నాస్తికులు-ఆస్తికులు.
44) హేతువాదము-ప్రతివాదము.
45) గుత్తా.
46) ప్రబోధ తరంగాలు.
47) త్రైత సిద్ధాంతము.
48) రూపము మారిన గీత.
**49) ప్రథమ దైవగ్రంథము భగవద్గీత.**
**50) మధ్యమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**51) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**52) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు (రెండవ భాగము)**
53) ద్రావిడ బ్రాహ్మణ.
54) తీర్పు.
55) కర్మ పత్రము.
56) ప్రవక్తలు ఎవరు?
57) ధర్మశాస్త్రము ఏది?
58) మత మార్పిడి దైవద్రోహము.
59) త్రైతశక పంచాంగము.
60) త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ఘంటు.
61) స్వర్గము ఇంద్రలోకమా! - నరకము యమరాజ్యమా!!
62) జీహాద్ అంటే యుద్ధమా?
63) మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు.
64) దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
65) అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
66) వార్తకుడు-వర్తకుడు.
67) దేవుని చిహ్నము.
68) ఏది నిజమైన జ్ఞానము?
69) ప్రతిమ×విగ్రహ-దైవము×దెయ్యము
70) మరణము తర్వాత జీవితము
71) ఏ మతములో ఎంత మతద్వేషము?
72) హిందూ మతములో సిద్ధాంతకర్తలు

# యోగీశ్వరుల వారి సంచలనాత్మక ప్రసంగాలు

*DVD'S*

01. సంతకము.
02. సాంప్రదాయము.
03. త్రైతశకము.
04. కోడిపుంజు-పాదరసము.
05. యుగము-యోగము
06. నైజం-సహజం.
07. ఆత్మకు వెంట్రుక గుర్తు.
08. పైత్యం-సైత్యం.
09. శైవము-వైష్ణవము.
10. ఇందూమహాసముద్రము.
11. సృష్ఠి-సృష్ఠికర్త.
12. కాయ-పండు-కాయ.
13. జ్ఞానము-విజ్ఞానము.
14. వార-మాస-వత్సర.
15. సేకూవలి-కూలిసేవా.
16. ధర్మము-అధర్మము.
17. ఏక్‌నిరంజన్-అలక్‌నిరంజన్.
18. గురువులేని విద్య గ్రుడ్డివిద్య.
19. బట్టతల.
20. భగవంతుడు.
21. ద్రావిడులు-ఆర్యులు.
22. ప్రభువు-ప్రభుత్వం.
23. భూతం-మహాభూతం.
24. ప్రభు-ప్రజ.
25. యాదవ్.
26. పుస్తకము-గ్రంథము.
27. వెలుగుబంటు.
28. ప్రకృతి-వికృతి.
29. మాట-మందు.
30. ఏకత-ఏకాగ్రత.
31. హరికాలు-హరచేయి.
32. పుట్టగోసి-మొలత్రాడు.
33. 1 2 3 గురుపౌర్ణమి.
34. చమత్కార ఆత్మ.
35. క్షమించరాని పాపము.
36. మాయకుడు-అమాయకుడు.
37. మరణము-శరీరము
38. ఎదమీదముద్ర-తల్లి తండ్రి గుర్తు.
39. ద్వితీయుడు-అద్వితీయుడు
40. బయటి సమాజం-లోపలి సమాజం.
41. సేవా శాతము.
42. ప్రపంచ శ్రద్ధ-పరమాత్మ శ్రద్ధ.
43. శ్రీకృష్ణాష్టమి.
44. దేవునిజ్ఞానము-మాయమహత్యము
45. తల్లి తండ్రి.
46. తల్లి తండ్రి-గురువు దైవము.
47. సమాధి.
48. మతము-పథము.
49. కలియుగము
50. దివ్యఖురాన్-హదీసు.
51. పుట్టుట-గిట్టుట.
52. తల్లి.
53. గోరు-గురు.
54. కర్మ మర్మము.
55. ఆత్మ.

# యోగీశ్వరుల వారి సంచలనాత్మక ప్రసంగాలు

*DVD'S*

56. తాత.
57. గురుపౌర్ణమి.
58. ఇందువు-హిందువు.
59. శ్రీకృష్ణజన్మ మధుర.
60. ఆత్మపని.
61. కర్మ లేని కృష్ణుడు-
    కర్మ ఉన్న కృష్ణుడు.
62. త్రైత సిద్ధాంతము
63. సహజ మరణం-
    తాత్కాలిక మరణం.
64. స్త్రీ-పు / లింగము
65. దేశం మోసం-దేహం మోహం
66. యోగీశ్వరుల జన్మదిన సందేశము.
67. జీర్ణ+ఆశయము
68. మేఘం ఒకభూతం-
    రోగం ఒకభూతం.
69. దేవునికి మతమున్నదా?
70. ఇచ్ఛాధీన కార్యములు-
    అనిచ్ఛాధీన కార్యములు.
71. ఏది ధర్మము
72. అధర్మ ఆరాధనలు.
73. మూడు పుట్టుకలు-రెండు జాగాలు
74. పుట్టినరోజు ఎవ్వరికీ రాదు.
75. నిదర్శ - నిరూప
76. నటించే ఆత్మ
77. సంచిత కర్మ
78. గురువు ఎవరు?
79. శ్రీకృష్ణుడు ఎవరు?
80. సుఖము-ఆనందము
81. టక్కుటమారా, ఇంద్రజాల
    మహేంద్రజాల, గజకర్ణ గోకర్ణ.
82. భయం
83. దశ-దిశలు.
84. ఆడించే ఆత్మ
85. స్వార్థ రాజకీయం (స్వ+అర్థ రాజకీయం)
86. మూడు నిర్మాణాలు-ఒక పరిశుభ్రత
87. ఏది శాస్త్రము?
88. తెలుగులో మూడు-ఆరు-తొమ్మిది.
89. 6-3=6.
90. గుర్తింపబడనివాడు గురువు.
91. జ్ఞానము దగ్గర జాగ్రత్త!
92. చంద్రాకారము (బట్టతల).
93. మతములలో పవిత్రయుద్ధము.
94. మూడు గ్రంథములు.
95. ఏడు ఆకాశములు.
96. దైవగ్రంథము
97. జ్ఞానము కబ్జా అయ్యింది.
98. భక్తి-భయము.
99. జ్ఞానశక్తి.
100. కాలజ్ఞాన వాక్యములు.
101. అర్థము-అపార్థము.
102. తోలేవాడు.
103. గురు చిహ్నం.
104. భక్తి-శ్రద్ధలు
105. దేవుడు ఇద్దరా! ఒక్కరా!!
106. పురుషోత్తమ
107. మతద్వేషము
108. నీ వెనుక వాడు
109. ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.

# ఇందూ జ్ఞానవేదిక ప్రచురణలు లభించు చిరునామా

## ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణమందిరము)

చిన్నపొడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా) A.P.
Cell : 9866512667, 9951675081, Fax : 08558-225966.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
అనంతపురము టౌన్, A.P.
Cell : 9705959390, 9985580099

**కె.లక్ష్మీనారాయణాచారి** (ప్రెసిడెంట్)
మార్కెట్‌స్ట్రీట్, ధర్మవరం, అనంతపురం (జి)
Cell:9440556968,9290012413,9440601136.

**బి. ఆదిశేషయ్య** (టీచర్) (ప్రెసిడెంట్)
గుత్తి, అనంతపురం జిల్లా
Cell : 9491362448, 7382986963.

**పి. ఆదినారాయణ** (ప్ర.సభ్యుడు)
ముద్దిరెడ్డి పల్లి (గ్రా॥), అనంతపురం (జిల్లా).
Cell : 9440745800, 7259851861.

**ఎ. నాగేంద్ర** (ప్రెసిడెంట్) : 9493622669
క్రొత్త చెరువు (గ్రా, మం) అనంతపురం జిల్లా.
9959316410, 9949995090.

**టి.వి. రమణ** (ప్రెసిడెంట్)
ముదిగుబ్బ (గ్రా) అనంతపురం జిల్లా
Cell : 9440980036, 8185020272.

**కె.వెంకటేశ్వర్లు** (ప్ర.సభ్యుడు)
నందికొట్కూరు, కర్నూలు జిల్లా
Cell:9440047256, 9701956599

**పి. నాగయ్య** (ప్ర.సభ్యుడు)
వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూలు టౌన్
Cell : 9440244598, 9849303902

**ఎన్.వి. రామకృష్ణ** (ప్ర.సభ్యుడు)
బొద్దాం (గ్రా), రాజాం (మం), శ్రీకాకుళం
Cell : 9494248963, 9959779187.

**ఇందూ జ్ఞానవేదిక** (Head Office)
**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం**
Cell:9491040963, 9032963963, 9848590172.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
విశాఖపట్టణము, ఆంధ్రప్రదేశ్
7674979663, 9440042763, 8977713666, 9247826253

**ఎన్.బి. నాయక్** (ప్ర.సభ్యుడు)
పెదమడక, అగనంపూడి,విశాఖపట్నం (జిల్లా)
Cell : 7396492239, 9248315309, 7386212589.

**వి.సి.వర్మ (గురూజీ) ఆనందాశ్రమము**
మజ్జివలస (గ్రా, పోస్టు), భీమిలి (మం),
విశాఖపట్నం (జిల్లా), 9441567394, 9502172711.

**వి. శంకర రావు** (టీచర్) (ప్రెసిడెంట్)
అశోక్‌నగర్, విజయనగరము (జిల్లా).
Cell : 9703534224, 9491785963.

**తులసీ రావు**
Opp. T.T.D కళ్యాణమండపం, విజయనగరము (జిల్లా).
Cell : 9441878096, 9030089206.

**డా॥బి. ధర్మలింగాచారి** (ప్ర.సభ్యుడు)
శ్రీ కనక మహాలక్ష్మి క్లినిక్,
(S కోట), విజయనగరము (జిల్లా).
Cell: 08966-275208, 9704911737

**టి. ఉదయకుమార్** (ప్రెసిడెంట్)
భీమవరం 1టౌన్, ప.గో.జిల్లా
Cell : 9948275984, 7386433834.

# ఇందూ జ్ఞానవేదిక ప్రచురణలు లభించు చిరునామా

**డా॥యం. వెంకటేశ్వర రావు** (ప్రెసిడెంట్) MD (acu)
శాంతినగర్, నెల్లూరు జిల్లా.
Cell : 9440615064, 9246770277.

**టి. వీరనారాయణ రెడ్డి** (ప్ర.సభ్యుడు)
బట్టేపాడు గ్రా॥ ఆత్మకూరు మం॥,నెల్లూరు జిల్లా
Cell : 9494618322, 8374923363

**అనమల మహేశ్వర్** (ప్రెసిడెంట్)
చవటపాల్యం (గ్రా), నెల్లూరు జిల్లా.
Cell : 9494631664,9490809181, 8106065300.

**రౌతు శ్రీనివాసరావు** (ప్రెసిడెంట్)
ఏటుకూరు రోడ్, దర్గామాన్యం,గుంటూరు (జి)
Cell : 9948014366, 9052870853

**ఘడియం. పెద్దరెడ్డి** (ప్ర.సభ్యుడు)
నరసరావుపేట, గుంటూరు జిల్లా
Cell : 9989204097, 9849555738

**పోటు వెంకటేశ్వర్లు (గురూజీ)** (ప్రెసిడెంట్)
హుజూర్‌నగర్, నల్గొండ జిల్లా.
Cell : 9848574803, 9866423853.

**చెన్న ఆంజనేయులు** (కరస్పాండెంట్)
జ్ఞానోదయ హైస్కూల్, ఇటిక్యాల,
రాయికల్ మం॥, కరీంనగర్ (జిల్లా)
Cell : 95507 97782, 95538 30871

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ (జిల్లా).
Cell : 8790558815, 9440655409, 9701261165.

**కె.అశోక్‌బాబు** (టీచర్) (ప్రెసిడెంట్)
రామాపురం (గ్రా), వి.కోట (మం).
చిత్తూరు జిల్లా Cell : 9440305700,

**వి. రామక్రిష్ణన్** (వైస్ ప్రెసిడెంట్)
కుప్పం,చిత్తూరు జిల్లా. Cell : 9652755110

**డి. బాలాజీ** (వైస్ ప్రెసిడెంట్)
బంగారు పాళ్యం (గ్రా), చిత్తూరు జిల్లా.
Cell : 9985483241, 7396077408.

**బాలం లక్ష్మీనరసింహులు** (ప్రెసిడెంట్)
మదనపల్లి, చిత్తూరు జిల్లా.
Cell : 9440825533, 8519938999.

**వై. రేణుక దేవి** (ఇ.సభ్యులు)
పద్మావతినగర్, తిరుపతి టౌన్
Cell : 9491773455, 9032903955.

**షఫీ షేక్** (Vice President, K.I.S.S)
చెన్నై, తమిళనాడు రాష్ట్రం., Cell:09445554354.

**షేక్ ఇబ్రహీం** (K.I.S.S Member)
కర్నూల్ టౌన్, ఆం.ప్ర. Cell : 70950 08369

**యం. అల్లీపీర్** (K.I.S.S Member)
మడకశిరా, అనంతపురం జిల్లా, ఆం.ప్ర.
Cell : 89780 58081

**షేక్ అమీర్ అలీ** (President, K.I.S.S)
నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
Cell : 9505768181

# ముందుమాట (అభిప్రాయం)

నాయొక్క ఆధ్మాత్మిక ప్రస్థానంలో ఎన్నో సందేహాలు ఉండేవి. వాటిలో కొన్నింటికి సమాధానాలు దొరికినా ఇంకా అసంతృప్తినే మిగిల్చాయి. సమాధానాలు చెప్పిన వారిలో చిన్న స్వామీజీలనుండి పెద్ద గురువులని పేరుపెట్టుకుని ఉన్నవారూ కలరు. వారికి వారి ఆత్మ అందించినంతవరకు వారు చెప్పగలిగారు. అయినా నా సందేహాలు పాక్షికంగానే తీరాయి. ఆ సందేహాలు ఏమిటి అనేవి మీకు వాటిని ఏకరువు పెట్టి మిమ్మల్ని విసిగించను, కానీ ఆ ప్రశ్నలు ఏమిటి అనేవి ఈ **"త్రైత సిద్ధాంత – పరిశీలన"** అనే ఈ అంశంలో అంతర్లీనంగా మీకు కనిపిస్తాయి. బహుశా ఆ ప్రశ్నలు పరోక్షంగా ఉన్ననూ వాటి జవాబులు మాత్రము ప్రత్యక్షంగా ఈ అంశాలలో మీకు దర్శనమిస్తాయి.

ముఖ్యంగా నా పరిశీలనలో తేలిన విషయమేమిటంటే! ఈ త్రైత సిద్ధాంతం అనేది సృష్టి మొదటిలోనే సూర్య (గ్రహమునకు) గోళమునకు ఆ గ్రహములో ఉన్న జీవునికి దేవుని వాక్కు ద్వారా తెలియబడింది. 'వజ్రము వెతకదు, వెతకబడుతుంది" కనుక ఈ **"త్రైత సిద్ధాంతము"** వజ్రంవలె ఉన్నది. ఇప్పుడు అది వెతకబడింది, దొరికింది. దానిని మనందరికీ అందించారు, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు. ఆయన ధర్మసంస్థాపనకై వచ్చిన భగవంతుడు అనేది నా అభిప్రాయము. ఆ విషయాన్ని మీ అంతట మీరు తెలుసుకోగలరు కానీ, మా అభిప్రాయముతో అంగీకరించమని మేము ఎవ్వరినీ నిర్బంధించటం లేదు.

నా పరిశీలనలో ముఖ్యంగా త్రైతసిద్ధాంత గ్రంథములలో తెలిపిన ఆధ్యాత్మిక విషయాలకు ప్రపంచసంబంధమైన ఆధారములను కూడా కొన్నింటిని చూపించటం జరుగుతుంది. ముఖ్యముగా త్రైత సిద్ధాంతమునకు ఆధారము త్రైత సిద్ధాంత గ్రంథములే అగును. వాటికి ప్రపంచ సంబంధముగా ఆధారాలతో ఏకీభవించటం, ఏకము చేయటం అసాధ్యమైన పనే అగును. ఎందుకనగా త్రైత సిద్ధాంతగ్రంథములలో తెలియబడిన విషయములు ఇంతవరకు ఈ ప్రపంచములో ముందెవ్వరూ చెప్పలేదు, చెప్పలేరు. ఈ

మాటలు మీకు అహంభావ పూరితముగా కనిపించినా, వందకు వంద శాతము వాస్తవమని చెప్పుచున్నాను. అయితే శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు తెల్పిన కొన్ని సంచలనాత్మక ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఆచార్యులవారు, రచయితలు, స్వామీజీలు మరియు కొన్ని సైన్స్ గ్రంథాలను వ్రాసిన పుస్తక రచయితలు వారికి తెలియకుండానే వారి ఆత్మ అందించిన విషయాలను ఈ పరిశీలనలో చర్చతో పాటు కొంత ఆధారాలతో సువిమర్శ చేయబడింది. అదే విధంగా కొంత ఇంటర్‌నెట్ (అంతర్జాలం) నుండి న్యూస్‌పేపర్స్ (వార్తాపత్రికల) నుండి కూడా కొంత సమాచారము సేకరించబడింది. ఆ విషయాలను మా త్రైత సిద్ధాంతంలో ఏ త్రోవలో మమేకమై ఉన్నాయో తెలియబరచ తలిచాను.

ఈ విధంగా చేయటంలో ముఖ్య ఉద్దేశ్యం మాత్రము ప్రజలకు త్రైత సిద్ధాంత జ్ఞానమును పరిచయం చేసి వారిని మిగతా త్రైత సిద్ధాంత గ్రంథములలో ఉన్న సమాచారము తెలుసుకునేందుకు ఒక మెట్టుగా ఉపయోగపడాలనే శుభ ఆకాంక్ష మాత్రమే. ఈ గ్రంథము చదివిన తర్వాత తప్పక మీకు స్వామివారు వ్రాసిన సుమారు 70 గ్రంథములు చదవాలనే శ్రద్ధ మీకు కలగాలని, తద్వారా ఈ జగతి అంతా జ్ఞానులు కావాలని, మీ అందరి జ్ఞానులలో నేనూ ఒక జ్ఞానిని కావాలనే పరిశీలన అనే అంశం వ్రాయటం తప్ప, సూర్యుని వెలుతురు ముందు మిణుగురు పురుగుల వెలుతురు ఎటువంటిదో త్రైతసిద్ధాంత గ్రంథములపైన నా పరిశీలన అంతే! అంటే మిణుగురు పురుగుల వెలుతురంత. త్రైతసిద్ధాంత జ్ఞానము అనే సూర్యుని నుండి వచ్చే ఆధ్యాత్మిక కిరణాలను **శ్రద్ధ** అనే భూతద్దంతో వీలైనన్నింటిని మనలోకి శోషించుకుందాము రండి...

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**దన్వంతరి**

## 1) త్రైత సిద్ధాంతము - భగవద్గీత

**"త్రైత సిద్ధాంతము"** అనే పదములో త్రైతం అనగా మూడు అని అర్థము. అయితే ఏమిటా మూడు అనగా! మూడు ఆత్మలు. ఏమిటీ మూడు ఆత్మలు అనగా! ఒకటి జీవాత్మ, రెండు ఆత్మ, మూడు పరమాత్మ. ఇవి ఎక్కడో లేవు మనందరి శరీరాలే కాకుండా సర్వ జీవరాశుల శరీరము లలో కూడా కలవు. అంటే జీవాత్మలమైన మనల్ని కర్మానుసారము జరిగే పనులను జరిపించే శక్తిని ఇచ్చి నడిపించేది ఆత్మ. ఇక జీవాత్మ ఆత్మలకు సాక్షిగా ఉండి అంతటా నిండి ఉన్నది పరమాత్మ, ఆయనే దేవుడు. ఈ విషయాలు మిమ్మల్ని ప్రక్కత్రోవ పట్టించడానికి శ్రీశ్రీశ్రీ యోగీశ్వరుల వారు క్రొత్తగా చెపుతున్నది మాత్రము కాదు. దీనికి ఆధారము బ్రహ్మవిద్యా శాస్త్రమైన భగవద్గీతయే. భగవద్గీతలో 15వ అధ్యాయము పురుషోత్తమ ప్రాప్తి యోగము 16, 17 శ్లోకములే ఆధారము, ఆ శ్లోకాలు వరుసగా ఇలా కలవు చూడండి.

శ్లో॥ 16 : ద్వా విమౌ పురుషౌ లోకే క్షర శ్చాక్షర ఏవచ ।
క్షర స్సర్వాణి భూతాని కూటస్థోక్షర ఉచ్యతే ॥

పై శ్లోకములో ముఖ్యంగా గమనించాల్సింది "పురుషౌ" అనే పదమునే. ఇక్కడే మిగతా భగవద్గీత రచయితలు తప్పుగా 'పురుషౌ' అనే పదాన్ని ప్రత్యేకంగా తీసుకోలేదు అన్నది నా అభిప్రాయం. 'ద్వావిమౌ పురుషౌ' ఇద్దరు పురుషులు ఈ లోకంలో అనగా శరీరాలలో ఉన్నారు. ఒకడు 'క్షరుడు' రెండవవాడు 'అక్షరుడు' ఈ రెండూ పురుషవాచకంగానే అర్థము చేసు కోవలెను. ఇక్కడ శరీరములు అనేవి ప్రకృతి నుండి తయారు చేయబడ్డాయి. ప్రకృతి స్త్రీ తత్త్వం కల్గి ఉన్నదని భగవద్గీతలోనే కలదు. ఎందుకనగా! "ప్రకృతి మీకు అందరికీ తల్లివంటిది, నేను తండ్రివంటివాడిని"

అని శ్రీకృష్ణుడు గుణత్రయ విభాగయోగములో 4వ శ్లోకంలో విశదపరిచి నాడు. ఆ శ్లోకాన్ని చూసినట్లైన...

శ్లో॥ 4 : సర్వయోనిషు కౌంతేయ మూర్తయః సమ్భవన్తి యాః ।
తాసాం బ్రహ్మ మహద్యోనిః అహం బీజప్రదః పితా ॥

మరి అన్ని భగవద్గీతలలో క్షరుడు, అక్షరుడు అని పురుషవాచకం గానే చెప్తూనే క్షరుడు = ఏకవచన పులింగము అని మరచిపోయి, ఒక్క దాటువేసి 'క్షరము' అనగా నాశనమయ్యేది అని స్త్రీవాచకాన్ని చేసేసి, అన్నీ నాశనమయ్యేవి అని ప్రకృతితో తయారయిన శరీరాలను క్షరము అనేశారు. క్షరుడు అనే పులింగవాచకంతో భగవంతుడు చెప్తే, క్షరముగా మార్చటం అనగా 'క్షరుడు'ను 'క్షరము'గా మార్చటం పాండిత్యమా? ఒక్కసారి ఈ మాట అన్నందుకు ఆవేశపడకుండా, తాపీగా ఆ తప్పిదాన్ని పరికించండి. అయితే అసలైన భావాన్ని శ్రీ యోగీశ్వరుల వారు చెప్పారు. అది ఏమనగా! ఈ లోకంలో క్షరుడు, అక్షరుడు అనేవారు ప్రతీ శరీరములో ఉన్నారు. క్షరుడు అనగా జీవాత్మ అనగా మనము. మనము వేరు, మన శరీరాలు వేరు అని ముందు అర్థము కావాలి. శరీరాలు ఎప్పటికైనా నాశనము అవుతాయి కదా! అని క్షరము అని నాశనం అని క్షరమును శరీరములుగా చెప్పుకున్నారుగానీ, ఆ శరీరాలు ప్రకృతి (పంచమహాభూతాలు) తో చేయబడినవి. కనుక ప్రకృతి స్త్రీ స్వరూపం కనుక 'క్షరుడు' అని పులింగాన్ని ఉపయోగించరాదు. మరి క్షరుడు అనగా జీవుడు ఎన్నో జన్మలు ఎత్తి ఎంతోకాలము శరీరాన్ని మారుస్తున్నా, ఎప్పటికైనా జీవునిగా నాశనమై మోక్షాన్ని పొంది జన్మరాహిత్యం పొందాల్సిందే! మరి అప్పుడు జీవుడు (నీవు) లేకుండా పోతాడు(వు). క్షరుడు అనగా జీవుడు అనే పదాన్ని

మనమందరము ఎందుకు పులింగ వాచకంగానే అర్థము చేసుకో లేకపోయాము. శరీరములు ఆడ, మగగా ఉన్ననూ ఆ శరీరములలో ఉండే జీవుడు మాత్రము పురుషుడే అగును. ఎందుకనగా! సృష్టిఆదిలోనే దేవుని నుండి లేదా పరమాత్మనుండి వచ్చినవి జీవాత్మ (క్షరుడు), ఆత్మ (అక్షరుడు) కనుక. దేవుడు అనే వాడిని పురుషునిగానే గుర్తిస్తూ, పురుషుని నుండి వచ్చిన రెండు ఆత్మలను పులింగవాచకంతోనే గుర్తించాలి. అలా అర్థము చేసుకోక పోతే జీవుడు ఎప్పుడూ పుడుతూనే ఉంటాడు. ఎప్పటికీ నాశనం అవడు, మోక్షము కూడా వాడికి అవసరం లేదని తప్పుగా చెప్పుకోవలసిన అగత్యం వస్తుంది. ఇక అక్షరుడు అనగా నాశనం కానివాడు అని అర్థము. అతడు జీవుడు అనే క్షరునితో కలసి కూటస్థంగా మన శరీరాలకు శక్తినిచ్చి పనులు చేయిస్తున్నాడు. ఇతను శరీరమంతా నఖ, శిఖ పర్యంతం ఉన్నవాడు, నీవు (జీవాత్మవు) శరీరములో తలయందు ఒక్కచోట రవ్వంత ఉన్నావు. క్షరుడు ఎప్పటికైనా జన్మలనుండి తప్పించుకుని పుర్తిగా లేకుండా పోవలసిందే. నీవు ఎప్పుడైతే నాశనమై పోతావో, అప్పుడు ఆ శరీరములో ఉండే అక్షరుడైన ఆత్మ అఖండంగా ఉన్న ఈ ప్రపంచములో లీనమైపోతుంది. ఆ ఒక్క ఆత్మయే సర్వశరీరములలో ఖండములుగా అన్ని ఆత్మలుగా కనిపిస్తున్నా, ఆత్మ అఖండమే అగును. కనుక ఎప్పటికీ నాశనమవ్వదు కనుక ఆ ఆత్మనే 'అక్షరుడు' అని అన్నారు.

రవ్వంతగా ఉన్న జీవుడు (జీవాత్మ) ఏమీ చేయలేడు కానీ, వాడి కర్మానుసారం అన్ని పనులను (చెడు, మంచి) అన్నింటినీ చేయించేవాడు ఆత్మయే. అయితే ఆ పనులలో వచ్చే ఫలితాన్ని మాత్రము జీవుడు (జీవాత్మ) అనుభవిస్తున్నాడు. కానీ అందరూ జీవుడే అన్ని పనులు చేస్తున్నాడు అని భ్రమిస్తున్నారు. ఈ విధముగా క్షరుడు, అక్షరుడు అనే పదాలకు యోగీశ్వరుల

వారి వివరణ చదివిన తరువాత ఇంత వివరంగా ఉంటే ఎందుకు అర్థము చేసుకోలేక పోయాము అని నాకు అనిపించినది. తరువాత వెంటనే 17వ శ్లోకంలో ఏమి చెప్పారా అని పరికించి చూశాను. అందులో ఏముందంటే...

శ్లో॥ 17 : ఉత్తమః పురుష స్త్వన్యః పరమాత్మే త్యుదాహృతః ।
యో లోకత్రయ మావిశ్య బిభర్త్య వ్యయ ఈశ్వరః ॥

దీని అర్థం శ్లోకంలో "మూడవ పురుషుడైనవాడు జీవాత్మ, ఆత్మలకు అన్యంగా (పరముగా) పరమాత్మగా ఉన్నాడని ఉన్నది. వాడే దేవుడు, ఈశ్వరుడు ఆయన అంతటా అణువణువునా వ్యాపించి క్షరుడైన జీవునికి, అక్షరుడైన ఆత్మకు సాక్షిగా ఉన్నాడు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనగా క్షరుడు, అక్షరుడు, పురుషోత్తముడని ముగ్గురుని పురుషవాచకంగానే రెండు శ్లోకాలలో చెప్పారు. కనుక ముగ్గురి పురుషుల సిద్ధాంతమైన **"త్రైత సిద్ధాంతం"** భగవద్గీతలో ఉన్నట్లే కదా! అంటే వజ్రం వెతకబడినట్లే కదా!

మరి ప్రకృతిని కూడా దేవుడే సృష్టించాడు కదా! అవి నాశనం అవుతున్నవి కదా! మరి ఆ విధంగా నాశనమయ్యే ప్రకృతిని ఏమనాలి? అని ప్రశ్నిస్తే యోగీశ్వరుల వారు ఏమి చెప్తున్నారంటే, ప్రకృతి రెండు విధములు "చర ప్రకృతి" మరియు "అచర ప్రకృతి". ప్రకృతి అనే పదములో ప్ర+కృతి అని కలదు. ప్ర అనగా విశిష్టమై, ప్రముఖమైన అని అర్థము. అదే విధముగా కృతి అనగా చేయబడినది అని అర్థము. పంచమహాభూతాలతో ఈ ప్రకృతి ఉన్నది. అనగా గాలి, అగ్ని, నీరు, ఆకాశం, భూమితో తయారు చేయబడినది ప్రకృతి. అయితే ఇవి సృష్టి ఆదినుండీ ఉన్నవి కదా! ఎక్కడ నాశనం అయ్యాయి? ఇప్పటికీ అవి మనముందే ఉన్నవి కదా! మరి ప్రకృతిని క్షరముగా, నాశనం అయ్యేది

అని ఎట్లా చెప్పవచ్చును. చెప్పుటకు, వ్రాయుటకు అందని పరమాత్మ నుంచి మొదట ఆకాశము, గాలి, అగ్ని, నీరు, భూమి అను ఐదు శక్తి నిర్ముక్తములైన భాగములు బయల్పడినవి. ఆ విధముగా బయటపడిన తరువాత ఆ ఐదు మరల రెండు భాగములుగా విడిపోయినవి. ఈ విధముగా మొదటి భాగములుగా ఉన్న ఆకాశం, గాలి, అగ్ని, నీరు, భూమి వలన మనం జీవించగలుగుచున్నాము. దీనినే ప్రపంచము అందుము. దీనినే **'అచర ప్రకృతి'** అందురు. మిగిలిన ఐదు భాగములతో పరమాత్మ అంశ కూడుతూ జీవుడు, మనస్సు, బుద్ధి, చిత్తం, అహం అను అంతఃకరణములు, వ్యాన, సమాన, ఉదాన, ప్రాణ, అపాన వాయువులు అను పంచప్రాణములు, కన్నులు, చెవులు, చర్మము, నాలుక, ముక్కు అనే జ్ఞానేంద్రియాలు, రసము, శబ్దము, స్పర్శ, రూప, గంధము (వాసన) అను పంచతన్మాత్రలు అలాగే గుదము, నోరు, చేతులు, పాదములు, లింగము అనే కర్మేంద్రియాలు తయారయినవి. వీటినన్నింటినీ కలిపి **'చరప్రకృతి'** అంటారు. ఈ చరప్రకృతితో కూడినవి కదలిక కలిగి ఒకప్పుడు ఉండి తరువాత లేకపోవచ్చు. కానీ పైన చెప్పిన అచర ప్రకృతి మాత్రము ఎప్పటికీ ఉండును. కానీ ఎట్లా చెప్పిన దేవుని శాసనం ప్రకృతి స్త్రీ తత్త్వము కలిగినదే అది చరప్రకృతైనా, అచర ప్రకృతైనా. సరే! కనుక పై **'ద్వావిమౌ పురుషౌలోకే క్షర, అక్షర యేవచ'** అనే శ్లోకములో ఇద్దరినీ పులింగవాచకం గానే చెప్పవలెను. క్షరుడుగానే చెప్పవలెనుగానీ క్షరుడు అనే పులింగాన్ని మనకు అనుకూలంగా 'క్షర' అనే స్త్రీలింగాన్ని చేసేసి, ప్రకృతిగా అర్థాలకు తాత్పర్యము వ్రాయుటం ఎంతవరకు సమంజసమో ఒక్కసారి సావధానంగా ఆలోచించండి. 'వేదాంత పంచదశ' అనే గ్రంథంలో ఆదిశంకరులు వ్రాసిన శ్లోకంలో చెప్పిన దానిని బట్టి ఇద్దరి పురుషులుగానే అర్థము చెప్పుకున్నారని గుర్తు చేస్తూ ఆ శ్లోకాన్ని క్రింద ఇస్తున్నాను చూడండి.

శ్లో॥ ద్వా విమౌ పురుషౌ లోకే సూర్య మండల భేదినే ।
పరివ్రాడ్యో గయుక్తశ్చ శరేణాభి ముఖో హతః ॥

ఈ లోకంలో యోగాభ్యాస నిరతుడైన యతీశ్వరుడును, రణ రంగమున శత్రువును ఎదురించి బాణములచే నిహతుడైన వీరుడును, ఈ ఇరువురు పురుషులు సూర్యమండలం ద్వారా పుణ్యలోకాలకు చేరుదురు (గోవింద రాజీయం, 'వేదాంశపంచదశ' పుస్తకం నుండి విద్యారణ్య విరచితం.)

ఈ శ్లోకములో ఉన్న తాత్పర్యము ప్రకారము జరుగునో లేదో, వాస్తవమో కాదో, అనే విషయాన్ని ప్రక్కకు పెడితే **'ద్వా విమౌ పురుషౌ లోకే'** అనే పదంలో ఇద్దరినీ పురుషులుగానే అర్థము చెప్పుకున్నవారు. భగవద్గీతలో ఉన్న శ్లోకంలో అదే పదానికి ఎందుకు క్షర, అక్షర అనే వారిని పురుషులుగానే ఎందుకు అర్థము చెప్పుకోలేదో పండితవరేణ్యులు ఆలోచించగలరు.

## 2. ఇందు - హిందు

పై రెండు పదములలో 'ఇందు' అనగా చంద్రుడు అని అర్థము. ఈ విషయము తెలియుటకు పండితుడే కానక్కరలేదు అనేది నా అభిప్రాయం. ఈవిషయాన్ని ఎంతో గట్టిగా చెప్పుచున్నాను. ఎందుకంటే మొట్టమొదట ఈ ప్రపంచములో ఉన్న జనులందరూ ఆధ్యాత్మికంగా చాలా ముందుగా ఉన్న రోజులవి. చంద్రుడు జ్ఞానానికి గుర్తు అంటే 'అవును' అని వదిలివేసే వారు ఆ రోజు లేరు. దానిని ఆచరణలో ఆ చంద్రున్ని జ్ఞానానికి గుర్తుగా వాడేవారు. ఆ చంద్రున్నే ఆనాటి పండితులు ఇందు అనే పదంతో కూడా గౌరవించేవారు. ఆ గౌరవం ఇచ్చే భావంలోనే పుట్టిన పిల్లల నామకరణంలో

'ఇందు' అని 'ఇందువదన' అని 'ఇందిర' అని ఆడపిల్లలకు, అదే అర్థము వచ్చేవిధంగా చందు, చంద్ర అనే పదాలను మగపిల్లలకు పేర్లుగా పెట్టేవారు. చంద్రున్ని జ్ఞానానికి గుర్తుగా గుర్తించి, ఆ విధముగా మనమందరం జ్ఞానులం కావాలి అనే సంకల్పంతో ప్రజలందరినీ 'ఇందువులు' అని పిలుచుకునేవారు. ఆ విధముగా ఇప్పటికీ మన మందరమూ ఇందువులమే కావాలి. కానీ మధ్యలో కొందరు వలసవాదులు పనిగట్టుకొని లిపిలేని భాషకు లిపి కల్పించి, సంస్కరించబడిన భాషగా దానిని రూపుదిద్ది, ఎప్పటికైనా ఇప్పుడున్న ప్రజలందరూ 'ఇందువులు' అంటే, చంద్రుడని, అది జ్ఞానానికి గుర్తు అని పూర్వచరిత్ర తెలుసుకుంటారని, పండితులు అని అనిపించుకుని పబ్బం గడుపుతున్న వారికి అడ్డం తిరిగితే బాగుండదని, 'ఇ' ని 'హి' చేసేసి అర్థము లేని పదంగా మార్చేసి 'హిందువులు' అని చెప్పి దానినే గ్రంథస్థం చేసేశారు. హిందు పదము వాస్తవం అని కొందరు ఈ రోజు అంటున్నారు. 'సింధు' అనే నదిని నోరు తిరగక 'హిందు' అన్నారు అని చెప్పుకోవటం మనల్ని మనము ప్రలోభ పెట్టుకోవడమే అగును. ఈ విషయాన్ని 1978వ సంవత్సరము నుండి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తమ గ్రంథములు మరియు ప్రసంగములలో చెప్తున్నా, వినేవారందరూ వాస్తవాన్ని గ్రహించటం లేదు. ఆయన ఏది చెప్పినా వినాలా? అని అంటున్నారు. ఆయన శాస్త్రాన్ని అనుసరించి చెప్పుచున్నాడు. 'బ్రహ్మావిద్యాశాస్త్రమని' పేరు ఇంకొక గ్రంథానికి లేని భగవద్గీతలో అక్షర పరబ్రహ్మాయోగమందు 25వ శ్లోకమున **"తత్ర చాంద్రమసం జ్యోతిర్యోగి ప్రాప్యనివర్తతే"** అని అన్నారు. దీని అర్థము **"పూర్వజన్మమున యోగియైనవాడు మోక్షము పొందనప్పుడు తిరిగి చంద్రతేజమును పొంది పునర్జన్మ పొందునని"** భగవంతుడు చెప్పినమాట గీతయందు కలదు. ఈ విధముగా సాక్ష్యం

చూపించినా మన బుద్ధి ఆ విషయాన్ని గ్రహించలేకపోతే ఈ దిగువ ఇస్తున్న ఆధారములు చూసైనా మన బుద్ధికి పదునుపెడదాం.

1) అక్షర వాచస్పతి, బహుభాషావేత్త, స్వాతంత్ర్య సమర యోధులు డాక్టర్ దాశరథిరంగాచార్యులుగారు 'అక్షర మందాకినీ' అనే గ్రంథములో 192వ పేజీలో ఈ విధముగా పరోక్షంగా 'హిందూ' అనే శబ్దం తప్పు అని అంటున్నారు. ఆ వాక్యాలు అతని మాటల్లోనే...

"ఈ దేశం భారతదేశం. అదేదో అంటరానిది అయినట్లు ప్రభుత్వాలు ఆ పేరు పలుకవు. 'హిందూ' 'హిందుస్థాన్' అనే బానిసపేర్లే పలుకుతున్నారు, జపిస్తున్నారు" ఈ మాటల్లో తప్పుపట్టడానికి ఏముంది అని కొందరనవచ్చు. 'హిందూ' అనే పదాన్ని కుట్రపన్ని మనల్ని బానిసలుగా చేసిన కొందరి కుప్రయత్నమే హిందువులని చెప్పడము. ఇది ప్రత్యక్ష ఆధారము కాదా?

2) ఇంకొక ఆధారము అంతర్జాలంలో (ఇంటర్నెట్ సమాచారము) దానిని శ్రద్ధానంద స్వామీజీ చెప్పినది. దీనిని చూడాలనుకుంటే పాఠకులు The word Hindu - Shraddhananda అని గూగుల్‌లో వెతకగలరు. అందులో ఉన్న ఆంగ్ల సమాచారము ఏముందంటే

The word "Hindu" is neither a Sanskrit word nor is this word found in any of the native dialects and languages of India. It should be noted that "Hindu" is NOT a religious word at all. There is no reference of the word "hindu" in the Ancient Vedic Scriptures.

దీనిని తెలుగులో అనువదిస్తే "ఈ హిందూ అనే పదము సంస్కృత పదము కాదు. ఈ పదము భారతీయ భాషలలో ఏ భాషలోనూ ఈ

హిందూ పదము కనిపించదు. ఈ పదము అసలు మతపరమైన మాటే కాదు. ఈ పదము పురాతనము అని చెప్పుకున్న వేదములలో కూడా ప్రయోగించబడ లేదు' మరి ఇప్పుడు ఏమందాము. ఈ సమాచారముతో కొంత ఈ పదము ప్రయోగం తప్పని మన పెద్దలే చెప్తున్నారు కదా! ఇంకొన్ని ఆధారాలతో ఇంకా ముందుకు పరిశీలిద్దాము.

3) దేవుని ధర్మములు జ్ఞానరూపములో మొట్టమొదట భారత దేశములో ప్రవేశించి, తర్వాత చుట్టుప్రక్కల ప్రాకిన చరిత్రను బట్టి, నేటికినీ భారతదేశము ఇందూదేశమే! పూర్వము జ్ఞానరీత్యా చంద్రుని గుర్తుగా "ఇందూ" అని పిలువబడిన ప్రజలు ఎంతో కాలము జ్ఞానులుగానే జీవనము సాగించారు. ఆ పేరు శాశ్వతముగా ఉండునట్లు భౌగోళికముగా కాశీమున్నగు నగరాలు చంద్రవంక ఆకృతిలో నిర్మింపబడినాయి. అలహాబాద్‌లో గంగానది అద్భుతముగా చంద్రవంక ఆకృతిలో వంపుతిరిగి ఉంది. అంతేకాక నేడు మనము పిలుస్తున్న హిందూమహాసముద్రము పూర్వము "ఇందూ సరోవర మని" పిలిచెడివారు.

4) ఈ దేశము ఇందూదేశమని చెప్పుటకు బలమైన ఆధారము కూడా కలదు. అదేమనగా! నేటికినీ హిమాలయాలు భారతదేశమునకు ఉత్తర భాగమున ఉన్నట్లు అందరికీ తెలుసు. పూర్వము ఇందువుల పురాణములలో కైలాసపర్వతం హిమాలయములలో ఉన్నదనీ, శివుడు కైలాసములో నివాసముండేవాడని చెప్పుకుంటున్నారు. కైలాసములో వున్న శివుడు తాను జ్ఞానిని అని తెలుపునిమిత్తము గుర్తుగా, తన తలలోని వెంట్రుకల ముడిపై చంద్రవంకను ధరించాడు. అది తెలియునట్లు నేడు ఎక్కడైనా శివుని ఫోటో కనిపిస్తే అతని తలమీద చంద్రవంక కనిపించును. ఆ విధముగా

హిమాలయమునుండి క్రింది వరకు ఉన్న దేశమునంతటినీ చంద్రుని పేరుతో ఇందూదేశమని పిలిచెడివారని చెప్పవచ్చును. గత 37 సంవత్సరములనుండి త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు, భారతదేశము ఇందూ దేశము అనుటకు ఎంతో చరిత్ర కలదని చెప్తున్నా, వారి మాటను అహంకారంతో పెడచెవిన పెట్టి, వారు ప్రత్యేకమైన ఇందూమతమును, హిందూమతానికి పోటీగా తయారు చేస్తున్నారని, పరమత బోధ చేస్తున్నారని, చరిత్ర గానీ, జ్ఞానముగానీ తెలియని హిందూ మత రక్షకులు వారిని గూర్చి ఆరోపిస్తున్నారు. ఆరోపించే ముందు ఎందుకు ఈయన చెప్తున్నారు? ఈ విషయాన్ని, ఏమి ఆశించి చెప్తున్నారు? ఆ విషయాలు మనకు చెప్పకపోతే ఆయనకు వచ్చిన నష్టమేమిటి? అని ఆలోచించడము లేదు. ఈ రోజు ఆయన చెప్తున్న ప్రతీ విషయం క్రొత్త విషయమే, సంచలనమే. అయినా ఆయన ప్రచారము కావాలనీ, అందరి చేతా గుర్తింపు పొందాలనీ ఏమీ చేయడములేదు. 1978 నుండి త్రైతసిద్ధాంతాన్ని చెప్తున్నా ఇప్పటికీ అది మాయాప్రభావం వలన ప్రచారం సరిగా జరగటం లేదంటే ఆయన గుర్తింపుకు సరిగా పాటుపడలేదని తెలియు చున్నది. మిగతా రచయితలతో ఆయన్ని పోల్చి చేతులు దులుపుకోవటం కంటే, అందులో ఎంతో లోతు లేకపోతే ఆయన ఆ విషయాలను చెప్తున్నారు అని ఎందుకు మనం అనుకోవటం లేదు? ఒక్కసారి ఆలోచించండి. ఆయన ఆంతర్యాన్ని గ్రహించండి. జ్ఞానామృతాన్ని త్రాగండి.

5) ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు చెప్పిన మరొక్క మాట ఏంటంటే! చరిత్ర తెలియని హిందువుల మాటలను లెక్కించకూడదు. చరిత్ర తెలిసిన గొప్పవారి మాటలనే పరిగణనలోనికి తీసుకోవాలి అన్నారు. అదే సూత్రము ప్రకారం భారతదేశ తొలి ప్రధానిగా పని చేసిన నెహ్రూ గారు,

తన కూతురు ఇందిరాగాంధీ గారికి వ్రాసిన లేఖ (Letters to Indira) అనే గ్రంథములో ఉన్న లేఖ "సాక్షి" పేపర్‌లో ప్రచురించారు, దానిని క్రిందనే చదవండి. దీనిని గురించి తెలుసుకోవాలంటే కాటూరి వేంకటేశ్వర రావు అనువదించి, విశాలాంధ్ర బుక్‌హౌస్ వారు ప్రింట్ చేసిన పుస్తకములో 30వ అంశంగా ఉంది చదువగలరు.

6) మొదట హిందూ మతమనే పేరే లేదు. చరిత్రలో ఇందువులు అనువారు మాత్రమే ఉండెడివారు. ఎప్పుడయితే క్రైస్తవ మతము ఏర్పడినదో అప్పుడు ఇందువులను 'ఇందూమతస్థులు' అన్నారు. ఈ మధ్య కొన్ని వందల సంవత్సరముల క్రిందట ఇందువుల అజ్ఞానము పెరిగిపోయి చివరికి తమను 'హిందువులు' అను పేరుతో పిలుచుకోవడానికి అలవాటు పడిపోయారు. వాస్తవముగా 'హిందూ' అను పదమునకు అర్థమే లేదు. ఎంతో గొప్ప జ్ఞానములోయుండి తమలోని జ్ఞానమునకు చిహ్నాముగా 'ఇందూ' అని పేరు పెట్టుకొన్నవారు, చివరకు కాలక్రమములో హిందువులుగా మారిపోయారు. వాస్తవముగా హిందూ పదమునకు అర్థముగానీ, నిర్వచనముగానీ లేదు. అదే విషయమునే మేము చాలా కాలమునుండి చెప్పుచున్నాము. హిందువులందరూ ముందు కాలములో ఇందువులుగా ఉండేవారని చెప్పినా, నేటి హిందూ సమాజములోని కొందరు మా మాటను హేళనగా తీసుకొన్నారు. ఎవరు ఏమన్నా మా మాట వాస్తవమనుటకు ఈ మధ్యన వార్తాపత్రికలో వచ్చిన వార్తను ప్రక్క పేజీలో చూస్తే అర్థమవుతుంది.

చూశారుగా న్యాయసమ్మతముగా హిందూపదానికి సరియైన నిర్వచనమే లేదని కేంద్రప్రభుత్వమే తేల్చి చెప్పినప్పుడు, మనమంతా

(అనంతపురం/సోమవారం/అక్టోబర్-12-10-2015, సాక్షి న్యూస్‌పేపర్)


# 'హిందూ పదానికి నిర్వచనం తెలియదు'

ఇండోర్: రాజ్యాంగం, న్యాయపరంగా హిందూ పదానికి నిర్వచనం తెలియదని కేంద్ర హోంశాఖ తేల్చింది. హిందూ పదం నిర్వచనం చెప్పాల్సిందిగా మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్ గౌర్ అనే వ్యక్తి సమాచార హక్కు చట్టానికి చేసుకున్న దరఖాస్తుకు బదులిస్తూ హోంశాఖ పై విధంగా స్పందించింది. ఆ పదానికి సంబంధించిన ఎలాంటి సమాచారంలేదని కేంద్ర పౌరసంబంధాల శాఖ అధికారి పేర్కొన్నట్లుగా కేంద్రం తెలిపింది. ఎలాంటి నిర్వచనం లేనప్పుడు ఫలానా వర్గంవారు హిందువులని ఎలా నిర్ధారిస్తున్నారని, దేశంలో హిందువులు మెజారిటీగా ఉన్నారని ఎలా చెబుతున్నారని గౌర్ ప్రశ్నించారు.

ఇందువులేనని ఇప్పుడయినా ఒప్పుకోవచ్చును కదా! **ఇందువు** అంటే **జ్ఞాని** అని అర్థము గలదు. మొదట భారతదేశములో అందరూ జ్ఞానులుగా యుండేవారయినందున అప్పుడు ఈ దేశమును 'జ్ఞానుల దేశము' అనెడివారు. జ్ఞానులకు చిహ్నము చంద్రుడయిన దానివలన, చంద్రుని పేరు 'ఇందు' అని ఉండడము వలన, జ్ఞానులకు గుర్తుగా అందరినీ ఇందువులనీ, ఇందువులున్న దేశమును 'ఇందూదేశమని' అనెడివారు. ఇప్పటి హిందువులకు గతచరిత్రయే తెలియకుండాపోయినది.

*సాక్షి న్యూస్ పేపరు, 21-01-2014*

ప్రముఖుల లేఖ



# ఇందు దేశమే ఇండియా!

**హి**మాలయాలకు, వింధ్యపర్వతాలకు మధ్యగా అప్పటి ఆర్యావర్తనం (ఆర్యుల భూభాగం) ఎక్కడ ఉండేదో మన దేశ పటంలో నువ్వు చూశావు. అది బాల చంద్రాకారంగా ఉన్నట్లు కనిపిస్తుంది. అందుకే ఆర్యావర్తానికి ఇందుదేశమని పేరు వచ్చింది. ఇందు దేశమే హిందూదేశమయింది.

రామాయణం పుట్టిన చాలాకాలానికి మహాభారతం పుట్టింది. అది రామాయణం కంటే పెద్ద గ్రంథం. దానిలో చెప్పింది ఆర్యద్రావిడ యుద్ధం కాదు. ఆర్యుల మధ్య ఏర్పడిన కుటుంబకలహమే భారతకథ. భారతంలో చెప్పిన కథలు, ధర్మాలు ఇన్నీ అన్నీ కావు. అవి చాలా అందంగా, గంభీరంగా ఉంటాయి. వీటి అన్నిటికంటే గొప్పదైన భగవద్గీత అనే మహా గ్రంథం మహాభారతంలో ఉన్న కారణాన అది మనకందరికీ ప్రియతమమైనది అయింది. వేల సంవత్సరాల క్రితమే మన దేశంలో ఇలాంటి గొప్ప గ్రంథాలు పుట్టాయి. మహానుభావులే వీటిని రాసి ఉంటారు. ఈ గ్రంథాలు పుట్టి ఇంతకాలం గడిచినా వాటి గురించి తెలుసుకోని పిల్లలు, ప్రయోజనం పొందని పెద్దలు అంటూ ఉండరు.

* నెహ్రూ ఇందిరకు రాసిన లేఖలోనుంచి

7) శ్రీ చిన్న జీయర్ మొదలగు స్వామీజీలు హిందూ అనే పదమును వాడకూడదన్నారు. ఆ పదాన్ని వాడితే మన తలను మనమే నరుక్కోవటం అన్నారు.

8) "హిందూ" అనే శబ్దానికి "దొంగ" అని అర్థం (గురూజీ సమగ్ర గ్రంధావళిలో) దయానంద సరస్వతిగారు అన్నారు.

9) హిందూ అంటే "బేవకూఫ్" అని నృసింహానంద భారతి వారు (హైందవ శంఖారావంలో) సెలవిచ్చారు.

పై తొమ్మిది అంశాలు "ఇందూ" అనే శబ్దాన్ని ప్రత్యక్షంగా ఒప్పుకోకున్నా, పరోక్షంగా అది అర్థవంతమైన పదమే కదా! అర్థంలేని పదాన్ని మోయడం ఎందుకు? ఏపదమైతే ఏముంది అని అసూయతో సరిపెట్టుకోకుండా "హిందూ మతంగా" మనమొక్కరమే ఉండిపోకుండా, ప్రపంచాన్నే "ఇందూపథంగా" మార్చేస్తే ఎంత బాగుంటుందో ఊహించండి. మతమంటే తగవులు జరుగుచున్న ఈ తరుణములో "పథముగా (దారిగా)" మారి, అన్ని మతాలు వాస్తవాన్ని తెలుసుకుని, పూర్వం అంతా ఒక పథంగా ఉన్న ఇందూ పథంలోకి చేరే అవకాశాన్ని కల్గించి, పూర్వ వైభవం మళ్ళీ రావాలనే స్వామివారి ఉద్దేశాన్ని మంచిగా ఆస్వాదిస్తే మనకి తప్పేంటి? సానుకూల దృక్పథంతో ఆలోచిద్దాం. రండి... స్వామివారు రచించిన "ఇందూ సాంప్రదాయములు" అనే గ్రంథాన్ని చదవండి. అందరం హిందువులుగా కాకుండా ఇందువులుగా ఉందాం.

# 3. యజ్ఞములు

యజ్ఞములు అనేవాటి విషయం ఈ రోజు అందరికీ తెలుసు. అయితే ఈ యజ్ఞములు ఏ భావార్థంతో దేవుడు బ్రహ్మవిద్యా శాస్త్రములో చెప్పెనో, దానికి విరుద్ధముగా యజ్ఞములు బాహ్యంగా చేస్తున్నారని నేను తెలుసుకున్న తరువాత బ్రాహ్మణునిగా ముందు జీర్ణించుకోలేకపోయాను. బ్రాహ్మణుడు అంటే బ్రహ్మజ్ఞానం తెలిసినవాడు ఎవరైనా బ్రాహ్మణుడు అనుకోండి. ఇక్కడ బ్రహ్మ అంటే గొప్ప అని మాత్రం అర్థం చేసుకోగలరు. యజ్ఞాలు అనేవి బాహ్యంగా ఇప్పుడు చేస్తున్నా, అది సరైన విధానం కాదు. అసలు యజ్ఞం అంటే 'నాశనము' అని అసలైన అర్థం స్వామివారు చెప్పిన తరువాత నిజమేకదా! ఏ పేరు పెట్టి ఏ యజ్ఞము చేసినా, అందులో ముందుగా కనిపించే సమిధలు, నెయ్యి మిగతా వస్తువులు, తరువాత కనిపించకుండా నాశనం అయిపోతున్నట్లే కదా! యజ్ఞములో ముఖ్యమైన కార్యం కాల్చివేయడం. ముఖ్యమైన అగ్ని మండితేనే యజ్ఞం. అగ్ని లేకపోతే యజ్ఞమే కాదు. అగ్ని వలన అన్నీ నాశనమే తప్ప ఏమీ లేదని కనిపిస్తున్నది. ఈ సూత్రము అనుసరించి చూస్తే ఎక్కడైనా ఒక వస్తువుగానీ, ఒక పదార్థం కానీ తన సామత్యమును కోల్పోయి, మార్పు చెంది లేకుండా పోవుచున్నదో అక్కడ యజ్ఞము జరిగినట్లేగా లెక్కించవలెను. కానీ భగవద్గీతా శాస్త్రానుసారం యజ్ఞము అనగా నాశనమే అయినప్పటికీ, అవి శరీరంలో జరిగే నాశనము గురించే చెప్పినవి. ఒకటి **జ్ఞానయజ్ఞము**, రెండు **ద్రవ్యయజ్ఞము** అని రెండు యజ్ఞముల గురించే చెప్పారు. ఈ రెండు అంతర్ యజ్ఞాలే తప్ప బాహ్య యజ్ఞములు కానేకావు. దేవుడు ద్రవ్యయజ్ఞములో మీరు తిన్న నాలుగు ఆహారపదార్థాలను నేనే వైశ్వానరుడనే అగ్నిగా ఉండి జీర్ణం చేయుచున్నాను అన్నాడు. అక్కడ అగ్ని ఉంది, అది జఠరాగ్ని. జీర్ణం అనగా నాశనం అని అర్థము. యజ్ఞం అంటే నాశనమే, అయితే కనిపించని వైశ్వానరాగ్ని

ఆహారపదార్థాలను లేకుండా చేసింది. ఇక్కడ ఆహార పదార్థములైన పిండి పదార్థాలు, క్రొవ్వు పదార్థాలు, మాంసకృత్తులు, ఖనిజ లవణాలు (మినరల్స్) అని నాలుగు రకముల ద్రవ్యములు కాలిపోతున్నవి. కనుక దీనిని ద్రవ్యయజ్ఞమని శ్రీకృష్ణుడు చెప్పెను. ఇక జ్ఞానయజ్ఞమంటే జ్ఞానేంద్రియాలు ఐదింటితో ఉన్న ప్రపంచ విషయాలనే అజ్ఞానాన్ని, జ్ఞానమనే అగ్ని ద్వారా తలతో నాశనం చేసి, పరమాత్మకు దగ్గరవటం, దానినే జ్ఞాన యజ్ఞము అన్నారు. ఈ విధంగా ప్రపంచసంబంధ విషయాలు లేకుండా చేస్తున్నాం కనుక, దానిని జ్ఞానము ద్వారా లేకుండా చేస్తున్నాం కనుక, దానిని జ్ఞానయజ్ఞం అన్నారు. దీనిని బాహ్యంగా ఎట్లా చెప్తే అర్థమవుతుందో అని తెలియజెప్పే ప్రయత్నంలో కట్టెలను (కర్మలను ప్రపంచవిషయాలను) గుర్తుగా పోలుస్తూ వాటిని బయట కనిపించే అగ్నితో, శరీర కూడలిగా భావించే హోమ గుండంలో కాల్చి ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తికి చెప్పి, ఇట్లా నీ శరీరంలో అజ్ఞానం, ద్రవ్యాలనే ఆహార పదార్థములు కాలిపోతున్నాయి అని చెప్తే, కొన్నాళ్ళకు అవి బాహ్యంగా చేసే యజ్ఞాలుగా మాత్రం మిగిలిపోయి, అసలైన యజ్ఞభావన తెలియకుండా (అంతర యజ్ఞాల భావన) పోయింది. ఈ రోజు బాహ్యంగా ఎన్నో పేర్లతో యజ్ఞాలు తయారయినాయి, అనే విషయం మనందరకీ తెలుసు, యజ్ఞం పేరు ఏది పెట్టినా అందులో జరిగేది మాత్రం ముందున్న వస్తువులు ఆ అగ్నిలో నాశనమవడమే. కనుక బాహ్యయజ్ఞాలు అంతరయజ్ఞాలైన రెండింటినీ వివరించే ప్రయత్నంలో...

శ్లో॥ 33. శ్రేయాన్ ద్రవ్యమయా ద్యజ్ఞాత్ జ్ఞాన యజ్ఞః పరంతప! ।
సర్వం కర్మాఖిలం పార్థ! జ్ఞానే పరిసమాప్యతే ॥

**భావము :-** "ద్రవ్యయజ్ఞముకంటే జ్ఞానయజ్ఞము శ్రేష్ఠమైనది. సర్వకర్మలు జ్ఞానయజ్ఞములో పరిసమాప్తమగును."

శ్లో॥ 37: యథైధాంసి సమిద్ధోగ్ని ర్భస్మసాత్కురుతేర్జున ।
జ్ఞానాగ్ని స్సర్వ కర్మాణి భస్మసాత్కురుతే తథా ॥

**భావము :-** "ఏ విధముగ అగ్నిలో కట్టెలు కాలిపోవుచున్నవో, అదే విధముగా జ్ఞానాగ్నిలో సర్వకర్మలు కాలిపోవుచున్నవి".

శ్లో॥ 14 : అహం వైశ్వానో భూత్వా ప్రాణినాం దేహ మాశ్రితః ।
ప్రాణాపానసమాయుక్తః పచా మ్యన్నం చతుర్విధమ్ ॥

**భావము :-** "నేను సకల జీవుల శరీరములందు వైశ్వానరుడను అగ్నిగ ఉండి, ప్రాణ, అపాన వాయువులచేత మండుచు, నాల్గు విధములగు ఆహారములను పచనము చేయుచున్నాను".

ఈ మాటలు నావి కావు, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి ఆత్మనుండి వస్తున్న సంచలనాలు. అసూయ లేకుండా ఆస్వాదించే దమ్ము మనకు ఉందా? ఆయనెవరు ఇవి బాహ్యాయజ్ఞాలు తరువాత కల్పించబడినవని మీరు అనవచ్చును. దానికి జవాబుగా క్రింద మేము సేకరించిన సమాచారంతో మీ భావనను పంచుకోండి. యజ్ఞాలు మధ్యలో వేరెవరో కల్పించినవే అనడానికి సాక్ష్యాలివిగో.

1) "త్రేతాయుగే విధిస్తేష యజ్ఞానాం నకృత యుగే" (మహా భారతం, శాంతిపర్వం 232-32)

2) యథా త్రేతాయుగముఖే యజ్ఞస్యాత్ ప్రవర్తనమ్ (వాయుపురాణం 57-89)

యజ్ఞపరికల్పన కాలక్రమేనా జరిగినది. మహాభారతం మరియు పురాణములలో కూడా త్రేతాయుగంలోనే యజ్ఞాలు, యాగాలు విస్తరించ

బడినవి అనే ప్రమాణములు పైన చెప్పినట్లు ఉన్నది. ఇంకా ఆగండి అప్పుడే మహాభారతాన్ని తిరగవేయకండి. ఇంకా వేదాలలో కూడా అందులోను 3) గోపథ బ్రాహ్మణమునుండి కూడా ప్రమాణములు లభించుచున్నవి. అదేమంటే “ తే సర్వే యజ్ఞా: అంగిరసోఽపి యన్తి నూతనా యా నృషయ: సృజన్తి యే చ సృష్టా: పురాణై” దీని భావం మీరు గ్రహించే ఉంటారు ఇంకా పురాణ, అర్వాచీన ఋషులనుండి ఉత్తరోత్తర కాలములో యజ్ఞ యాగాదులందు, వేదాది శాస్త్రములందు చెప్పబడని హింస ప్రారంభ మయింది అని కూడా తెలియుచున్నది. దీనిని అనుసరించి యజ్ఞములు బాహ్యము కాదని, అంతరములే అని తెలియుచున్నది. ఇదేదో నాస్తికత్వాన్ని చెప్పటమో, యజ్ఞాలకు విరుద్ధంగా చెప్పుటయో నా ఉద్దేశం కాదు. అసలైన దైవత్వాన్ని తెలుసుకోవాలంటే ఈ యజ్ఞాలు సరిపడవు అని చెప్పటమే మా ఉద్దేశ్యం. ఆగండి! ఇది కూడా నా అభిప్రాయం కాదు. భగవద్గీతలో చెప్పినది. భగవద్గీతలో అదియునూ బ్రహ్మవిద్యాశాస్త్రమని, యోగశాస్త్రమని పేర్లతో ఉన్న గ్రంథములో సాక్ష్యాత్తూ భగవంతుడు అన్న మాటలను క్రోధంతో కాకుండా, మీరు శాంత చిత్తులై ఒక్కసారి భగవద్గీతలో అక్షర పరబ్రహ్మయోగములో 28వ శ్లోకం చూడండి, చూడడం చదవటం, ఏముంది అందులో అనుకోకుండా మీ హృదయాన్ని ఆ శ్లోకంతో మమేకం చేసి ఆలోచించండి. అప్పుడు మనందరికీ యజ్ఞాలంటే ఏమిటో అర్థమవు తుంది.

శ్లో॥ 28 : వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ దానేషు యత్పుణ్య ఫలం ప్రదిష్టమ్।
అత్యేతి తత్సర్వ మిదం విదిత్వా యోగీ పరంస్థాన ముపైతి చాద్యమ్ ॥

**భావము :** “ఈ విషయమును తెలిసినవాడు వేదాధ్యయణము, యజ్ఞా చరణము, తపస్సు, దానము వలన కల్గు పుణ్యఫలాన్ని అతిక్రమించి

యోగియై మోక్షమును పొందును". దీనినిబట్టి యజ్ఞ, దాన, తపస్సు, వేదముల వలన పుణ్యము వచ్చునని తెలియుచున్నది.

**ఇంకా విశ్వరూప సందర్శన యోగంలో...**

శ్లోకం 48: నవేదయజ్ఞాధ్యయనైర్న దానై ర్న చక్రియాభిర్నతపోభిరుగ్రైః ।
ఏవం రూప శ్శక్య అహంనృలోకే ద్రష్టుం త్వ దన్యేన కురు ప్రవీర ॥

**భావము :** "వేదములచేతగానీ, యజ్ఞములచేతగానీ, దానములచేతగానీ, ఉగ్రతపస్సుల వలన గానీ, ఈ రూపముగల నన్ను తెలియజాలరు".

విశ్వరూప సందర్శన యోగంలో 53 వ శ్లోకంలో కూడా మరల భగవంతుడు ఈ విధముగా చెప్తున్నాడు, ఏమంటే!

శ్లో॥ 53 : నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ।
శక్యం ఏవం విధో ద్రష్టుం దృష్టవా నసి మా యథా ॥

**భావము :** "నీవు నన్ను ఎట్లు చూచియున్నావో, ఆ దర్శనము దొరకవలెనన్న వేదములచేతను, తపస్సులచేతను, దానములచేతను మరియు యజ్ఞముల చేతను శక్యము కాదు".

మరి పై సాక్ష్యాలు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు బ్రహ్మవిద్యాశాస్త్రములో ఉన్న పై విషయాలనే విడమరచి చెప్పి, దారి తప్పిన వారిని మంచి దారిలోకి తెస్తున్నారేమో అని ఒక్కసారి మంచిగా మనం ఎందుకు ఆలోచించకూడదు? మేము అట్లా ఆలోచించం, పెద్దపెద్ద ఋషులు, మునులు ఆచరించిన యజ్ఞాలను ఈ రోజు భగవద్గీతను అడ్డుపెట్టుకొని, వీటి వల్ల మోక్షం రాదంటే మేము ఒప్పుకోము అనే వారుండవచ్చును.

వారి తలలో గుణాలరూపంలో ఉన్న మాయ వారిని ప్రక్కదోవ పట్టిస్తుంది అనేది విదితమవుతున్నది. ఎందుకంటే "దైవీహ్యేషా గుణమయి మమ మాయా దురత్యయా" అని అంటాడు భగవంతుడు. "నేను తయారు చేసే గుణాలతో ఉన్న మాయను దాటడం సాధ్యపడదు" అని అన్నాడంటే మునులు, ఋషులు, మనం ఎవ్వరూ దానికి ఎక్కువ కాదు. కానీ "మామేవయే ప్రపద్యంతే మాయా మేతాం తరన్తితే" నన్ను శరణుచొచ్చితే ఆ మాయను దాటడం సాధ్యమే అంటున్నాడు. కనుక భగవంతుని మాటలే సత్యము అనుకుంటే ఈ త్రోవకు రండి, లేదు కల్పితాలతో ఎవరో వ్రాసినవి అంటే, మనుషులుగా ఉండి వ్రాసినవే అనుసరిస్తాం అంటే మీ ఇష్టం. అటువంటి కలుషిత విషయాలు కొందరు భగవద్గీతలో కూడా చొప్పించి, యజ్ఞాలు, వాటి రకాలను ఈ భగవద్గీతలోనే వివరించారు. రెండు మాటలు ఎక్కడైనా చెల్లవచ్చునేమో గానీ బ్రహ్మవిద్యలో చెల్లదు, కనుక బ్రహ్మవిద్యా శాస్త్రమైన భగవద్గీతలో ఆ విధంగా చొప్పించబడిన శ్లోకాలను తీసివేసి అసలైన శ్రీకృష్ణుని భావాన్ని తెలియజేసిన, శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారిచే రచించబడిన **"త్రైత సిద్ధాంత భగవద్గీత"** ను చదవండి. తరువాత మీ త్రోవను మీరు ఎంచుకోవచ్చు.

## 4. స్వర్గం-నరకం

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు స్వర్గము-నరకములు అనేవి ఎక్కడో లేవు అవి ఈ భూమిమీదే ఉన్నాయి అని చెప్పిన విషయాన్ని చదివినప్పుడు, నేను చదివిన 'గరుడపురాణం' గురించి ఏవిధంగా నాకు అర్థమయిందో నాకు తెలిసింది. దానినే మీతో పంచుకోవాలనిపించింది. పాఠకులు కడు జాగ్రత్తగా పరిశీలన చేసి చెప్పబోయే విషయాలను ఆవేశంతో

కాకుండా, శాంతికాములై వింటారని ఆశిస్తూ, శ్రీ స్వామివారు తెలియజేసిన విషయాన్ని ఇక్కడ తెలియజేస్తున్నాను వినండి.

స్వర్గము అను పేరు వినని వారుండరని చెప్పవచ్చును. ఎందుకనగా! ప్రతి మతములోను స్వర్గమును గురించి ఎంతో కొంత చెప్పడం జరిగినది. అంతే గాక ప్రతీబోధకుడూ, ప్రతీస్వామీజీ స్వర్గమును గురించి చెప్పడం జరుగుచున్నది. మూల గ్రంథములైన భగవద్గీత, బైబిల్, ఖుర్ఆన్ గ్రంథము లలో స్వర్గము మరియు నరకము అని రెండు పేర్లు ఉండటం వాస్తవమే అయినా, అక్కడ స్వర్గమును గురించి, నరకమును గురించి ఏమి సమాచారము చెప్పారో తెలియక, అక్కడ చెప్పిన దానిని గ్రహించక, గ్రంథములలో చెప్పిన దానికంటే భిన్నముగా వ్రాసుకోవడము జరిగినది. ఒకరు వ్రాసిన విషయమును పదిమంది చదివిన వారు మరికొంత తప్పుగా అర్థం చేసుకోవటం జరుగుచున్నది. ఇట్లు వాస్తవ విషయం మరుగున పడిపోయి క్రొత్త విషయము అందరి తలలో చేరిపోయినది. హిందూ గ్రంథమయిన భగవద్గీతయందు రాజవిద్యారాజగుహ్య యోగమను అధ్యాయమున రెండు శ్లోకములలో స్వర్గమును, నరకమును గురించి చెప్పడం జరిగింది. 20వ శ్లోకం స్వర్గమును గురించి, 21 వ శ్లోకము నరకమును గురించి చెప్పిన విషయం కలదు.

20వ శ్లో॥ త్రైవిద్యామాం సోమపా: పూతపాపా యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయన్తే ।
తే పుణ్య మాసాద్య సురేన్ద్రలోకం అశ్నంతి దివ్యాన్ దివి దేవభోగాన్ ॥

21వ శ్లో॥ తేతం భుక్త్వా స్వర్గలోకం విశాలం క్షీణేపుణ్యే మర్త్యలోకం విశంతి।
ఏవం త్రయీధర్మ మను ప్రసన్నా గతాగతం కామకామా లభంతే॥

**భావము :** "వేదపారాయణులు, యజ్ఞము చేయువారు, దేవతా ఉపాసకులు

పాపమును పొందక పుణ్యమును పొందినవారై, పుణ్యఫలితముగా ఇంద్ర లోకమైన స్వర్గమును పొంది, అక్కడ మంచి హోదాలో మంచి సుఖములు అనుభవించుచుందురు".

**భావము :-** "ఇంద్రలోకములోని స్వర్గములో పుణ్యఫలముగా సుఖములను అనుభవించి, పుణ్యము అయిపోయిన వెంటనే పాపమును అనుభవించుటకు తగ్గులోకమయిన నరకలోకమునకు వచ్చుచుందురు. ఈ విధంగా మంచి చెడు కర్మలు సంపాదించుకున్నవారు, శాశ్వత సుఖములు అనుభవించక పుణ్యము అయిపోయిన వెంటనే పాపమును అనుభవించుటకు నరకమునకు పోవుచుందురు".

గీతలోని ఈ రెండు శ్లోకములలో స్వర్గమును. నరకమును లోకములని వర్ణించి చెప్పడం జరిగింది. ప్రథమ దైవగ్రంథములోనే స్వర్గ నరకములను లోకములని చెప్పినప్పుడు మిగతావారు కూడా మిగతా గ్రంథములలో స్వర్గనరకములను ధైర్యముగా లోకములని చెప్పారు. అక్కడ సూక్ష్మమైన అర్థము ఏదైనా ఉన్నదేమోనని ఎవరూ చూడలేదు. లోకము అంటే తెలుగులో సరి అయిన అర్థము ఇంతవరకు తెలియదనియే చెప్పవచ్చును. ఇప్పుడు అసలు విషయానికి వస్తాము. విద్యార్థిలోకములో విద్యను నేర్చుకొనువారు లేక విద్యను అర్థించువారు కలరు. భూమండల మంతా అన్ని దేశములలో విద్యార్థుల విభాగమునకు సంబంధించిన వారందరినీ ఏకము చేసి విద్యార్థిలోకము అంటున్నాము కదా! అట్లే ప్రపంచములో కార్మికులందరినీ కలిపి ఏకత్వముగా కార్మికలోకం అంటున్నాము. రైతులందరినీ కలిపి కర్షకలోకము అంటున్నాం, అదే విధంగా ప్రపంచంలో సుఖములను అనుభవించు మనుషులందరినీ కలిపి స్వర్గలోకము అంటున్నాం. అట్లే ప్రపంచములో బాధలు అనుభవించు

వారందరినీ కలిపి ఏకముగా నరకలోకము అంటున్నాము. ఇట్లు అనేక లోకములు ఒకే ప్రపంచములోనే ఉన్నాయి తప్ప అవి వేరువేరు ప్రపంచములుగా లేవు. ఈ సూత్రం ప్రకారం అనేక లోకములు కలిసి ఒక ప్రపంచమవుచున్నది. మనకున్నది ఒక ప్రపంచమే, ఆ ప్రపంచము అందరికీ తెలియునట్లు కనిపించుచున్నది, వినిపించుచున్నది. ప్రత్యక్ష అనుభవములో యున్నది. ప్రత్యక్షముగా యున్న ప్రపంచములో విచక్షణతో చూడగలిగితే అన్ని లోకములూ మనమున్న ఈ ప్రపంచములోనే యున్నవని తెలియగలవు.

ప్రత్యక్షముగా యున్న ప్రపంచమును అందరమూ చూస్తున్నాము. ప్రపంచములోని లోకములన్నిటినీ చూస్తున్నాము. అయినా ఎదురుగాయున్న లోకములను గ్రహించలేక, అవి ఎక్కడో ఉన్నాయనుకోవడం గ్రుడ్డితనము కాదా? వాస్తవముగా అనేక సుఖములను అనుభవించు స్వర్గలోకమునకు సంబంధించినవారినీ చూస్తున్నాం. అలాగే అనేక బాధలను అనుభవించు నరకమునకు సంబంధించిన వారినీ చూస్తున్నాము. అయినా మన అజ్ఞాన గ్రుడ్డితనము చేత ఎవరినీ, ఏ లోక వాసులనూ గుర్తించలేకపోవుచున్నాము. అజ్ఞానులు ఎటూ గుర్తించలేరు. అయితే మేము జ్ఞానులము, మేము ధర్మరక్షకులము, మేము పరమహంసలం అని గుర్తింపుగా పేర్లు పెట్టుకున్న వారు కూడా స్వర్గలోకం పైన ఉంది, దానికి ఒక రాజున్నాడు అని చెప్పడం విడ్డూరం కాదా! అలాగే నరకలోకం క్రింద ఉంది దానికి యముడు రాజని చెప్పడం అజ్ఞానము కాదా!

ఇంత వివరంగా శ్రీ స్వామి వారు స్వర్గ-నరకముల గురించి చెప్పినా నమ్మశక్యమేనా? ఇతను చెప్తే మనం వినాలా! అని అనుకొనే వారికి నేను

తెలియజేసేది ఏమనగా! భాగవతములో స్వర్గనరకములు ఇతరమైన లోకములేవో కావని, తమ కర్మవలన ప్రాప్తించిన అవస్థలేనని వేదవ్యాసులు వారు పేర్కొనినారు.

**1) భాగవతమునందు ఈ విధముగా చెప్పబడినది.**

శ్లో॥ అత్రైవ నరకః స్వర్గ ఇతిమాతః ప్రచక్షతే ।
యాయాతనా వై నారక్యస్తా ఇహాప్యుపలక్షితాః ॥

స్వర్గనరకములు ఉచ్ఛనీచ అవస్థలేగాని వేరు లోకములు కాదు ఈ వాక్యములు వ్రాసినవి వేదవ్యాసుడు కదా! అతను తెలియకనే వ్రాశారా? దీనికి జవాబు వెతికితే పైన స్వామి వారు సొంతంగా కల్పించి మనల్ని కించపరచాలని వ్రాయనట్లే కదా! శ్రీస్వామి వారి మీద మీకు ద్వేషభావం ఉన్ననూ, వేదవ్యాసులు చెప్పారు కనుక అతనిపైనా ద్వేషభావం మనము చూపగలమా. ఇంకా మీకు పై వివరణ ఎక్కడ కలదు అంటే "వైదిక్ విశ్వ ప్రచురణలు, హైదరాబాద్" వారు ప్రచురించి, శ్రీ యోగీశ్వర్ మనోహర్ హర్కరె" వారు రచించిన "భగవద్గీత యోగ దర్శనమ్" అనే పుస్తకంలో "70, 89, 109, 113, 116" పేజీలను చూడండి. "ప్రతులకు అడ్రస్ కావాలంటే "వైదిక విశ్వం మిషన్, C/o ESR మూర్తి 5-4-1067, ప్లాట్ నెం.40, రోడ్ నెం-2,సుభద్రానగర్-వనస్థలిపురం, హైదరాబాద్ -500070.

2) ఇక సాక్షి పత్రికలో "జ్యోతిర్మయం" అనే శీర్షికలో శ్రీ ప్రయాగ రామకృష్ణ గారు రచించిన ఈ వ్యాసం చూడండి. స్వర్గం-నరకం ఇక్కడే ఉన్నాయి అని ఆయన కూడా చెప్తున్నారు.

## స్వర్గం - నరకం (జ్యోతిర్మయం)

(సాక్షి న్యూస్ పేపర్ 'శీర్షిక')

ఒకప్పుడు ఒక సన్యాసి ఉండేవాడు. ఆయన తనకు తోచిన మంచి మాటలు పదిమందికీ చెబుతుండేవాడు. ప్రాపంచిక విషయాలతో తల మునకలు కాకుండా ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోమనేవాడు. తరచూ ఆయన మాటల్లో స్వర్గ నరకాల ప్రస్తావన వచ్చేది. ఆయన ఎక్కడ జ్ఞాన యజ్ఞాలు. ధ్యాన యజ్ఞాలు చేసినా ఒక యువకుడు విధిగా హాజరవుతుండే వాడు. స్వర్గ నరకాలు, భౌతికమైన విషయాలు, భౌతికమైన ఇంద్రియాలు, ప్రత్యక్షజ్ఞానము ఇలాంటి మాటలు ఆయన నోటి వెంట వినీ వినీ అతనికి విసుగొచ్చింది. ఒకరోజు సద్గోష్టి జరుగుతూ ఉండగా లేచి నిలబడి కోపంతో ఊగిపోతూ స్వర్గం, నరకం అంటూ అమాయక ప్రజల్ని బెదిరించకండి.. బ్లాక్‌మెయిల్ చెయ్యకండి. మీ వెంట వస్తాను. నాకిప్పుడే అవెక్కడున్నాయో చూపించాలి. లేకపోతే మీరు దొంగసన్యాసనీ, ప్రజల్ని మోసం చేస్తున్నారనీ మీ కల్లబొల్లి మాటలతో ప్రజల్ని బలహీనుల్ని చేస్తున్నారనీ ప్రచారం చేస్తాను. మీకు వ్యతిరేఖంగా ఉద్యమాలు నడుపుతాను అన్నాడు. సభలోని వాళ్ళంతా నిశ్చేష్టులయ్యారు. కోపం చెడ్డది. నిప్పులాంటిది. దానివల్ల ముప్పే కాని మేలు లేదు. అడవుల్లో ఎండి మోడువారిన చెట్లు ఒకదానికొకటి ఒరసుకొని నిప్పుపుట్టి, అదికాస్తా గాలికి చెలరేగి చివరికి అడవినే పూర్తిగా దహించినట్లు, కోపంలో ఉన్న వాడికి మరో నలుగురు ఆకతాయులు తోడయ్యారా ఇంక సెగలూ పొగలే. సన్యాసి, సాధువేమో భయపడిపోయాడు. యువకుడి ప్రశ్నకు ఏం జవాబు చెప్పాలో తెలీక మౌనం వహించాడు. దాంతో యువకుడు రెచ్చిపోయాడు. పెద్దగా అరుస్తూ "స్వర్గ నరకాలు రెండూ ఇప్పుడే చూడాలి నేను.. లేదా నీ అంతం చూస్తాను. నిన్నిప్పుడే యమధర్మ రాజు దగ్గరకు పంపుతాను" అంటూ సన్యాసి మీదకు వెళ్ళాడు.



సన్యాసి ధైర్యం కూడదీసుకుని తన చతురతనంతా ఉపయోగించి "ప్రశ్నించడం జ్ఞానం" తెలియని విషయాలను తెలుసుకోవాలనుకోవడం జ్ఞాన పద్ధతి. అందువలన నువ్వు జ్ఞానార్థివై అడుగుతున్నావు కాబట్టి చెబుతున్నాను. ఇప్పుడు నీలో ఉన్న కోపం 'నరకం', నీ చుట్టూ ఉన్నది 'నరకం', తీక్షణమైన నీ మాటలు 'నరకం'. అవి పుట్టిస్తున్న పరుషాలు, ప్రకంపనలు, అహంకారాలు "నరకం." నీ మాటలతో, నీ కోపంతో నువ్వు కాలిపోతూ ఎదుటి వారిని కూడా కాల్చేద్దామనుకొంటున్నావే అది "నరకం" అని సమాధానమిచ్చాడు. ఆ మాటలతో యువకుడు శాంతించాడు. తన తప్పు తెలుసుకొన్నాడు. నిజం గ్రహించాడు. ఉద్వేగం ఉపశమించడంతో చిన్నగా నవ్వుమొహం పెట్టాడు. "అయితే స్వర్గం ఎక్కడున్నట్టు?" అని తియ్యగా అడిగాడు.

"నీ చుట్టూరానే ఉంది 'స్వర్గము'. ఆవేశాన్ని తగ్గించుకొని, ఉద్రేకాన్ని అదుపు చేసుకొని మృధులాలు, మధురాలు ఒలికినట్టు ఇప్పుడు నన్నడిగావే ఆ మాటల్లో ఉంది 'స్వర్గము'. నీ మనసులో ఉంది 'స్వర్గము'. స్వచ్ఛమైన నీ నవ్వుల్లో ఉంది 'స్వర్గము.' నీ అమాయకత్వంలో ఉంది 'స్వర్గము', చాలా?" అన్నాడు సన్యాసి.

యువకుడు ప్రణమిల్లాడు. సన్యాసి యువకుణ్ణి లేవనెత్తి గుండెలకు హత్తుకొని ఇలా అన్నాడు. మన జీవితాన్ని మనము నిర్మించుకొనే తీరు మీదే "స్వర్గ, నరకాలు" ఏర్పడతాయి. మనం బాగుండాలి. మన ప్రవర్తన బాగుండాలి. మన మనస్సు బాగుండాలి. మనమాట బాగుండాలి. నా

అన్నది పోవాలి. మన అన్నది రావాలి. అందర్నీ ప్రేమించాలి. చిన్న, పెద్ద తేడా లేకుండా భగవంతుడే అందరిలో ఉండి వేరు వేరు రూపాల్లో కనిపిస్తూ అందరినీ సామరస్యంతో నడిపిస్తున్నాడనుకోవాలి. ఈ తత్త్వం ఎప్పుడైతే మనలో వికసిస్తుందో అప్పుడది "స్వర్గం" అవుతుంది. మనసు వక్రంగా ఉండి, ఇతరులకు పని గట్టుకొని ద్రోహం చేస్తూ, చాడీలు చెబుతూ, సొల్లు మాటలు మాట్లాడుతూ, మనమంతా మనుషులమే కదా అన్న జ్ఞానం లేకుండా ఎప్పుడైతే నిర్దయగా ప్రవర్తిస్తామో, మనం బ్రతికిందే బ్రతుకను కుంటామో అప్పుడది 'నరకం.' మనిషిపట్ల మరో మనిషి చూపే రాక్షసత్వమే 'నరకం.' **నరకంలో** నెత్తురు ప్రవహిస్తుంది. **స్వర్గంలో** మానవత్వం పరిమళిస్తుంది. స్వర్గాన్ని సృష్టిస్తావో నరకాన్ని నిర్మిస్తావో నీ ఇష్టం, నీ సంస్కారం అని ముగించాడు సన్యాసి.

--ప్రయాగ రామకృష్ణ

## స్వర్గం - మోక్షం

(ఆంధ్రజ్యోతి న్యూస్‌పేపరు 'శీర్షిక')



కర్మయోగం గూర్చి మరికొంత తెలుసు కోవడానికి ముందు "స్వర్గం", "మోక్షం" అనే పదాల గూర్చి తెలుసుకోవాలి. ఈ పదాలు మనము రోజూ వాడేవే కానీ, కొంత వేదాంత పరిచయం ఉంటేనే ఈ రెంటికీ తేడా తెలుస్తుంది. స్వర్గం గురించి అన్ని మతాలూ చెబుతాయి. మోక్షం అనే పదం కేవలం ఆధ్యాత్మిక సిద్ధాంతంలో చెప్పినది.

మనిషి జీవితానికి లక్ష్యం ఏమిటనే ప్రశ్నకు మన పరంపరలో నాలుగు లక్ష్యాల్ని చెప్పారు. అవి ధర్మం, అర్థం, కామం, మోక్షం అనేవి. ధర్మం అంటే సమాజ నియమాలకు అనుగుణంగా నడుచుకోవడం, అర్థము అంటే జీవితం సుఖంగా నడవడానికి కావల్సిన ధనాన్ని సంపాదించడం. కామం అంటే అన్ని విధాల కోరికలు, వాటిని తీర్చుకునే మార్గాలు (ఇవి కూడా ధర్మానికి లోబడి ఉండాలి) మోక్షం అంటే వీటన్నిటి నుండి బయట పడి, మనిషి తన స్వరూపమే బ్రహ్మస్వరూపమని తెలుసుకోవడం. కులం మతం, వర్ణం, ఆశ్రమం మొదలైన అన్ని రకాల సమాజ నిబంధనలకీ అతీతుడై భగవంతుడెలా అన్నింటికీ అతీతుడో అలా వ్యవహరించడం.

మొదటి మూడూ సమాజవ్యవహారం సరిగ్గా నడవడానికి కావల్సిన విషయాలు. వ్యవహారదశ (empirical level) అని అంటారు. నాల్గవదైన మోక్షం ఈ వ్యవహారదశను దాటి వెళ్లేది. వేదవిచారం వల్ల కలిగిన జ్ఞానం, దానివల్ల వ్యక్తి ప్రవర్తనలో దృష్ఠికోణంలో వచ్చిన మార్పు, మనిషే భగవంతుడుగా వ్యవహరించడం. దీన్ని పరమార్థదశ (absolute level) అంటారు. ఉపనిషత్తులు ఒకవైపు శాస్త్రీయంగా విచారం (enquiry) చేస్తూ మరొకవైపు సమాజానికి అవసరమైన విశ్వాసాల్ని కొన్నింటిని సమర్థిస్తూ ముందకు సాగుతుందని ఇదివరలో చూశాము. స్వర్గం అనేది ఇలాంటి విశ్వాసమే. ఇది అన్ని మతాల్లో చెప్పబడిందే. కొన్ని మంచి పనులు చేసి ఈ లోకంలో ఎలా సుఖశాంతులు సంపాదిస్తామో, అలాగే మరొక విధమైన మంచిపనులు (కర్మలు చేసి) స్వర్గాన్ని సంపాదించవచ్చుని అన్ని మతాలూ చెబుతాయి.

భారతంలో (వనపర్వంలో) ఇంద్రద్యుమ్నుడు అనే రాజు కథ ఉంది. ఆ రాజు కొన్ని లక్షలకొలదీ యాగాలు చేసి వాటి ఫలితంగా చాలా

సంవత్సరములు స్వర్గంలో గడిపిన తర్వాత దేవతలు ఒకనాడు ఆయన పుణ్యఫలం ముగిసిందని లెక్కవేసి, అతడిని భూలోకానికి పంపడానికి ప్రయత్నించారు. అప్పుడు తన పుణ్యం బ్యాలెన్స్ ఇంకా ఉందని ఆయన వాదించాడు. భూలోకంలో ఎంతకాలం ఒక మనిషి కీర్తి ఉంటే, అంతకాలం స్వర్గంలో ఉండవచ్చని ఒక నియమం కలదట. అందువల్ల భూమిపై ఇంకా ఆ రాజు కీర్తి ఉందా లేదా అని పరీక్షించాల్సి వచ్చింది. ఆ రాజుతో సహా ఇద్దరు దేవతలు కూడా భూలోకానికి వచ్చారు. లోకంలో ఉన్న చిరంజీవుల్ని అందరినీ విచారించారు. అందరికంటే చిరంజీవి అయిన ఒక తాబేలు ఒకానొక కొలనులో ఉందని తెలిసింది. ఆ తాబేలును విచారించగా అది రాజును గుర్తించి ఎంతో గద్గద స్వరంతో చెప్పింది. "ఈ మహానుభావుడు ఎన్నో యాగాలు చేసి లక్షల గోవుల్ని దానం చేశాడు. ఆ గోవుల తొక్కిళ్ళతోనూ, వానజలంతోనూ ఈ సరస్సు ఏర్పడింది. ఇది నాకు నివాసమయ్యింది" అని చెప్పింది. వెంటనే దివ్యరథం రావడం, రాజు మళ్ళీ స్వర్గానికి వెళ్లడం అనేది కథ.

దీనర్థం ఏమిటంటే, స్వర్గం కొన్ని మంచిపనులు చేయడం వల్ల సాధింపబడేది. ఆ మంచి పనులు ఎంత ఎక్కువ ఉంటే అంత ఎక్కువ రకాల స్వర్గసుఖాలు ఉంటాయి. వీటిలో గొప్పదనం ఏమీ లేదు. ఇక్కడి కన్నా ఎక్కువ సుఖాలు, మంచి భోజనం, డ్యాన్సులు వగైరా ఉంటాయి. సమాజంలో తన కర్తవ్యాన్ని (ధర్మాన్ని) తాను చేస్తూ పుణ్యకార్యాలు చేస్తే స్వర్గం వస్తాయని మతంస్థాయిలో ఉన్న విశ్వాసం. ఏది ఏమైనా పుణ్యము కాస్తా అయిపోయాక విదేశములో వీసా అయిపోయిన వాడిలాగే స్వర్గం నుండి వెనక్కి రావాలి. అందువల్ల స్వర్గం కూడా ఆశ (కామము) అనే హెడ్డింగ్ క్రిందకు వస్తుంది.

మోక్షం దీనికి పూర్తిగా భిన్నమైనది. ఇది కామం (కోరిక) కాదు. దీనిలో ఎక్కడా దేన్నీ పొందడం అనేది లేదు. వెళ్ళడం అనేది లేదు. ఎక్కడో వెళ్ళి, సుఖాలు పొందేది లేదు. ఉన్నచోటే తన అసలు స్వరూపాన్ని తెలుసుకొని, అన్ని రకాల కట్టుబాట్లనుండి బంధాలనుండి, మనస్సులో నిర్మించుకున్న అడ్డుగోడల నుండి, బయటకు వచ్చి ఉండడం కట్టుబాట్లు లేవంటే ఎలాంటి నియమాలూ లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తూ ఉంటాడని అర్థము కాదు. భగవంతునికి ఎలాగైతే రాగద్వేషాలూ, ఈర్ష్య అసూయలూ, కోరికలు మొదలైనవి లేవో, తనూ అలాంటి దశకు రావడానికై చాలా కాలంగా వైరాగ్యాన్ని అభ్యాసం చేసి, మనస్సును ఎంతో పవిత్రం చేసుకున్నట్టి స్థితి అది. ఇలాంటి పవిత్రమైన మనస్సు ఉన్న వ్యక్తి అందరికన్నా ఎక్కువగా ధర్మాన్ని ఆచరిస్తూ ఉంటాడు. అందరిలోనూ దేవుణ్ణి దర్శిస్తూ ఉంటాడు. అందరినీ ప్రేమిస్తూ ఉంటాడు. సమాజ నియమాల్ని పాటిస్తూ ఉంటాడు.

ఈనాటి మాటల్లో దీన్ని enlightenment అంటాము. అంటే మనిషి తను ఫలానా జాతి, కులానికి చెందినవాడ్ని, ఇంత గొప్పవాడ్ని, ఇంత మేథావిని అనే బరువులన్నీ వదిలేసి లైట్‌గా, అంటే బరువులు తగ్గించుకుని ఉండడం. మోక్షం కేవలం పుస్తకజ్ఞానం వల్ల కలిగేది కాదు. వైరాగ్యాన్ని అభ్యాసం చేయడం వల్లనే మనస్సులో ఒక క్రమశిక్షణ ఏర్పడుతుంది. దీన్ని వేదాంత భాషలో చిత్తశుద్ధి అంటారు. ఈ స్థితిలో మనిషి తన స్వరూపాన్ని గూర్చి, భగవంతుడి గూర్చి తెలుసుకోవడము. ఉపనిషత్తులు చెప్పిన విషయాల్ని గురువు దగ్గర తెలుసుకోవడం, తెలుసుకున్న విషయాల్ని మననం చేసుకుంటూ అనుభవంలోకి తెచ్చుకోవడం ముఖ్యమైనవి. తనతోపాటు ప్రపంచాన్నంతా కేవలం బ్రహ్మస్వరూపంగా చూడడం, తనను

తాను ఎలా ప్రేమించుకుంటాడో అందరినీ అలాగే చూడడం సహజంగా వస్తుంది. దీన్ని గీత ఆరవ అధ్యాయములో 'ఆత్మౌపమ్యం' అనే మాటతో శ్రీకృష్ణుడు చెబుతాడు. మనిషి ఏదో స్వార్థంతో పొందేది కాదు మోక్షం. స్వార్థం నుండి బయటపడడం, చివరకు తన ఐడెంటిటీని కూడా కోల్పోవడం మోక్షం యొక్క లక్షణం.

స్వర్గం అనే మాటను రిలీజియన్ స్థాయిలో (అనగా తాత్కాలిక స్థాయిలో) వేదాంతం అంగీకరిస్తుంది. చిన్నపిల్లల్ని బడికి పంపడానికి తల్లి ఎలా లాలిపాప్ ఇచ్చి పంపుతుందో, అలాగే సమాజంలో మనిషిని మంచి మార్గంలో పెట్టడానికి స్వర్గమనే లాలిపాప్ ఉందని భాగవతం చెబుతుంది. స్కూలుకు వెళ్ళి చదువుపై శ్రద్ధ మొదలైన తర్వాత లాలిపాప్‌పై శ్రద్ధ ఎలా తొలగిపోతుందో, అలాగే జ్ఞానమార్గములో వచ్చినవాడికి స్వర్గంపై కోరిక తొలగిపోతుంది. దీనివల్ల ముఖ్యంగా మనం గమనించేదేమంటే! స్వర్గమనేది కొన్ని కర్మ (మంచి పనుల) ల వల్ల పొందబడేది. కానీ, మనిషి స్వార్థం సమసిపోలేదు. స్వార్థం పూర్తిగా సమసిపోయి సమాజానికి హితమైన పనుల్ని చేస్తూ జ్ఞానమార్గములోన ఉన్నవాడు పై చెప్పిన మోక్షమనే స్థాయికి వస్తాడు.

స్వర్గం, మోక్షం అనే ఈ రెండు పదాలకూ తేడా తెలుసుకున్న తర్వాత మనం మరికొంతగా కర్మయోగం గూర్చి తెలుసుకోగలం---

**డా॥కె. అరవిందరావు,** (రిటైర్డు డీజీపీ)

(కనుక ఈ వ్యాసాన్ని ముగించేముందు నేను ఏమి చెప్పదలచు కున్నానంటే 'స్వర్గ-నరకములు' అనేవి ఇక్కడే ఉన్నాయి అనే దానికి ఎన్ని సాక్ష్యాలు అయినా ఉన్నాయి, ఉంటాయి. కానీ ఎక్కడో పైన ఉన్నాయి అనే

దానికి ఒక్క సాక్ష్యమైనా మనం చూపించగలమా. నాస్తికులు విమర్శిస్తూ ఉంటే సమాధానాలు చెప్పగలమా? ఆలోచించండి. ఇంకా ఆంధ్రజ్యోతి పత్రికలో స్వర్గం గురించి చెప్పడం, చిన్నపిల్లలకు లాలీపాప్ ఇచ్చి బడికి పంపించడం అంటున్నారు డా॥ కె. అరవిందరావు గారు. దానిని కూడా ప్రక్క పేజీలో చదివారు కదా! కాబట్టి శ్రీ స్వామి వారు చెప్పింది నూటికి నూరుపాళ్ళు స్వర్గ-నరకాలు గురించి చెప్పింది సత్యం, సత్యం, సత్యం. ఇంకా వీటిపై వివరాలు కావాలంటే స్వామివారు వ్రాసిన "**స్వర్గము ఇంద్రలోకమా! నరకము యమరాజ్యమా!!**" అనే గ్రంథాన్ని చదివి మన సంశయాలు తీర్చుకుందాం. రండి అసలైన జ్ఞాన పథంలోకి!)

## 5. "మేఘములు" గూర్చి మనకేమి తెలుసు?

మేఘముల గూర్చి మన ప్రపంచానికి తెలిసింది చాలా తక్కువ. మేఘములు ఇన్ని విధములు అని వర్గీకరించిననూ వాటి పనితీరు మాత్రం తెలియాల్సింది చాలా ఉన్నది ఇది నా యొక్క అభిప్రాయమే కాదు, బయటపడకపోయినా సైంటిస్ట్‌లు అని పేరు పెట్టుకున్న వాళ్ళందరికీ కూడా పెద్ద సందేహమే! అంతర్జాలంలో వివరించలేని ప్రశ్నలు (Unsolved Questions) అనే అంశం చూస్తే, అందులో సామాన్య శాస్త్రానికి జవాబు అందని ప్రశ్నలు మొత్తం 369 ఉన్నాయంటే దీనిని ఇంకా పరిశోధించనట్లే కదా! పరిశోధించినా ఎప్పటికీ వివరము తెలుసుకోలేని ప్రశ్నలే అందులో ఉన్నాయి. అందులో మేఘముల గూర్చే చర్చించుకుంటే.. మొదటి ప్రశ్న

1) మేఘములు ప్రవర్తించే తీరు (How do molecules of clouds behave?)

2) పెద్ద పెద్ద మేఘాల యొక్క పని తీరు ఏమిటి?

(what is mechanism of some giant molelules of clouds?)

3) మేఘాలు ఏ విధంగా ఎలక్ట్రోడైనమిక్‌గా పని చేస్తున్నాయి?

(how do clouds behave electrodynamically?)

4) మిక్స్‌డ్-ప్లాస్ మేఘాలు ఒక సమయం అంటూ లేకుండా ఏ విధంగా ప్రవర్తిస్తున్నాయి?

(how do non-periodically mixed-plause clouds behave?)

5) మేఘములో ఉన్న రసాయనధర్మాన్ని ఏ విధంగా కొలవగలం?

(how do we measure the chemistry of a cloud?)

6) మేఘపు దొంతర్లను ఏ నమూనాతో వివరించగలం?

(how do we model connective cloud clusters?)

7) మేఘముపై ఉష్ణ ప్రభావాన్ని ఏ విధంగా వివరించగలం?

(what is thermal behaviour of clouds?)

పై ఏడు ప్రశ్నలకు విజ్ఞానం బాగా పెరిగింది అనే ఈ ప్రపంచంలో జవాబులు లేవు. ఈ మాట అంటున్నది అల్పుడనైన నేను కాదండి, ఇవి ఇంటర్నెట్‌లో తేలియాడుతున్న ప్రశ్నల పరంపరలో మేఘములు అనే అంశంపైన మేథావులైన శాస్త్రజ్ఞుల ప్రశ్నలు. కావాలంటే Unsolved Problems in Science అని గూగుల్‌లో ఆ మాట కొట్టి చూడండి తెలుస్తుంది. కానీ ఈ ప్రశ్నలన్నింటికీ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు మేఘముల గూర్చి చాలా విషయాలు, ఈ సామాన్య శాస్త్రానికి అందని, అందుకోలేని, సంచలనాత్మక విషయాలు చెప్పారు. అవి చదివిన సైన్స్ మాష్టారునైన నాకు సత్యము తెలిసింది, నాకు మేఘములగూర్చి తెలియదా అని కొందరనవచ్చును. మనమందరం చిన్నప్పటినుండి నీటి వలయాకార విధానం (water cycle) గూర్చి తెలుసుకున్నాం కదా అని అనవచ్చును. అందులో నీటి ఆవిరి పైకి వెళ్తే మేఘము ఏర్పడి వర్షము పడుచున్నది

అనీ, ఆ విధంగా నీటి ఆవిరి ఏర్పడుటకు సూర్యుని వేడి అవసరమనీ, సూర్యుని వేడి వలన నీటి ఆవాసాలైన చెరువులు, నదులు, సముద్రాలనుండి నీరు ఆవిరై పైకి పోయి మేఘమై వర్షం వస్తున్నదనీ తెలుసుకున్నాం అని అందరూ అనవచ్చును. అయితే ఇక్కడ మా చిన్న సందేహం ఏమిటంటే వలయము అంటే చక్రము అని అర్థం, చక్రము వృత్తాకారముగా ఉండును. వృత్తము ఎక్కడ ప్రారంభమవుతుందో అక్కడే ముగుస్తుంది. (A circle ends where it begins water cycle) కనుక water cycle నీటి వలయము కూడా ఈ చక్రములాంటి వృత్తాకారంగానే ఉంది. అదెలా అంటే ఎంత నీటిని సూర్యుడు లాగుతున్నాడో, అంత నీరూ క్రిందికి రావాల్సిందే కదా! ఉదాహరణకు నైట్రోజన్ వలయం సిట్రిక్ ఆమ్ల వలయంలాంటివి. వలయము ఎక్కడ ఏ పదార్థంతో ప్రారంభమయిందో, దానిని మరల పునరుత్పత్తి చేయకపోతే ఆ వలయాలు ఆగిపోతాయి అని సైన్స్ చెపుతున్నది. అయితే మేఘములోనికి చేరిన నీరంతా తిరిగి వెంటనే పునరుత్పత్తి కాకపోతే, నీటి వలయానికి అవరోధం ఏర్పడినట్లే! అలా అయితే రోజూ సూర్యుడి నుండి తీసుకుంటున్న నీరును మేఘము పునరుత్పత్తి చేయుటకు రోజూ వర్షించాలి కదా! పోనీ పది రోజులు గడువుపెట్టుకుందాం, మరి ప్రతీ పది రోజులకైనా వర్షము పడాలికదా! ఎందుకంటే దీనిని నీటి వలయం (water cycle) అన్నాము కనుక ఈ సందేహం! సరే ఇది నిజమే అని సైన్స్ అనే పదంతో సంభాళిద్దాం కానీ, దానికి కొలత ఏమైనా ఉందా? శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు అన్నట్లు ఈ సముద్రం నుండి, లేదా ఈ నీటి ఆవాసంనుండి ఈ రోజు ఇంత నీరు సూర్యుడు లాగేశాడు అనిగానీ, ఆవిరి రూపంలో నీరు మారింది అనేదానికిగానీ, మీ దగ్గర ఏమైనా రికార్డు ఉందా? అసలు రికార్డు చేయగలరా? లేదు, నీటివలయం సర్దుకుని

మేఘమై వర్షం పడటానికి కొంత సమయం తీసుకుంటున్నది, కనుక వర్షం పడటం అనేది నీటి పునరుత్పత్తి (regeneration) లేటుగా జరుగుతున్నది అంటే, ఎంతకాలం అని ఇతమిద్ధంగా ఏమైనా చెప్పగలరా? ఇంకా పై ఏడు ప్రశ్నలకు జవాబులు సైన్స్‌కు అందనప్పుడు, ఈ నీటి వలయం ద్వారానే వర్షములు పడుతున్నాయి అనే మొండివాదన తప్పేమో! అని ఎందుకు ఆలోచించకూడదు? టోలమీ చెప్పిన సిద్ధాంతం తప్పనే కదా! గెలీలియో సిద్ధాంతం భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుంది అనే విషయాన్ని కొన్నాళ్ళకు మనమందరం ఒప్పుకున్నాం కదా! మరి స్వామి వారు అందిస్తున్న క్రొత్త విషయం మేఘముల గూర్చి చెప్పిన దానిని ఎందుకు ఆలోచించ కూడదు? అయితే ఆయన మేఘములు వాటి పనితీరు గూర్చి చెప్పిన విషయాలను ఒక్కసారి పరిశీలిద్దాం రండి. శ్రీశ్రీశ్రీ స్వామివారు చెప్పిన విషయాలు కనీసం చదవటానికి ప్రయత్నం చేయండి. అంతేగాని ఒక స్వామీజీ మేఘముల గూర్చి చెప్పటమేమిటి? అని ఈ గ్రంథాన్ని మూసివేయ కండి. జ్ఞానము తెలిసిన వ్యక్తి ఎవరైనా చెప్పవచ్చు. వివేకం ఉన్నవాడు గ్రహించుకోవచ్చును. కనుక మేఘములు గూర్చి స్వామి వారు ఏమి చెప్పారో యథాతథంగా వ్రాస్తున్నాము. "దేవుని జ్ఞానములో అధములై, ప్రపంచ జ్ఞానములో మేథావులైన వారు, సముద్రము నీరు ఆవిరై పైకిపోయి మేఘముగా ఏర్పడుచున్నదని చెప్పుచున్నారు. ఎండాకాలము సూర్యుని వేడికి సముద్రము మీద నీరు ఆవిరైపోతున్నదని ప్రపంచ విజ్ఞానులు చెప్పుచున్నారు. అయినా ఆ మాటను మేము విశ్వసించటం లేదు. ఎందుకనగా! ఒక లోహమును కరిగించుటకు ఎంత వేడి అవసరమవుతుందో, దానిని మెల్టింగ్ పాయింట్ డిగ్రీలు అని అంటారు. సీసమును కరిగించుటకు ఎంతవేడి అవసరమవుతుందో దానిని "మెల్టింగ్ పాయింట్" అంటారు. దానికంటే

ఎక్కువ వేడి రాగి లోహమును (కాపర్) కరిగించుటకు అవసరమగును. దీనిని బట్టి సీసము ఒక ఉష్ణోగ్రత వద్ద, రాగి మరొక ఉష్ణోగ్రత వద్ద కరుగుచుండుట వలన సీసమునకు, రాగికి మెల్టింగ్ పాయింట్స్ డిగ్రీలు వేరువేరుగా ఉన్నాయని తెలిసింది. అలాగే నీరు ఆవిరి అగుటకు ఎంతవేడి అవసరమో, ఆ వేడిని "బాయిలింగ్ పాయింట్" డిగ్రీలు అంటారు. ఇపుడు మనకు అవసరమైనది నీరు విషయము. కావున నీటి విషయమును చూస్తే నీరు నూరు (100) సెంటిగ్రేడ్ డిగ్రీలవద్ద మరిగి ఆవిరి అగును. మన ఇంటిలో ఒక పాత్రలో నీరును నింపి పొయ్యిమీద పెట్టి 100 డిగ్రీల వరకు వేడి చేస్తే అప్పుడు నీరు ఉడికి (మరిగి) ఆవిరి అగుచున్నదని అందరికీ తెలుసు. ఆకాశములో సూర్యుని వేడివలన సముద్రము నీరు ఆవిరై, పైకిపోయి మేఘములు ఏర్పడుచున్నవని చాలామంది చెప్పుమాటలో సత్యము లేదని తెలియుచున్నది. సముద్రము నీరు ఆవిరి అగుటకు వందడిగ్రీల వేడి అవసరము కదా! అంత వేడి సూర్యుని నుండి రాలేదు. సూర్యుని నుండి వచ్చేవేడి ఎండాకాలము 40 నుండి 45 సెంటీగ్రేడ్ డిగ్రీల వరకు ఉండును. ఎప్పుడైనా అరుదుగా 50 డిగ్రీలు ఉండవచ్చును. నీరు ఆవిరి అగుటకు వంద సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రత అవసరమైనపుడు, సూర్యుని నుండి వచ్చు 40 లేక 45 డిగ్రీల ఉష్ణోగ్రతకు నీరు ఆవిరైపోవు ప్రసక్తేలేదు." అయితే స్వామి వారు చెప్పిన ఈ మాటకు అదనంగా నాకు అనిపించినది ఏమంటే, ఏ పదార్థమైనా దాని ఉష్ణోగ్రతకు ఎంత ఎక్కువగా ప్రభావం చూపేటట్లు చేస్తే అది అంతే ఆవిరైపోతుంది. అదే విధంగా నీరు కూడా ఉష్ణోగ్రత పెరిగే కొద్దీ దానికి ఆవిరైపోయే గుణం ఎక్కువ ఉంటుంది. మరి అంత ఉష్ణోగ్రత ఎక్కడిది? అంటే 40 డిగ్రీల వద్ద 100 డిగ్రీలు ఆపైన ఉన్నంత ఆవిరి ఏర్పడినట్లు ఒప్పుకుంటున్నట్లే కదా! లేదు 40డిగ్రీల వద్దనే

ఎంత ఆవిరి అవుతున్నది అంటే చాలా తక్కువ అని ఒప్పుకుంటే, అంతే ఆవిరి పైకి చేరుతున్నదంటే, వర్షాలు వస్తే అందునుండి వచ్చే వరదలు మరియు వాటి భీభత్సం అంత తక్కువ ఆవిరి వలన సాధ్యమవుతుందా? ఇంతకీ మీ దగ్గర ఉష్ణోగ్రతలు కొలిచే విధంగా నీటిఆవిరి ఫలానా సముద్రం నుండి ఇంత ఆవిరి వెళ్ళింది కనుక ఇది నీటి వలయము కనుక అంతే నీరు క్రిందకు రావాలి. అయితే ఎంత నీరు వెళ్ళింది, ఎంతనీరు వచ్చింది అని ఇంతవరకు ఎవరైనా నమోదు చేశారా? అని అడుగుచున్నాము. మనకు మేఘముల యొక్క ధర్మములు తెలియక మనకున్న సామాన్య శాస్త్రంతో సర్ది చెప్పుచున్నామేమో అని నాకు అనిపిస్తున్నది. ఇంకా స్వామి వారు ఏమి చెప్పుచున్నారో చూస్తే, ఇంత చెప్పినా లేదు! సముద్రము నీరే ఆవిరై మేఘములుగా తయారగుచున్నది. ఆ మేఘములకు చల్లనిగాలి తగిలినప్పుడు మేఘములలో ఆవిరి రూపములో ఉన్న నీరు చల్లని గాలికి నీరుగా మారి వర్షము పడుచున్నదని మొండిగా వాదించు వారుండవచ్చును. అటువంటి వారిని మేము అనేక ప్రశ్నలు అడుగవలసి వచ్చును. ఆ ప్రశ్నలకు వారు మొండిగా, జవాబు కాని దానిని చెప్పడము తప్ప వేరే మార్గము లేదు. సముద్రములో నీరు గానీ, ఒక డ్యామ్‌లో నీరుగానీ, చిన్న చెరువులో నీరుగానీ అన్నీ నీరే అగును. అన్నిటికీ నూరు డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత బాయిలింగ్ పాయింట్ అగును. అటువంటప్పుడు చిన్న చెరువులోని నీరుగానీ, సముద్రములో నీరుగానీ, పెద్ద డ్యామ్‌లో నీరుగానీ ఉడికి (మరిగి) ఆవిరి అవడం ఎవరైనా చూచారా? ఎవరూ చూడలేదు. సూర్యుని నుండి 100 డిగ్రీల వేడి రానప్పుడు, నీరు ఆవిరి అగుటకు వీలులేదని ఎవరైనా చెప్పవచ్చును. నీరు భూమిలోనికి ఇంకి పోవచ్చును. కానీ ఆకాశములోనికి ఆవిరైపోదు. అలాగే గాలిలోనికి నీరు కలిసి గాలిలో తేమ ఏర్పడును. కానీ

నీరు ఆవిరై గాలిలో కలిసిపోలేదు. బండలమీద నీరుగాని, తేమ గానీ గాలికి ఆరిపోతుంది కానీ ఆవిరైపోదు. తడిగుడ్డలలోని తేమ గాలిలోనికి ఆరిపోతుంది, కానీ ఆవిరైపోదు. ఇట్లు నీరు **ఆరిపోయేదానికి, ఆవిరైపోయే దానికి** తేడా తెలియని కొందరు నీరు మేఘములుగా మారిపోతున్నదని అనుకోవటం జరుగుచున్నది. అయితే ఇక్కడ ఒక ప్రశ్న, పై విషయం వినిన తరువాత రావచ్చును, అది ఏమంటే! మరి వర్షాలు ఏవిధంగా పడుచున్నట్లు? దానిని మీకు తెలియజేయాలనే, నేను తెలుసుకున్న విషయాన్ని మీతో పంచుకోవాలనే, నా ప్రయత్నము. మేఘములోకి నీటిని మేఘమే తీసుకుంటున్నది. కానీ ఈ పని అదృశ్య రూపంలోనే ఎక్కువగా జరుగుచున్నా, ఈ పనిని అవే చేస్తున్నాయి అని తెలియజేసేటట్లు, అక్కడక్కడ దృశ్యం రూపంలో కూడా అరుదుగా కనిపించగలవు. అంటే వాటికో ఉద్దేశ్యం ఉందా? అని ఆశ్చర్యపోవు చున్నారా? అవును వాటికో ఉద్దేశ్యం ఉంది, అవి కూడా జీవులే, కనుక ఎన్నో పనులు చేయుచున్నవి. అందుకే **"మేఘము ఒక భూతము"** అని అంటున్నాము. భూతము అంటే జీవి అని అర్థం. ఈ విషయం నా సొంతం కాదండీ, సంచలనాత్మక రచయిత స్వామి వారిది. మేఘము దేవుని పరిపాలనలో ఒక విభాగము కనుక, మేఘమునకు ప్రకృతినుండి వచ్చు ఆజ్ఞను ఆచరించడం మేఘము యొక్క ముఖ్య కర్తవ్యం. భూమిమీద రోగములు ఎన్నో రకములు ఉన్నట్లు, ఖగోళములో కూడా మేఘములు ఎన్నోరకములు కలవు. చాలామందికి మేఘము అంటే వర్షము కురియునదని మాత్రము తెలుసు. మేఘము వర్షించడమే కాక, మిగతా ఎన్నోపనులు కూడా చేయుచున్నదని తెలియదు. మేఘము భూమిమీద నీటిని సూక్ష్మముగా కంటికి కనిపించకుండా తీసుకోగలదు. ఎక్కడైనా అరుదుగా మనిషి కంటికి కనిపించే విధముగా కూడా నీటిని మేఘము

తీసుకొనును. మేఘము నీటినే కాక నీటిలోని చేపలను, తాబేళ్ళను కొన్ని చోట్ల మనుషులను, జంతువులను పైకి తీసుకుపోయినట్లు చరిత్ర కలదు. మేఘము వర్షించినపుడు వచ్చునీరు, కొన్ని లక్షల చెరువులు నిండేంత ఉండును. వర్షించిన నీరు వరదలై పారుచున్నది. భూమిలోనికి కొంతనీరు ఇంకి పోయినా, కొంతనీరు పల్లముగా నున్న గుంతలలో నిలిచిపోయినా, చివరకు సముద్రము వరకు వర్షము నీరు ప్రవహించుచున్నదంటే, అన్ని నీళ్ళు పైకి చేరినవని చెప్పుటకు అవకాశము లేదు. ముఖ్యంగా అంత నీరు ఆవిరి రూపములో పైకి చేరినదని చెప్పుటకు వీలులేదు. అందువలన మేము చెప్పునది ఏమనగా! మేఘము జీవముగల భూతం. అది ఇంకొకరి ఆజ్ఞకు లోబడి పని చేయుచున్నది. తనకు వచ్చు ఆజ్ఞ ప్రకారం భూమిమీద నీరును కంటికి కనిపించకుండా సూక్ష్మముగా పైకి తీసుకోగలుగుచున్నది. మేఘములోని నీరు ఆవిరి రూపంలో వచ్చినది కాదు. మేఘము స్వయముగా తీసుకున్నదే అని తెలియాలి. ఎవరు ఏమనుకొనినా మేఘములు నీరును, నీటితో పాటు కొన్నిటిని తీసుకుంటున్నదని చెప్పటకు ఆధారముగా వార్తాపత్రికలలో వచ్చిన సమాచారము క్రింద ఇస్తున్నాం చూడండి.

## చేపల జల్లులు-కురిసిన కప్పలు

*(ఈనాడు హైదరాబాద్ ఆదివారం 25 జూలై 2010, 28వ పేజీలో)*

వర్షంతోపాటు వడగళ్ళు పడితే సంబరపడతారు. మరి చేపలు, కప్పలు కూడా పడితే; అవే కాదు నాణాలు, పిజ్జాలు కూడా పడ్డ సంగతి తెలుసా? అవే వింత వానలు.

1) అమెరికాలో అలబామా రాష్ట్రంలో ఓ కుటుంబమంతా కలిసి కారులో వెళ్తోంది. అకస్మాత్తుగా ఆకాశంలో ఓ చోట నల్లని మబ్బులు కమ్ముకుని

వాన పడింది. దాంతో పాటు దబదబమంటూ చేపలు కురిశాయి పైగా అవి బ్రతికున్నవే!

2) సెర్బియా దేశంలో 2005లో కొన్ని ప్రాంతాలలో ప్రజలు హఠాత్తుగా ఇళ్ళలోకి పరుగులు తీసారు. ఎందుకో తెలుసా! వడగళ్ళలాగా చిన్న కప్పలు కురవడం ప్రారంభించాయి.

3) అర్జెంటీనాలోని ఓ ప్రాంతంలో 2007 ఏప్రిల్ 6న సాలీళ్ళ వర్షం కురిసింది. ఆ వానని ఒకతను ఫొటో తీసాడు కూడా!

4) మన దేశంలో కేరళలో 2001లో ఎర్రరంగు వర్షం కురిసింది. దాన్ని 'బ్లడ్ రెయిన్' (రక్తపు వాన) అని పిలిచారు.

5) గుజరాత్‌లో బాన్‌వాడ్‌లో, 2009 అక్టోబర్ 24న చేపల వర్షం కురిసింది.

6) కాలిఫోర్నియా 1869 ఆగష్టు 1న ఏదో జంతువుకు చెందిన శరీర భాగాలు కురిశాయి.

7) ఇంగ్లాండ్‌లో 1894లో జెల్లీఫిష్‌లు వానలో రాలాయి.

8) ఇంగ్లాండ్‌లో 1881లో హెర్మిట్ పీతలు వందలకొద్దీ వానలో రాలాయి.


9) ఇంగ్లాండ్‌లో 1982 మే 28న నాణాల వాన కురిసింది.

మాంట్రియల్ అనే ఊరిలో 1857లో బల్లుల వర్షం పడింది. హోండురస్ దేశంలో ప్రతీ ఏడాది మే-జూలై నెలల మధ్య చేపల వాన కురుస్తుంది. వాటిని వండుకుని తింటారు కూడా.

ప్రత్యక్షముగా క్రిందపడిన ఇన్ని వస్తువులు ఆవిరైపోలేదు కదా! ఈ మధ్య అనగా 2014-2015 అక్కడక్కడా పడిన చేపల వర్షముల సమాచారము యొక్క పేపర్ క్లిప్పింగ్‌లను తర్వాత పేజీలో చూడవచ్చును.

**1) ఆకాశం నుంచి ఊడిపడ్డ రాకాసి చేపలు !** *(ఈనాడు - 13-06-2015)*

వాషింగ్టన్ : అలస్కా నగరమైన ఫెయిర్‌బ్యాంక్స్‌లో అడుగు పొడవున్న ఆర్కిటిక్ లాంపెరీ చేపలు ఆకాశం నుంచి పడుతున్నాయి. పెద్ద సంఖ్యలో ఉన్న పళ్ళతో చేపలనే ఆహారంగా తీసుకునే వీటిని పట్టుకోవటం చాలా కష్టం వాణిజ్య ప్రాంతాల్లోనూ వీటిని అమ్మరు. ఈ వారంలో నాలుగుసార్లు ఈ చేపలు వానలో పైనుంచి పడ్డాయని అలస్కా న్యూస్‌మైనర్ తెలిపింది. రాకాసి, రక్తపిపాసి చేపలు, ఆకాశం నుండి ఊడిపడుతున్నాయని ప్రజలు చెప్పుకొంటున్నారని మైనర్ పేర్కొంది. టోర్నడోల్లాంటి భయంకర తుఫానులు నదుల పక్కనుంచి వెళ్ళినప్పుడు, ఇలాంటి చేపలు పరిసరాల్లోకి శిథిలాలతో పాటు ఎగిరిపడుతుంటాయి. కానీ ఈ ప్రాంతంలో అలాంటి తుఫానులు కూడా రాలేదు. దీనిపై అలస్కా మత్స్య విభాగం స్పందిస్తూ, సముద్రపు పక్షులు వీటిని నోటితో కరుచుకుని వెళ్తుంటే జారిపడి ఉండొచ్చని వివరించింది.



**2. ఆకాశం నుంచి రాలిన చేపలు !** *(సాక్షి - 23-07-2015)*

రామవరప్పాడు :- ఎడ తెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి విజయవాడ శివారు రామవరప్పాడులో ఆకాశం నుంచి చేపలు పడ్డాయి. గ్రామంలోని పిన్నమనేని హైట్ అపార్టుమెంట్ సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. బుధవారం ఉదయం నిద్ర లేచేసరికి



జీవం ఉన్న చిన్న చిన్న చేపలు పరిసరాల్లో పడి ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి కురిసిన వర్షానికి చేపలు పడి ఉంటాయని భావిస్తున్నారు. స్థానికులు వీటిని చూడటానికి ఎగబడ్డారు.

**3) చేపల వాన..** *(సాక్షి - 19-08-2015)*

గుంటూరు జిల్లా నరసరావు పేట మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. పెట్లూరివారిపాలెం, కాకాని గ్రామాల్లో కుండపోతగా వర్షం కురవడంతో పంటపొలాల్లో నీళ్ళు నిలిచి పోయాయి. మంగళ వారం ఉదయం పొలాలకు వెళ్ళిన రైతులకు నిలిచిన వర్షం నీటిలో చేపలు కనిపించాయి. ఈ విషయం ఆయా గ్రామాల రైతులకు తెలియడంతో పొలాల్లో చేపల వేట ప్రారంభించారు. రాత్రి కురిసిన వర్షానికి ఆకాశం నుంచి చేపలు పడ్డాయని స్థానికులు చెప్పారు.



**4) వానా మీనా వల్లప్ప..!** *(21-06-2015 సాక్షి ఆదివారం)*

- ఒక్కొక్క చేప బరువు 2 నుంచి 6 కిలోలు
- నందిగామ, కంకిపాడు మండలాల్లో చేపలు లభ్యం

సాక్షి, విజయవాడ : కృష్ణాజిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఆకాశం నుంచి చేపల వర్షం కురుస్తోంది. నందిగామ మండలంలోని కొన్ని పొలాల్లో శుక్రవారం చేపలు లభ్యమైన విషయం విదితమే. శనివారం నందిగామ మండలంలోని ఏటిపట్టు గ్రామాలైన గోళ్ళమూడి, రుద్రవరం, మాగల్లు, దాములూరు, పల్లగిరి గ్రామాల్లోనూ, కంకిపాడు మండలం కందలంపాడు



నందిగామ మండల పరిధిలోని ఏటిపట్టు గ్రామాల పరిధిలోని పొలాల్లో లభ్యమైన చేపలు,
(ఇన్‌సెట్‌లో) కంకిపాడు మండలం కందలంపాడులో దొరికిన భారీ చేపను చూపుతున్న స్థానికుడు

గ్రామంలోని పంట పొలాల్లోనూ చేపల వర్షం కురిసింది. కందలపాడులో కుందేరు గ్రామానికి చెందిన మరీదు శ్రీను, అతని సోదరుడికి శనివారం తెల్లవారు జామున పొలం నీటిలో చేపల అలజడి వినిపించింది. స్థానికులు అందులోకి దిగి చేపలను పట్టుకున్నారు. ఒక్కొక్క చేప బరువు సుమారు 2 నుంచి 6 కిలోల వరకు ఉంది.

చెరువుల్లోని చేపలేనంటున్న స్థానికులు : నందిగామ మండలంలోని గ్రామాలు ఏటి ఒడ్డున ఉన్నాయి. దీంతో వర్షపు నీటికి ఏటిలోని చేపలు కొట్టుకొచ్చి ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. కంకిపాడు మండలం కందలంపాడులోనూ పొలాలకు చేరువలోనే చేపల చెరువులున్నాయి. అక్కడికి ఒకటిన్నర కి.మీ. దూరంలో రైవస్ కాల్వ కూడా ఉంది. వీటిలోని చేపలు కొట్టుకొచ్చి ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఆకాశం నుంచి పడి ఉంటే అవి నివాసాలు, రహదారులపై కనపడాలని, పొలాల్లోనే ఎందుకు పడుతున్నాయని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. చెరువులు, ఏరుల్లో నీరు ఎక్కువైనప్పుడు పల్లపు ప్రాంతాల్లోకి వెళ్లడం సహజమని వారంటున్నారు.

సుడిగాలికి రావొచ్చు : పెద్ద పెద్ద సుడిగాలులు వచ్చినప్పుడు చెరువుల్లోనూ, కాల్వలలోనూ ఉన్న చేపలు గాలికి పైకి లేచే అవకాశం ఉంది. సుడిగాలి తీవ్రతతగ్గి చేపల బరువు పెరిగినప్పుడు అవి కింద పడిపోయే

అవకాశముంది. అంతే తప్ప ఆకాశంలోంచి కొత్తగా చేపలు పడే అవకాశం ఉండదు. కేవలం చేపల చెరువులు కాల్వలు, ఏటి ఒడ్డు ప్రాంతాల్లోనే ఇటువంటి ఘటనలు జరుగుతుంటాయి.

-పి. సురేష్, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి

**5) పంట చేలల్లో చేపల వర్షం :** ( *17-08-2015 సాక్షి)*

గుంటూరు జిల్లా నగరం మండలం కారంకివారిపాలెంల శివారు ఉయ్యూరువారి పాలెం పొలాల్లో శనివారం రాత్రి చేపల వర్షం కురిసింది. పొలాల్లో చేపలు ఎగురుతుండటాన్ని ఆదివారం ఉదయం ఒకరిద్దరు గమనించారు. క్షణాల్లో ఈ వార్త గ్రామమంతా పాకింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పొలానికి పరుగులు తీశారు. కర్రలతో కొట్టి దొరికిన చేపల్ని తెచ్చుకున్నారు. గ్రామంలో ఎక్కువ ఇళ్లవద్ద ఆదివారం చేపల కూర ఘుమఘుమలాడింది.




6) నల్గొండజిల్లాలో చేపల వర్షం : (*21-08-2015 సాక్షి శుక్రవారం)*


నల్లగొండ జిల్లా దామచర్ల మండలం కేంద్రం శివారులోని వీరభద్రాపురంలో చేపల వర్షం కురిసింది. బుధవారం రాత్రినుంచి దామర చర్లలో కుండపోత వాన పడింది. దీంతో ఆకాశం నుంచి పావుకిలో

నుంచి కేజీ బరువుగల చేపలు పొలాల్లో పడ్డాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వలలు, కర్రలతో చేపలను వేటాడారు. కొర్రమేను, వాలుగ రకం చేపలు దొరికనట్లు గ్రామస్తులు తెలిపారు. దామరచర్లలో గతంలో ఎన్నడూ ఈ తరహా సంఘటన చోటు చేసుకోలేదని చెబుతున్నారు.



**7) ఈపూరులో చేపలవాన...** ( *08-09-2015 సాక్షి ఆదివారం)*

ఈపూరు : గుంటూరు జిల్లా ఈపూరులో సోమవారం ఉదయం కురిసిన వర్షంతోపాటు చేపలు పడ్డాయి. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పొలాల్లో చేపలను స్థానికులు గుర్తించారు. కొందరు వీటిని తెచ్చుకున్నారు. ఈ చేపల్ని స్థానికులు ఆశ్చర్యంగా చూశారు.



ఈ విధంగా చేపలు, లేదా మొదలగు వస్తువులు వర్షంతో పాటు పడటం ఒక విధంగా మేఘములే ఆ పనిని చేస్తున్నాయి అని తెలిసినా,

తెలియని మనము ఈ పనిని టోర్నడోలే చేస్తున్నాయి అని పేరు మార్చి చెప్పుకున్నా ఆ పనిని మనకు తెలిసే విధంగా నీటిని లాగే నీటి స్తంభాలుగా కనిపించి నీటిని తాగేసి, నీటిలో ఉన్న చేపలను, నేలమీద ఉన్న వస్తువులను తీసుకెళ్ళగలదు. ఇక ఈ పనులను మనకు తెలియకుండా అదృశ్యంగా కూడా చేయగలవు. శ్రీ స్వామి వారు తెలియజేసిన మేఘమే ఈ పనిని చేస్తున్నది. అది యొక జీవరాశి, దానికొక ఇష్టం, అభిప్రాయాలు ఉన్నాయి అంటే నవ్వేమీరు ఈ మధ్యనే ఒక సైంటిస్టు అయిన మోరిస్ కె. జెసిఫ్ (ఈయన రచయిత కూడా), ఆయన ఏమంటున్నాడో ఈ చేపల వర్షాల గురించి ఆయన మాటల్లోనే...

How could a tornado pickup only one type of fish and cast it some where ? why nothing else?

“ఈ టోర్నడోలు ఒకే రకమైన చేపలనే ఏ విధంగా నీటినుండి తీసు కుంటున్నాయి. వర్షించేటప్పుడు ఒకే రకమైన చేపలే గుంపులుగా పడతాయి తప్ప రకరకాల చేపలు పడటం లేదు. ఒక్క రకాన్నే ఎలా వర్షించేటట్లు విభజన ఎట్లా జరుగుతున్నదని” అంటే చేపలు వర్షాలు ఒకే రోజు వేరు వేరు చోట్ల పడినా అప్పుడు రెండు చోట్ల పడ్డ చేపలు, వేరు వేరుగా ఉండును. ఒక దగ్గర పడ్డ చేపలు ఎన్ని పడినా, ఒకే జాతి రకం చేపలే పడుచున్నాయి. మరి ఈ ఏర్పాటును చేసిందెవరు? అని శాస్త్రజ్ఞుల ఆలోచన. ఇప్పుడు చెప్పండి మనం ఒప్పుకోవలసిందేకదా! మేఘం ఒక భూతమని.

నేనిప్పుడు పైన సేకరించిన ఎంత సమాచారం చూపించినా ఇంకా నమ్మక అవి టోర్నడోలు వచ్చినప్పుడు (సుడిగాలులు) అవి వాటిని పైకి తీసుకువెళ్తాయి. అవే పడుతున్నాయి. అని అంటారు కదూ! అయితే టోర్నడోలును మీరు సుడిగాలి అంటున్నారు గానీ, అవి సుడిమేఘాలు.

అవి ఎక్కువగా సముద్రప్రాంతాలలోనూ, తక్కువగా చెరువులు లాంటి నీటి ఆవాసాలలోను ఏర్పడుతున్నట్లు మనం తెలుసుకున్నాం కదా! అయితే అవి మీరు అంటున్నట్లు పై వస్తువులన్నీ ఆ విధంగానే పైకి వెళ్తే, ఒక్క అవి మాత్రము వెళ్ళాయా, వాటితో పాటు కొంత నీరు కూడా వెళ్ళిందా అని సూటిగా మనల్ని మనం ప్రశ్నించుకుందాం. లేదు నీరు వెళ్తుంది, అంటే ఎంత నీరు? కొద్దిగా వెళ్తుంది అని మీ జవాబు అయితే క్రింద మేము అంతర్జాలంలో సేకరించిన సమాచారంలో ఎంత నీరు పైకి వెళ్తున్నదో తెలుస్తుంది.

1. Professor Earnest Agee form Purdue University says “I have seen small ponds literally emptied of their water by passing tornado.”

(నేను చూస్తుండగానే చాలా చెరువులలో ఉండే నీరంతా ఈ టోర్నడోలు వచ్చినపుడు అవి ఖాళీ చేసాయి. ఆ నీరంతా అక్కడ ఆ చెరువులలో లేకుండా పోయింది అని ప్రొఫెసర్ ఎర్నస్ట్ ఎగే, పురూడ్ యునివర్సిటీ నుండి చెప్పుచున్నారు.)

2. Ashley River near Charles town South Caroline made roaring Rumbling noise and left part of the River dry.

(1761. మే 14వ తేదీన ఛార్లస్ టౌన్‌లో అనగా సౌత్ కరోలీనా ప్రాంతంలో ఉన్న ఏష్లీ నదిలో నీరు ఈ సుడిగాలి (సుడిమేఘం అని మనం అంటున్నాము) సగం నీటిని లాగేసి, నీటి శాతాన్ని నదిలో తగ్గించేసింది.)

3. Longely South Carolina , Passover 600 acre water spout 11,668 tons of water. The funnel then lifted and was drawn up into the cloud. No rainfall and what happened to the 4,181.76 cubic feet of water drawn up by the spout is not known.

(సౌత్ కరోలీనా ప్రాంతంలో 600 ఎకరాలు వెడల్పు కల్గిన నీటి నిల్వలనుంచి సుడిమేఘము 11,668 టన్నుల నీటిని లాగేసింది. మేఘము

తనలోకి నీటిని తీసుకుంది. కానీ వర్షం మాత్రం పడలేదు. 4,181.76 క్యూబిక్ అడుగుల నీరు నీటిస్థంభముతో లాగబడినది, అయితే ఆ నీరు ఏమయిందో తెలియదు.)

4. A tornado is a low which killed 10 people became a water spout on appropriately named storm lake. Immense waves beat against the shore and millions of barrels of water were drawn up.

(21-ఏప్రియల్-1878 రోజున స్టార్మ్‌లేక్ అనే నీటి సరస్సులో పెద్ద జలస్తంభము ఏర్పడింది. ఆవిధంగా ఏర్పడకముందు 10 మంది వ్యక్తులు అదృశ్యమయ్యారు. తరువాత విపరీతమైన తరంగాలను ఆ సరస్సులో కల్గించి మిలియన్ బ్యారల్స్ నీటిని తన లోనికి ఆ మేఘము లాగేసింది.)

5. Water spouts, in contrast are attached to cumulus clouds that normally top out at 18,000 or 20,000 feet sometimes water spout cloud might produce a few lightening , bolts but often there is no lightening.

(ఈ నీటి స్తంభాలు ఎక్కువగా క్యుములోనింబస్ మేఘాలతో వస్తుంటాయి. వాటి పొడవు ఇంచుమించుగా 18,000-20,000 అడుగులు. కొన్నిసార్లు ఇలా ఏర్పడేటప్పుడు మెరుపులతో కూడిన శబ్దము రావచ్చును లేదా రాక పోవచ్చును.)

6. Many water spouts leave a narrow spiral wake of distributed water as they move along, how this wake or tail form remains unknown. Large water spouts may persist upto one hour.

(ఈ నీటి స్తంభాలు ఏ విధంగా నీటిని ఆక్రమించి, తోకలాంటి భాగాన్ని ఏర్పరుస్తాయా? అనే విషయం ఇంకా తెలియరాలేదు. ఈ విధంగా నీటి మీద ఏర్పడిన ఈ నీటిస్తంభాలు ఒక గంట కాలం అలాగే నీటి మీద ఏర్పడి ఉంటాయి.)

7. More water spouts are reported in the lower florida keys that is any other places in the world.

(ఇటువంటి నీటి స్తంభాలు ఏర్పడటం ఎక్కువగా ఫ్లోరిడా దిగువ భాగములో మాత్రమే. ఇంకెక్కడా ఈ ప్రపంచములో అంత ఎక్కువగా అవి ఏర్పడటం లేదు.)

8. “Since water spouts contain water, it stands to reason that sharks riding along could stay alive” Patzert said.

(ఈ నీటి స్తంభాలలో నీరు ఉండటం వలననే అందులో ఉండే షార్క్‌లాంటివి కూడా బ్రతికే ఉండగల్గుచున్నాయి అని ప్రముఖ శాస్త్రవేత్త పాట్ జర్ట్ చెప్పారు.)

9. Scientific plausibility of water spout theory upon mere vigorous inspection it fails completely.

(సామాన్య శాస్త్రపరంగా ఈ నీటిస్తంభాల గురించి చెప్పే సిద్ధాంతాలు విఫలం అయ్యాయనే చెప్పాలి.

10. Researchers estimated that as many as 400-500 water spouts are formed in florida keys during an average year.

(ఫ్లోరిడా ప్రాంతంలో ఈ నీటి స్తంభాలు సుమారు సంవత్సరానికి 400–500 వరకు ఏర్పడుతున్నట్లు పరిశోధకులు చెప్తున్నారు.)

ఇవండీ! నేను అంతర్జాలంలో internet లో LifesLittleMysteries @LLMysteries twitter అనే వెబ్‌సైట్ లింకు నుండి సేకరించినవి. ఇంకా వీటి సమాచారము water spouts అనే పదాన్ని గూగ్‌ల్‌లో టైప్ చేసి ఎంతో సమాచారాన్ని మీరు తెలుసు కొనవచ్చును.

పైన మీరు చదివిన పది అంశాల పరిశోధనలో తేలింది ఏమంటే! సుడిగాలులు లేదా సుడిమేఘములు ఏర్పడినప్పుడు, ఆ నీటి ఆవాసంలో

ఉండే జీవరాసులతో పాటు నీరు చాలా ఎక్కువే వెళ్తున్నదని తెలిసింది. మరి మనము ఒక రకంగా సూర్యుడే ఆవిరి చేసి మేఘాలు ఏర్పరిచి వర్షం వస్తున్నదని ఇంకా మొండిగా అనుకున్నా, దానితో పాటు నీరు పైకి వెళ్ళే పద్ధతి ఈ సుడిమేఘాల ద్వారా కూడా జరుగుచున్నదని ఒప్పుకోవలసిందే! ఆ నీరు వర్షరూపంలో పడుతున్నదని ఒప్పుకోవలసిందే! అయితే ఇప్పుడు సూర్యుడు నీటి ఆవిరిని ఏర్పరచుచున్నాడు అనే దానికి మీరు సాక్ష్యం చూపించలేకపోయినా, మేఘములు నీటిని స్వయముగా తీసుకుంటున్నాయి అని చెప్పేదానికి పదిసాక్ష్యాలు పైన ఉన్నాయి. ఒక విషయము సత్యమే అని చెప్పాలంటే శాస్త్రబద్ధత అవసరము. శాస్త్ర బద్ధంగా మీరు నీటిఆవిరే మేఘాలుగా ఏర్పడ్డాయి అనటానికి సాక్ష్యం మనవద్ద లేదు. అలా లేదు అనుటకు పైన మనము చర్చించుకున్న ఏడు ప్రశ్నలు మేఘముల గూర్చి మనకు తెలిసినది చాలా తక్కువ అని ఋజువు చేస్తున్నవి. ఈ విధముగా నీటి స్తంభాలుగా ఏర్పడి నీటిని లాగే చిత్రాలను వార్తా పత్రికలలో సేకరించినవి మీరు క్రింద చూడవచ్చును. ఈ విధముగా మేఘములు చేసే చాలా పనులలో వర్షం పడడము అనే విధానము ఒక పనిగా ఉంది. దేవుని ఆధీనములో ఉండే ఈ మేఘాలు అతని సైనికులై పని చేసి, కొన్ని శిక్షలు కూడా అమలు చేస్తుంటాయి, దానిని తర్వాత చర్చిద్దాం. అయితే ప్రస్తుత విషయానికి వచ్చినట్లయిన, నీటిని వేడి ద్వారా ఆవిరిచేసి, ఆ ఆవిరిని చల్లబరిచి తిరిగి నీరగునట్లు ప్రయోగశాలలో చేసి చూపించ వచ్చును, ఈ ప్రయోగం సారాయిని తయారు చేయడానికి ఉపయోగ పడుతుందిగానీ, వర్షము కురిసేదానికి ఉపయోగపడటం లేదు. మేఘమథనము ద్వారా వర్షాలను కురిపిస్తామని ప్రయత్నించినా, మేఘ మథనం ద్వారా వర్షాలు కురుస్తాయని నిరూపణకు రాలేదు. మేఘములు

తమ ఇష్టప్రకారము, దేవుని ఇష్టప్రకారము పని చేయుచున్నవని తెలియు చున్నది. అందుకే భగవద్గీతలో శ్రీకృష్ణుడు రాజవిద్యా రాజగుహ్యా యోగమను అధ్యాయములో 19వ శ్లోకములో...

శ్లో॥19 : తపామ్యహ మహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామిచ ।
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహ మర్జున ॥


“అర్జునా! వేడినిచ్చువాడను నేనే, వర్షమును నేను, అనగా వర్ష జలమును స్వీకరించి మరల విడుతును అని అర్థము. అలాగే మృత్యువును నేనే, అమృత్యువును నేనే, సత్తు నేనే, అసత్తు నేనే”.

ఇక్కడ కూడా ద్వంద్వములుగా ఉన్నవాడిని నేనే అన్నాడుగానీ, ఆవిరి రూపంలో నీరు పైకి వెళ్తున్నదని చెప్పలేదు. కనుక మేధావులారా! ఒక్కసారి ఆలోచించండి, అసలు దేవుడే లేడు అనేవారిని ప్రక్కకు పెట్టండి. దేవుడు అనే వాడు కనిపించనంతమాత్రమున, అతనిని లేడు అనుటకు అవకాశము లేదు. దేవుని విషయములో పెద్ద శాస్త్రవేత్తలే కాదనలేరు కనుక మీరు శాస్త్ర పరిశోధకులైతే ఒక్కసారి పై విషయాలను చదివి, వాటిని శోధించే ప్రయత్నం చేయండి. అంతేగాని ఇష్టం వచ్చినట్లు విమర్శించ వద్దు. దేవుని పాలకులైన మేఘముల కోపానికి గురికావద్దు అని చెప్తూ ముగిస్తున్నాను.

ఇప్పుడు మీరు చూడబోతున్న చిత్రాలు “శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు **“హేతువాదము-ప్రతివాదము”** అనే గ్రంథములో వర్షములు పడేందుకు ఏర్పడే మేఘములు, నీటిని తెచ్చేది ఫ్లోరిడా వద్ద బెర్ముడా ప్రాంతంలో ఉన్న అట్లాంటిక్ సముద్రములోనివే అని చెప్పిన దానికి సాక్ష్యంగా, ఈ చిత్రాలు తీసిన ప్రాంతం మేఘాలు


నీటిని తీసుకొనే ప్రాంతం ఫ్లోరిడా ప్రాంతమే అవడం (ఆశ్చర్యం) వాస్తవం కదా! "మేఘం ఒక భూతం" అనే వాక్యానికి సాక్ష్యం ఈ చిత్రములు...

**మేఘం మింగేసేలా...** (శ్రీకాకుళం, జూలై 18.2014, సాక్షి)



మనల్ని మింగేయడానికి వస్తున్నట్లు కనిపిస్తున్న ఈ మేఘం ఫోటో ఏదో సైన్స్‌ఫిక్షన్ సినిమాలోని సీన్‌లా కనిపిస్తోంది కదూ... ఎగిరే పళ్లెం (యూఎఫ్‌వో) తరహాలో కనిపిస్తున్న ఈ తుఫాను మేఘం టోర్నడోలు, తుఫానులు, ఆకస్మిక వరదలు వచ్చినప్పుడు ఏర్పడతాయి. ముఖ్యంగా బ్రెజిల్, అర్జెంటీనా, అమెరికాలో ఇలాంటి తుఫాను మేఘాలు కనిపిస్తాయి. జనాన్ని భయపెట్టేలా కనిపిస్తున్న ఈ మేఘాల ఫోటోలు తీయడంలో కాలిఫోర్నియాకు చెందిన జోడి మిల్లర్ దిట్ట. ఈ చిత్రాన్ని ఆమె అమెరికాలోని రాస్‌వెల్ ప్రాంతంలో గత నెలలో తీశారు. తుపానులు వచ్చే సమయంలో ఫోటోల కోసం ఇలాంటి మేఘాల వెంట పడటంమంటే, లైఫ్‌రిస్కే. కానీ... అందులో ఉండే మజాయే వేరని మిల్లర్ చెబుతున్నారు.


**మేఘం ముంచుకొచ్చేస్తోంది...** (సాక్షి - 04-08-2014)



మీరెప్పుడైనా ఇలాంటి సీన్‌ను చూశారా! చూడలేదు కదూ.. అందుకే ఇది ప్రతిష్ఠాత్మక నేషనల్ జియోగ్రాఫిక్ ట్రావెలర్ ఫోటో కాంటెస్ట్-2014 విజేతగా నిలిచింది. ఇటీవల విజేతల వివరాలను ప్రకటించారు. అమెరికాలో టోర్నడోలు వచ్చినప్పుడు ఇలాంటి మేఘాలు ఏర్పడతాయి. దీన్ని గత సంవత్సరము మే 28న అమెరికాలోని జ్యులెస్‌బర్గ్ వద్ద, "మార్కో కొరోసెక్" అనే ఫోటోగ్రాఫర్ తీశారు. ఈ అవార్డు కోసము మొత్తము 18వేల ఫోటోలు ఎంట్రీలుగా రాగా... ఈ ఫోటో అవార్డును ఎగరేసుకు పోయింది. (నార్తు కొలరెడో ప్రాంతంలో జ్యూలన్‌బర్గ్ సిటీ.)

**కొన్ని రకాల మేఘాలు 80 ఏనుగుల బరువుంటాయి.**

(ఆంధ్రజ్యోతి- 21-07-2014)



**తుఫాను మేఘాలు ముసురుకుంటున్న వేళ...** (సాక్షి-16-07-2015)



సూపర్ ఫోటో కదూ... దీన్ని ఆస్ట్రేలియాకు చెందిన ఫోటోగ్రాపర్ జూలీఫ్లెచర్ తీశారు. తుఫాను మేఘాలు ముసురుకుంటున్న వేళ..., ఆకాశములో పాలపుంత కనువిందు చేస్తున్న నిమిషాన..., ఒకేసారి ధడేలంటూ ఉరుము ఉరిమిన క్షణాన..., క్లిక్‌మనిపించిన ఫోటో ఇది. దీన్ని తీయడానికి ఫ్లెచర్ దాదాపు రెండు గంటలపాటు వేచి చూశారట. దక్షిణ ఆస్ట్రేలియాలోని ఎయిర్ సరస్సువద్ద తీసినదీ చిత్రం. ఈ ఫోటో ప్రతిష్టాత్మక ఇన్‌సైట్ ఆస్ట్రానమీ ఫోటోగ్రాఫర్ ఆఫ్ ద ఇయర్-2015 తుది జాబితాకు ఎంపికైంది. ఈ పోటీ విజేతను సెప్టెంబర్ 17న ప్రకటిస్తారు.

**తుఫాను మేఘాలు ...** (సాక్షి-07-11-2015)

ఏమరుపాటుగా చూస్తే... ఈ నగరాన్ని ఏదో పెద్ద కెరటం ముంచేయడానికి వస్తున్నట్లు కనిపిస్తోంది కదూ., అయితే, ఇవి తుఫాను మేఘాలు. శుక్రవారం ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంపై ఇలా కెరటాల మాదిరిగా ఏర్పడ్డాయి. ఆ సమయంలో క్లిక్‌మనిపించినదే ఈ చిత్రం.



**సుడి తిరిగింది...** (సాక్షి-06-08-2015)




ఫోటో అదిరింది కదూ.., అమెరికాలో కొలరాడోలో తీశారీ చిత్రాన్ని.. టోర్నడోలను చిత్రీకరించడములో స్పెషలిస్టైన బ్రయాన్ మోర్గాంటి జూన్ 4న ఈ ఫోటోను తీశారు. అమెరికాలో మే, జూన్ నెలల్లో సుడి గాలితో వచ్చే తుఫానుల సంఖ్య ఎక్కువ. దీంతో గిరగిరా తిరుగుతూ

అల్లకల్లోలం సృష్టించే ఈ టోర్నడోలను చిత్రీకరించడానికి జూన్ 4న తాను బయల్దేరానని.., ఏదో ఒకట్రెండు సుడిగాలుల చిత్రాలను తీస్తానని అనుకున్నానని.., కానీ ఆ రోజు మొత్తము 14 వేర్వేరు ట్విస్టర్ల చిత్రాలను తీశానని బ్రయాన్ చెప్పారు. 19 ఏళ్ళ తన కెరీర్‌లో ఇది మరుపురాని రోజని అన్నారు. వాటిల్లో తన ఫేవరెట్ పై చిత్రమేనట.

**దూసుకొస్తున్న టోర్నడో...** (సాక్షి-21-10-2015)




ఇటలీలోని జెనోయా నగరం వైపు దూసుకొస్తున్న టోర్నడో (సుడిగాలితో కూడిన తుఫాను) చిత్రమిది. ఈ అద్భుతమైన చిత్రాన్ని రష్యాకు చెందిన డ్రాకోవ్ తీశారు. హాలీడేటూర్ కోసం జెనోయాకు వచ్చిన డ్రాకోవ్ కుటుంబం తిరిగి తమ దేశానికి వెళ్లేందుకు బ్యాగులు సర్దు కుంటుండగా, ఈ దృశ్యం కంటపడిందట. వెంటనే డ్రాకోవ్ తన వద్దనున్న కెమెరా తీసుకుని సముద్రంపై నుంచి నగరంవైపు వేగంగా వస్తున్న ఈ వాటర్ టోర్నడో తాలూకు చిత్రాలను తీశారు. జీవితంలో ఇలాంటి దృశ్యాన్ని ఎప్పుడూ చూడలేదని.. అలాంటిది ఆ ఫోటోలను తీయడం అనేది తన అదృష్టమని డ్రాకోవ్ చెప్పారు.

**ఉత్పాతం.. ఉఫ్..** (ఆంధ్రజ్యోతి 07-06-2015)



ఉత్పాతం ముంచుకోచ్చేస్తోంది. సునామీ తరముకొచ్చేస్తోంది. ఈ ఫోటోను చూడగానే కలిగే భావన అదే. అయితే.. ఈ ఉత్పాతాన్ని సైతం మనము ఉఫ్మని ఊదేయొచ్చు. ఎందుకంటే.. అది సునామీ కాదు. కేవలం పొగమంచు! అమెరికా న్యూజెర్సీతీరంలో ఇటీవల చోటుచేసుకున్న విచిత్రం. వేడి, చల్లని గాలుల కలయిక వల్ల ఇలా భారీఎత్తున పొగమంచులా ఏర్పడింది. చూడ్డానికి సునామీని తలపిస్తూ...అందరినీ ఆందోళనకు గురి చేసింది.

**మబ్బే మసకేసిందిలే..!** (సాక్షి 21-02-2015)



ఇదేమీ వర్షాకాలం కాదు.. అలా అని వర్ష రుతువు సమీపిస్తున్న తరుణమూ కాదు. సాయంత్రం ఏడు గంటలైనా చీకట్లను దరి చేరనీయని వేసవి సమీపిస్తున్న సమయం.., ఇటువంటి కాలంలో కారుమబ్బులు కమ్ముకుంటాయని..పట్టపగలే చీకట్లు అలుముకుంటాయని ఎవరైనా ఊహిస్తారా!.., ఊహించని వాటిని కళ్ళముందు సాక్ష్యాత్కరింపజేయడమే ప్రకృతి వైశిష్ట్యం. శుక్రవారం పాతపట్నంలో అదే ఆవిష్కృతమైంది. అంతవరకు ఎండ వేడిమితో చుర్రుమనిపించిన సూరీడు సాయంత్రం నాలుగ్గంటల సమయంలో హఠాత్తుగా మొహం చాటేశాడు. ఆకాశం మబ్బులతో మసకేసింది. కొద్దిసేపటికే కారుమబ్బులుగా మారి చీకట్లు అలుముకున్నాయి. ఎండాకాలంలో ఇదేం విడ్డూరం బాబూ అని ప్రజలు విస్తుబోయారు.

**ట్యూబ్ ఆకారములో మేఘాలు...** (సాక్షి 21-08-2015)



మేఘాలు ఎలాంటి ఆకారంలో ఉంటాయో మనకు తెలిసిందే. కానీ వీటిని చూడండి. ఎవరో చేసినట్టుగా ట్యూబ్ ఆకారంలో ఎలా ఉన్నాయో! భూమికి కేవలం 100 నుంచి 200 మీటర్ల ఎత్తులో ఉండే ఈ


మేఘాలు ఒక్కోసారి ఏకంగా వెయ్యికిలోమీటర్ల పొడవున విస్తరిస్తాయట. కేవలం ఉత్తర ఆస్ట్రేలియాలో మాత్రమే ఇలాంటివి కనిపిస్తాయి.. అవి కూడా చాలా అరుదుగా!

"తపామ్యహం అహంవర్షం" అనే శ్లోకార్థం "పైన మేఘముల రూపంలో క్రింది పేజీలో సూర్యుని రూపంలో రెండూ ఒకటి కాకుండా వేరుగా ఉండటం గమనించండి...

**135 ఏళ్ళలో ఇదే అత్యంత వేడి మార్చి...!** (ఆంధ్రజ్యోతి 20-04-2015)

- 13.6 డిగ్రీలు పెరిగిన సగటు ఉష్ణోగ్రత
- 1880-2015 మధ్య ఇదే రికార్డు
- 20వ శతాబ్దం కన్నా 0.85 డిగ్రీలు అధికం
- కరిగిపోతున్న ఆర్కిటిక్ మంచు.,
- ఎల్‌నినో ప్రభావం అంటున్న నిపుణులు

భూమ్మీద వేడి పెరిగిపోతుంది. పాత చరిత్రపుటలను చెరిపేసి సరిక్రొత్తగా వేడి పుట్టిస్తోంది! ధ్రువ ప్రాంతాల్లోని మంచు కరిగి సముద్ర మట్టాలను పెంచుతోంది, అత్యంత వేడి మార్చిలోకెల్లా ఈ ఏడాది మార్చి వాతావరణ 'రికార్డు'ల్లో కెక్కేసింది. 1880 నుంచి భద్రపరుస్తున్న రికార్డులను



తిరగరాసింది. ఈ ఏడాది తొలి మూడు నెలలు మామూలుగానే ఉన్నా.., మార్చిలో మాత్రము అది కొండెక్కి కూర్చుందని నేషనల్ ఓషియానిక్ అట్మాస్ఫెరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఓఏఏ) హెచ్చరించింది. ప్రపంచ వాప్తంగా భూమి, సముద్ర ఉపరితలాల మీద నమోదవుతున్న సగటు ఉష్ణోగ్రతల సమాచారాన్ని ఎన్ఓఏఏ విడుదల చేసింది. దానిప్రకారము మార్చి నెలలో సగటున ఉష్ణోగ్రత 13.6 డిగ్రీలు పెరిగింది. అది 20 శతాబ్దంలో నమోదైన దానితో పోలిస్తే 0.85 డిగ్రీలు అధికం. అంతకుముందు 2010 లో 0.05 డిగ్రీల మేర పెరగడమే రికార్డు. ఇప్పుడు అది తుడిచిపెట్టుకు పోయింది. శిలాజ ఇంధనాలు మండుతుండడం వల్లే గ్రీన్‌హౌస్ ఉద్గారాలు వాతావరణంలోకి వెలువడుతున్నాయని, తద్వారా ఉష్ణోగ్రతలు పెరుగుతూ ధ్రువ ప్రాంతాల్లోని మంచు కరిగిపోయి సముద్ర మట్టాలు పెరుగుచున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కాగా, ఈ ఏడాది తొలి మూడు నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 0.82 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇది కూడా 20వ శతాబ్దపు సగటుకన్నా ఎక్కువే. ఇప్పటిదాకా 2002లో 0.05 డిగ్రీలే రికార్డు ఉష్ణోగ్రతల్లో పెరుగుదలతో పాటు ఆర్కిటిక్ సముద్రం లోని మంచు కరుగుదల కూడా పెరిగి కలవర పెడుతోంది. మార్చి నాటికి 6.88 లక్షల చదరపు కిలోమీటర్ల మేర మంచు వ్యాపించి ఉంది. అది 1981-2010 మధ్య కాలంలో ఉన్న మంచు పరిమాణంతో పోలిస్తే 7.2 శాతం తక్కువ. 1979 నుంచి అత్యంత తక్కువ పరిమాణం ఇది. అయితే ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. అత్యంత వేడి సంవత్సరంగా 2014 రికార్డును 2015 కచ్చితంగా అధిగమిస్తుందని ఎన్ఓఏఏ శాస్త్రవేత్త జెస్సికా బ్లండన్ అంటున్నారు. పసిఫిక్ మహాసముద్రం, దాని చుట్టుప్రక్కల ప్రాంతాల్లోనే అసాధారణ ఉష్ణ పరిస్థితులు నెలకొన్నాయని ఆమె

చెబుతున్నారు. పశ్చిమ అమెరికాలోని ఏడు రాష్ట్రాల్లో ఈ మూడు నెలలు అత్యంత ఉష్ణ పరిస్థితులు నెలకొంటే న్యూయార్క్, వెర్మాంట్ రాష్ట్రాల్లో మాత్రము అత్యంత శీతల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఆసియా, యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాల్లో మాత్రము సాధారణంకన్నా ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. ఇప్పుడున్న ఉష్ణపరిస్థితులకు ఎల్‌నినోనే కారణమని బ్లండన్ పేర్కొంటున్నారు. మానవుడు సృష్టిస్తున్న వాతావరణ మార్పుల వల్ల ఈశాన్య పసిఫిక్‌లో నీరు వేడెక్కుతోందన్నారు. వేసవి ఆసాంతం ఎల్‌నినో కొనసాగే పరిస్థితులు 50-60 శాతం ఉన్నట్లు ఎన్‌ఓఏఏ పేర్కొన్నట్లు ఆమె గుర్తుచేశారు. ఎల్‌నినోకు తోడు పసిఫిక్ డెకేడల్ ఆసియిలేషన్ (పీడీవో-పసిఫిక్ సముద్ర ఉష్ణోగ్రతల్లో మార్పులు) వల్ల ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని కొందరు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఎల్‌నినో బలహీనంగానే ఉన్నా వేసవి పూర్తయ్యే నాటికి అది బలంగా తయారయ్యే సూచనలున్నాయని హెచ్చరిస్తున్నారు.

## 6. పునర్జన్మలు వాస్తవమా?

పునర్జన్మలు ఉన్నాయి అనేందుకు పెద్ద శాస్త్రాధారము భగవద్గీత. భగవద్గీత సామాన్యమైన శాస్త్రము కాదు, అసామాన్యశాస్త్రము. దీనినే ఆంగ్లంలో సూపర్ సైన్స్ అంటాము. మనం మన ప్రకృతిలో పాఠాలుగా నేర్చుకునేది అంతా సామాన్య శాస్త్రమే, అంటే ఆంగ్లంలో దీనిని (జనరల్ సైన్స్) అంటారు. కనుకనే ఎవరైనా ఒక పని చేయటానికైనా భయపడినా, చేయకపోయినా, ఇదేమైనా బ్రహ్మవిద్యా! అని మనం సులువుగా అనేసినా, నిజంగానే బ్రహ్మ విద్య అర్థమవటం చాలా కష్టమని చెప్పవచ్చును. అయితే

ఈ విధంగా అనే వారిలో కొందరికి అసలు బ్రహ్మవిద్య అంటే ఏమిటో తెలియదు. కనుక మనకు "శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్లు వారు'' 'బ్రహ్మవిద్య' అనే పదంలో బ్రహ్మ అనగా 'గొప్పది' అని తెలియజేశాడు. బ్రహ్మ అంటే మూడు తలకాయల బ్రహ్మ అని అనుకోవద్దండి. కనుక బ్రహ్మవిద్య అంటే భగవద్గీతయే. ఎందుకంటే, భగవద్గీత ప్రతీ అధ్యాయం, ప్రారంభం మరియు చివరిలో **"బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే"** అని ఉంటుంది. మరే గ్రంథానికీ ఆ విధంగా ఉండదనే నా ఉద్దేశ్యం. కనుక నేను అనుకునేది ఏమంటే! పునర్జన్మలు ఉన్నాయి అని మిగతా ఎంతోమంది ఒప్పుకున్నారు. ఆ విధంగా అంగీకరించిన వారికి పెద్ద ఆధారం భగవద్గీతయే.

ఈ పునర్జన్మలు శాస్త్రబద్ధంగా ఉన్నాయి అని శ్రీ స్వామివారు 2011 సంవత్సరంలో **"పునర్జన్మరహస్యము"** అనే గ్రంథములో చాలా వివరించారు. ఆ విధంగా శ్రీస్వామివారు చెప్పిన సందర్భములో ఎన్నో ప్రపంచ సంబంధ సంఘటనలను ఆధారంగా వివరించటం జరిగింది. స్వామివారు వివరించిన విషయాలను వారి మాటలలోనే మనం తెలుసుకుంటే ఈ విధంగా ఉన్నాయి. "తన జన్మ ఎలా జరిగిందో తెలియనివాడు, పునర్జన్మ విషయమును గూర్చి చెప్పాలంటే కష్టము. మొదటి జన్మ వివరము తెలిసినపుడు తర్వాత పునర్జన్మ విషయమును తెలియవచ్చును. మనిషి ఒకమారు మరణిస్తే, మరొకమారు జన్మించుటకు అవకాశము కలదు. అందువలన మొదట మరణమూ తరువాత మళ్ళీ జననము ఉండును. మొదట మరణము పొందిన తరువాత తిరిగి పుట్టడము జరుగుచుండును. ఈ విధానము ఒక్క హిందూమతములో తప్ప ఇస్లామ్‌లోగానీ, క్రైస్తవములోగానీ మళ్ళీ పుట్టడము లేదని, ఒక్కమారు జన్మించి, ఒక్కమారు

చనిపోవుదురని చెప్పుచుండుట చూచాము. ఆ రెండు మతాల మూల గ్రంథాలలో కూడా మనిషి చనిపోయిన తర్వాత తిరిగి జన్మిస్తాడని, ఆ మత ప్రవక్తలు చెప్పియుండగా, ఆ విషయం వారికి అర్థము కాకపోవటం వలన, మనిషికి పునర్జన్మ లేదు అని అంటున్నారు."

ఇంతకుముందే స్వామివారు మరణం మూడు రకములుగా ఉందని సంచలనాత్మకంగా చెప్పినప్పుడు ఆ వివరమును **"మరణ రహస్యము"** అనే గ్రంథాన్ని చదివినప్పుడు నాకు అర్థమయింది. అందులో స్వామి వారు, కాలమరణం, అకాలమరణం మరియు తాత్కాలిక మరణం అనబడు మూడు విధములలో మనిషి ఒక మరణమైనా పొందవచ్చును లేక రెండు మరణములైనా పొందవచ్చును లేక మూడు మరణములైనా పొందవచ్చును. వివరముగా చెప్తే ఒక మనిషి అకాల మరణము పొంది, తరువాత కొంత కాలమునకు కాల మరణము పొంది రెండవ జన్మకు పోవుచున్నాడు. అదే విధముగా ఒక మనిషి తాత్కాలిక మరణము పొంది, చివరకు కాలమరణమును పొందగలిగి పునర్జన్మకు పోవుచున్నాడు. దీనినిబట్టి మనిషి అకాల మరణం పొందినా, తాత్కాలిక మరణం పొందినా చివరకు కాల మరణం పొందవలసిందేనని తెలియుచున్నది. మనిషి ముందు రెండు మరణములను పొందకుండా ఒకేమారు చివరిదైన కాలమరణం పొంద వచ్చును. మరుజన్మ (పునర్జన్మ) రావాలి అంటే కాలమరణం తప్పక రావాలి. కాలమరణమే మనిషికి అసలైన మరణము.

పునర్జన్మ రావాలంటే ముందు మరణం పొంది తీరాలి. ముందు మరణించకుండా పుట్టువాడు ఎవడూ ఉండడు. సృష్టి జరిగినపుడు దేవుడే స్వయముగా జీవరాసులను సృష్టించినపుడు మాత్రము అందరి జన్మలు,

మరణము లేకుండా జన్మతోనే మొదలగుచున్నవి. తరువాత పుట్టినవాడు చనిపోక తప్పదు. చనిపోయినవాడు తరువాత పుట్టక తప్పదు. దీనినిబట్టి సృష్టి తరువాత భగవద్గీతలో సాంఖ్య యోగము 27వ శ్లోకమున చెప్పినట్లు "జాతస్యహి ధ్రువో మృత్యుఃధృవం జన్మ మృతస్యచ" 'పుట్టినవాడు చావక తప్పదు. చచ్చినవాడు పుట్టక తప్పదు' అని కలదు. గీతలో భగవంతుడు మొదట చెప్పిన పదము "జాతస్య" అనుటలో మొదట పుట్టినవాడు అని అర్థమగుచున్నది. పునర్జన్మ పొందిన ప్రతి మనిషికీ గతజన్మ విషయము తెలియదు. గతజన్మలో జీవించి తర్వాత పునర్జన్మ పొందినప్పటికీ, గత జన్మలో ఎన్నో కష్టములు అనుభవించినప్పటికీ, వెనుకటి జన్మ ఎవరికీ జ్ఞాపకముండదు. అలా జ్ఞాపకము లేకుండా పోవుటకు కారణము. వెనుకటి జన్మలోనున్న మనస్సు పునర్జన్మలో లేదు. గత జన్మలోని శరీరముగానీ, శరీర భాగములుగానీ ఏవీ ఈ జన్మలో ఉండవు. జీవుడు మరణించి క్రొత్త జన్మ పొందినప్పుడు, ఆత్మ సంబంధమైన భాగములు మాత్రము జీవుని వెంట ఉండగా, ప్రకృతి సంబంధమైన భాగములన్నీ నశించుచున్నవి. పునర్జన్మలో జీవునివెంట ఆత్మ, పరమాత్మలు రెండూ ఉన్నవి. కానీ ప్రకృతి సంబంధమైన 24 భాగముల శరీరము పూర్తి నశించిపోవుచున్నవి. అందులో జ్ఞాపకము అను పనిని చేయు మనస్సు కూడా లేకుండా నశించి పోవుచున్నది.

ఒక మనిషి ప్రస్తుత కాలములో ఉన్నది పునర్జన్మయినా, గతములో ఇటువంటి పునర్జన్మలు మనిషికి ఎన్ని కలిగాయి? అని ప్రశ్నించుకొని చూస్తే సృష్టి మొదలైనప్పటినుండి ఎన్నో జన్మలు కలిగాయి. కాని ఖచ్చితముగా ఇన్ని జరిగాయి అని చెప్పుటకు వీలులేదు. సృష్టి ఆదినుండే జన్మలు ఉండినప్పటికీ గతజన్మ జ్ఞాపకాలు మనిషికి లేనందువలన ఎన్నిమార్లు

జన్మించినదీ చెప్పలేము. అందులో భగవద్గీతలో జ్ఞానయోగమునందు ఐదవ శ్లోకములో "బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జునా, తాన్యహం వేద సర్వాణి నత్వం వేత్థ పరంతప' అని భగవంతుడు అన్నాడు. దీని భావమేమనగా "అర్జునా! ఇంతవరకు నాకు ఎన్నియో జన్మలు కలిగాయి, అట్లే నీకు కూడా ఎన్నో జన్మలు కలిగాయి. అయితే వానిని వరుసగా నేను తెలిసియున్నాను. కానీ నీవు నీ గత జన్మములను ఏమాత్రము చెప్పలేవు." అని స్వయముగా భగవాన్ శ్రీకృష్ణుడు చెప్పాడు. ఆనాడు అర్జునునికే తెలియవని చెప్పినట్లు పునర్జన్మలు ఇపుడు మనకు కూడా తెలియవు. మనము సృష్ఠి మొదలైనప్పటినుండి ఈ భూమిమీదనే చస్తూ పుట్టుచున్నాము. ఇప్పటికీ ఎన్నో జన్మలు మారిపోయాయి. అయితే నాకుగానీ, నీకుగానీ, మరెవ్వరికైనా గానీ వెనుకటి జన్మ జ్ఞాపకాలు లేవు, ఉండుటకు అవకాశమే లేదు. ఇప్పుడు ఒక ప్రశ్నవచ్చును, "కృష్ణుడు మనిషేకదా! అర్జునునికి పనిచేయని మనస్సు కృష్ణునికి ఎట్లు పని చేసింది" అని కొందరు అడుగవచ్చును. దానికి జవాబు మనస్సు చేసే పని రెండు రకాలుగా ఉంది. ఒకటి జ్ఞానేంద్రియాలు అందించే సమాచారాన్ని బుద్ధికి అందించటం ఒక పనికాగా, విషయములను మననము చేస్తూ గత సంఘటనలు అదే జీవితంలో జరిగిన వాటిని క్షణక్షణము గుర్తుకు తేవటం రెండవ పని. మొత్తముగా మనస్సు బాహ్యరంగానికి, అంతరంగమునకు మధ్యవర్తిగా ఉండటమేకాక, మనస్సు విషయ జ్ఞాపకాల పెట్టెగా ఉన్నది. అదే విధముగా శరీరములో శరీరమంతా వ్యాపించిన ఆత్మ కూడా రెండు పనులను, అరుదుగా మూడోపనిని కూడా చేయుచున్నది.

ఆత్మ అనునది శరీరమును ఆవహించి ఉంటుంది. శరీరములో జీవుడు నివసిస్తూ ఉంటాడు. జీవుడు ఎచట ఉన్నాడో ఆత్మ కూడా అక్కడ

ఉండి తీరాల్సిందే. ఆత్మలేనిచోట జీవాత్మగానీ, జీవాత్మ లేనిచోట ఆత్మగానీ ఉండుటకు వీలులేదు. రక్తముండే శరీరములోగానీ, రక్తములేని శరీరము లోగానీ జీవాత్మ, ఆత్మలున్నవి. మనిషి శరీరములో ఆత్మ శరీరమంతా వ్యాపించి ఉండటమేకాక, రెండు ముఖ్యమైన పనులు చేయుచున్నది. మనిషి శరీరములో 24 ప్రకృతి భాగములను ఆత్మ కదిలించి పని చేయుటకు శక్తినిచ్చి, వాటి ద్వారా శరీర యంత్రాంగమును నడుపుచున్నది. అదే విధముగా ఆత్మకు రెండవపని కూడా కలదు. అదేమనగా! మనిషి మెలుకువలో ఉన్నప్పుడు మనస్సు బాహ్యేంద్రియముల విషయములను అంతరేంద్రియములకు తెలుపుచుండునని చెప్పుకున్నాము. మనస్సు శరీరములో బ్రహ్మనాడియందు నిద్రావస్థలో ఉండిపోవును అని కూడా చెప్పుకున్నాము. మనిషి నిద్రపోవునపుడు బాహ్యేంద్రియ విషయము లోపలికి తెలియబడదు. నిద్రలో మనస్సు ఇంద్రియములవద్ద లేదు. కనుక బయటి ఇంద్రియముల విషయ జ్ఞానము లోపలి బుద్ధికిగానీ, జీవునికి గానీ తెలియదు. అటువంటి సందర్భములలో మనస్సు చేయాల్సిన పనిని ఆత్మయే చేసి ఆ వ్యక్తిని నిద్రనుండి లేచునట్లు చేయుచున్నది. అందువలన మనస్సు లేకున్నా మనిషి మెలుకువలోకి రాగలుగుచున్నాడు. అలా చేయటం ఆత్మ యొక్క రెండవపని అగుచున్నది. ఈ విధముగా చెప్తే పాఠకులు కల్పితము చేశారని శ్రీ స్వామివారిని అనుకోవద్దండి.. అందుకే స్వామివారు దీనిని జాగ్రత్తగా గ్రహించమని చెప్పుచున్నారు.

మనిషి సజీవ శరీరములో ఎల్లకాలము జరుగునది ఆత్మయొక్క మొదటిపనికాగా, అప్పుడప్పుడు జరుగునది ఆత్మయొక్క రెండవ పనికాగా, ఎన్నో జన్మలలో ఒకమారు జరుగునది ఆత్మయొక్క మూడవ పనిగా చెప్పుకొన్నాము. జీవునికి పునర్జన్మలున్నాయని తెలియజేయు నిమిత్తము

ఆత్మ పని చేయడము మూడవ పని అగుచున్నది. ఆత్మ మూడవ పని చేయకపోతే పునర్జన్మలు ఉన్నాయని చెప్పుటకు ఆధారము లేకుండా పోతుంది. అందువలన ఉన్న సత్యమును తెలుపుటకు ఆధారము లేకుండా పోతుంది. అందువలన ఉన్న సత్యమును తెలుపుటకు "ధృవం జన్మ మృతస్యచ" అను శాస్త్రవచనము నిరూపణగా తెలియుటకు ఆత్మ తన శరీరములో మూడవ పనిని చేసి చూపించినది. శ్రీకృష్ణుని శరీరములోని ఆత్మ తన మూడవ పనిని కూడా చేయడము వలన కృష్ణునికి తన గత జన్మ విషయములన్నియూ తెలిసిపోయినవి. అందువలన కృష్ణుడు వెనుకటి జన్మలన్నీ నాకు తెలుసు అన్నాడు. ఒక మనిషి శరీరములో ఆత్మ ఎల్లప్పుడూ పని చేస్తూ ఉండుట వలన, మనిషి జీవితములోని ప్రతీ చిన్న విషయముతో సహా అన్ని విషయములు ఆత్మకు తెలుసు. అలా అన్ని విషయములు తెలిసిన ఆత్మ, తనకు తెలిసిన వెనుకటి జన్మ విషయములను మనిషి జీవితములో తానే స్వయముగా జ్ఞప్తికి వచ్చునట్లు తెలియజేయుచున్నది. అలా వెనుక జన్మ విషయములను మనిషి జీవితములో తానే స్వయముగా జ్ఞప్తికి వచ్చినట్లు, ఎప్పుడో ఒకప్పుడు, ఎవనికో ఒకనికి ఆత్మ తెలియ జేయుటయే ఆత్మ యొక్క మూడవ పని.

ఈ విధముగా జరిగిన సంఘటనలను శ్రీ స్వామివారు **"పునర్జన్మ రహస్యం"** అనే గ్రంథములో వివరణాత్మకంగా విశధీకరించారు. పాఠకులు చదువగలరు. ముఖ్యముగా 'కల్పనాచావ్లా' గారు ఉపాసన అనే పేరుతో పుట్టడంలాంటివి అందులో ఆధ్యాత్మిక మరియు సైన్స్‌తో సంబంధపరచి వివరించారు. పునర్జన్మలు లేవని వాదిస్తున్న ముస్లీమ్ మరియు క్రైస్తవ సోదరులలో ముస్లీమ్ మతములో కూడా పునర్జన్మలున్నాయి అని స్వామివారు చెప్పారు. లెబనాన్ దేశములో హాసన్-సుజన్నేగానెమ్ వారి పునర్జన్మలు

ప్రపంచ విదితమే! వీటిని గొప్ప శాస్త్రవేత్త అయిన 'ఇయాన్ స్టీవన్‌సన్' అనునతడు ఇటు సైన్సునూ, అటు విశ్వాసమును అనుసంధానిస్తూ పరిశోధనలు చేసి చివరకు పునర్జన్మలు అనునది విజ్ఞానపరమైన ఒక సిద్ధాంతమని చెప్పాడు. వారు ఎన్నో పరిశోధనలు చేసి 1993లో పునర్జన్మలు సత్యమని చెప్పారు. అయితే శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారు ఏ పరిశోధన చేయకుండానే, జ్ఞాన పరిశోధన మాత్రమే చేసి, 1980వ సంవత్సరంలోనే, **"జనన మరణ సిద్ధాంతము"** ను బహిర్గతము చేశారు. తర్వాత ఆ సిద్ధాంతమునకు అనుసంధానముగా **"మరణ రహస్యం"** తరువాత **"పునర్జన్మ రహస్యం"** అను రహస్యాన్ని బహిర్గతం చేశారు. అలాగే భారతదేశములో "విక్రమరాజ్‌సింగ్ చౌహాన్" అనే ఫోరెన్సిక్ సైంటిస్ట్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఝాన్సీలోనున్న బుందేల్‌ఖండ్ యూనివర్శిటీ యందు జరిగిన "నేషనల్ కాన్ఫరెన్స్ సైంటిస్ట్స్ ఇన్ ఇండియా" మీటింగ్‌కు హాజరై తాను పునర్జన్మలను బలపరుస్తున్నట్లు చెప్పడమే కాకుండా, పునర్జన్మ జ్ఞాపకాల వివరాలను తెలియజేసే "కేస్‌స్టడీని" ఆ సమావేశములో సమర్పించారు. అదే విధముగా ప్రొఫెసర్ హెచ్.ఎన్. బెనర్జీ భారతదేశపు తొలి పారా సైకాలజిస్ట్, స్వయముగా పరిశోధించి ఒక బాలిక యొక్క పునర్జన్మ విషయాలను ఆమె చెప్పిన దానిని ప్రపంచమునకు తెలియజేశాడు. వీటి వివరముల కొరకు స్వామివారు వ్రాసిన **"పునర్జన్మ రహస్యం"** అనే గ్రంథాన్ని చదువగలరు.

ఆత్మ బయట వ్యక్తులతోగానీ, బయటి ప్రదేశములతోగానీ గత జన్మలలో ఉండిన సంబంధమును తెలియజేసినప్పుడే మనిషికి పునర్జన్మ ఉన్నదని అర్థమగుచున్నది. ఒకవేళ ఆత్మ తన మూడవ పనిలో గత జన్మ వ్యక్తులతోనూ, ప్రదేశములతోనూ గల సంబంధమును తెలియజేయకుండా

గతజన్మలోని కేవలం శరీర అంతర్గతములోని విద్యలుగానీ, అలవాట్లుగానీ, పాండిత్యమునుగానీ, భాషలనుగానీ, మేధాశక్తినిగానీ తెలియజేసినప్పుడు అటువంటి విషయాలతో పునర్జన్మలు ఉన్నాయని ఎవరైనా నమ్మాల్సిందే! ఇప్పుడు మీరు ప్రక్క పేజీలోని ఫోటోలు మరియు సమాచారమును చూస్తే, చిన్న పిల్లలు, అతి తక్కువ వయస్సులో ఆ వయస్సులో చూపించలేని ప్రతిభను చూపించడం ఒకరకంగా వింతే అయినా, వారు పునర్జన్మ పొందినా, గత జన్మలో ఉన్న వారి ప్రతిభ వారిలో ఉండే ఆత్మకు తెలుసు. కనుక ఈ జన్మలో కనిపించునట్లు చేసి, తరువాత వారి ఆత్మ అనుకుంటే ఇంకా ఆ ప్రతిభ వెళ్ళగలదు లేకపోతే కొంత వయస్సు వచ్చిన తరువాత ఆ ప్రతిభ ఆగిపోవచ్చు. మీరు చూసిన ఫోటోలలో ఉన్న బాలలు గతజన్మలో వారు ఆయా రంగాల్లో ఆయా ప్రతిభలు లేనివారైతే, ఒక్కసారిగా అంత ప్రతిభ ఎట్లా వచ్చిందో పునర్జన్మలు లేవు అనేవారు చెప్పగలరా? ఆ ప్రతిభ మరల కొంత వయస్సు పెరిగే సరికి ఎందుకు తగ్గుతున్నదో చెప్పగలరా? మీకు సూక్ష్మమైన ఆత్మ గురించి తెలియదు కనుక దానిని గురించి మీకు తెలియదు. భగవద్గీతలో నీకు స్మృతిని (జ్ఞాపకాన్ని), ఊహను, జ్ఞానాన్ని ఇచ్చేది నేనే అని కృష్ణుడు అన్న విషయాన్ని మరువకూడదు. పునర్జన్మలు ఉన్నాయి అనేందుకు సాక్ష్యంగా క్రింది సమాచారాన్ని చూడండి.

## పిన్న వయసు ప్రజ్ఞాశాలి ఆర్ణవ్ :-

ఆర్ణవ్ ధ్యానం యునైటెడ్ స్టేట్స్‌లో నివసిస్తున్న ఒక తెలుగు కుర్రాడు. అధిక తెలివి కలిగిన వారికి ప్రవేశం లభించే ప్రతిష్ఠాత్మకమైన సంస్థ 'మెన్సాక్లబ్'లో ఈ బుడతడికి ప్రవేశం లభించింది. ఈ సంస్థలో ప్రవేశం లభించినప్పుడు అతని వయస్సు కేవలము 3 సంవత్సరాల 2 నెలలు



మాత్రమే 'మెన్సాక్లబ్'లో చేరిన వారిలో భారత దేశానికి చెందిన చిన్న వయసు కుర్రాడు ఆర్ణవ్ ఒక్కడే కావడము విశేషం.

18 నెలల వయస్సులోనే ఆర్ణవ్ ఇంగ్లీషు ఆల్ఫాబెట్స్‌ని సరిగ్గా పలకడమే కాకుండా ఫోనిక్స్ శబ్దాలను కూడా ఉచ్ఛరించ గలిగాడు. రెండున్నర సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు అతను పూర్తి వాక్యాలను చదువగలిగాడు. పెన్సిల్‌వేనియాలోని పిట్స్ బర్గ్‌లో నివసించే ఆర్ణవ్ తల్లితండ్రులు అనిల్, నవ్యలు కుమారుడి ఐక్యూని టెస్ట్ చేయించారు. అప్పుడతని వయస్సు 2 సంవత్సరాల 10 నెలలు. అతని ఐక్యూ స్థాయి 132 అని తేలింది.

అతని వయసు పిల్లలు ఎబిసిడిలు నేర్చుకునే సమయంలో ఆర్ణవ్ సౌరకుటుంబంలోని గ్రహాల పేర్లు చెప్పగలుగుతున్నాడు. అతనిలో ఉన్న ఈ విశిష్టమైన ప్రజ్ఞ వల్ల అతని సహజమైన పెరుగుదలకు, బాల్యానికి అంతరాయం కలుగకుండా తల్లితండ్రులు జాగ్రత్త వహిస్తున్నారు.

## మూడేళ్లకే ప్రపంచ రికార్డు :-

*(ఆంధ్రజ్యోతి-17-01-2015)*



న్యూయార్క్ :- జనవరి 18 ఈ ఫోటోలోని బుడతడి పేరు విహాన్ చామల, మన తెలుగోడే. వయస్సు

మూడేళ్ళు. ఉండేది అమెరికా దేశమందు న్యూయార్క్‌లో, ప్రపంచములోని 202 దేశాలు, వాటి రాజధానులను ఇట్టే గుర్తుపట్టగలడు. ఓ ఫోటోలో గల విహాన్ మొత్తము 196 దేశాల పేర్లు, వాటి రాజధానుల వివరాలను ఒక్క తప్పు లేకుండా కేవలం నాలుగున్నర నిమిషాల్లో చెప్పి ఔరా! అనిపించాడు. ప్రపంచ రికార్డు సాధించాడు.

**ఒక్క నిమిషం... 110 జెండాలు :-** *(ఆంధ్రజ్యోతి - 07-10-2014)*




రెండు, మూడేళ్ళ పిల్లలు ముద్దు ముద్దుగా మాట్లాడుతుంటే తెగ సంతోష పడుతుంటాం..., స్కూళ్లో టీచర్ చెప్పినవి ఆ చిన్నారులు గుర్తు చేసుకుంటూ..., ఇంట్లో అందరికీ చెప్తుంటే అందరము మురిసి పోతుంటాం... చిన్నోడికి ఎన్ని తెలివితేటలో అని పొంగిపోతుంటాం..., మరి ఐదేళ్ళ చిన్నోడు ధీరజ్ ఏకంగా 110 దేశాల జండాలను ఒకే ఒక నిమిషంలో గుర్తుపట్టాడు. అందుకే మరి గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి కూడా ఎక్కేశాడు. ఆ చిన్నారి గురించి మీకోసం... ధీరజ్ రికార్డులు కొత్తేం కాదు.. ధీరజ్ రెండు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడే 2 నిమిషాల 19 సెకన్లలో వివిధ దేశాలకు చెందిన 215 జాతీయ పతాకాలను గుర్తుపట్టి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును సొంతం చేసుకున్నాడు. అతి చిన్న వయస్సులోనే ఈ ఘనత సాధించిన కుర్రాడు కూడా ధీరజే కావడం విశేషం. మూడున్నరేళ్ల

వయస్సులో 83 మంది శాస్త్రవేత్తల పేర్లను, వారు కనిపెట్టిన ఆవిష్కరణలను కేవలం ఒక నిమిషంలోనే ఎలాంటి తడబాటు లేకుండా చెప్పేస్తాడు. అంతేకాదు వరల్డ్ మ్యాప్ పజిల్‌ను మూడు నిమిషాల 20 సెకన్లలో పూర్తి చేశాడు. మరి ఇన్ని రికార్డుల్ని ఇంత చిన్నవయస్సులో నెలకొల్పినందుకు, వరల్డ్ రికార్డ్ యూనివర్శిటీ ముచ్చటపడి ఈ చిన్నోడికి గౌరవ డాక్టరేట్‌ను అందజేసింది. తెలుగు దంపతులైన కళ్యాణ్, వీణల కుమారుడైన ఈ చిన్నోడు చెన్నైలోని పద్మశేషాద్రి స్కూల్‌లో యూకేజీ చదువుతున్నాడు.

**ఈసీఈఓ ప్రసంగం రేపు!** *(సాక్షి - 13-11-2014)*

- **సైబర్ భద్రతపై నేటి నుంచి ఢిల్లీలో సదస్సు**

దిల్లీ : ఆ అబ్బాయి వయసు ఎనిమిదేళ్లు... అయితేనేం ఓ కంపెనీ సీఈఓ. అంతేకాదు సైబర్ భద్రతపై అనర్గళంగా మాట్లాడగల అతనిలో గలదు. భారత సంతతికి చెందిన రూబెన్ పాల్ సైబర్ భద్రత సదస్సులో అతడు ప్రసంగించనున్నాడు. నేటి నుంచి ప్రారంభమయ్యే ఈ సదస్సులో విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి వి.కె.సింగ్ సైతం ఉపన్యాస మివ్వనుండడం విశేషం.



సైబర్ భద్రత నైపుణ్యాలతో ప్రస్తుత తరాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై 14న (రేపు) 'హూస్టన్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్'లో అమెరికాకు చెందిన ఎనిమిదేళ్ళ రూబెన్‌పాల్ ఉపన్యాసమివ్వనున్నారని ఆ సదస్సు నిర్వాహకులు బుధవారమిక్కడ వెల్లడించారు. 'ఒకటిన్నరేళ్ళ క్రిందట నేను కంప్యూటర్ లాంగ్వేజీలను నేర్చుకోవడం మొదలుపెట్టా.. ఇపుడు నా

సొంత ప్రాజెక్టులను నేనే రూపొందిచుకుంటున్నా'నని రూబెన్ పీటీఐకి తెలిపారు.

ఈ బుడతడు సి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌పై తన తండ్రి మనోపాల్ వద్ద శిక్షణ పొందారు. ఇపుడు యాపిల్ ఐఓఎస్ ప్లాట్‌ఫాం కోసం స్విఫ్ట్ ప్రోగ్రామింగ్‌ను నేర్చుకుంటున్నారు. ఒడిశాలో పుట్టి పెరిగిన మనోపాల్ 2000లో అమెరికాకు వెళ్ళి స్థిరపడ్డారు.

ఆగష్టులో తన సొంత గేమింగ్ కంపెనీ "ప్రుడెంట్ గేమ్స్'ను ప్రారంభించిన రూబెన్ ఆ కంపెనీ సీఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మనోపాల్ ఆ కంపెనీలో భాగస్వామి. కాగా, సైబర్ భద్రతపై రూబెన్ ప్రసంగం ఇవ్వడం ఇది నాలుగోసారి కావటం విశేషం. పిల్లలకు సైబర్ భద్రతపై అవగాహన ఇవ్వడానికి, వైట్ పేజ్ హ్యాకింగ్ పైనా రూబెన్ స్పృహ కల్పిస్తారని మనోపాల్ తెలిపారు. ఇదే సదస్సులో హెూంశాఖ సంయుక్త కార్యదర్శి నిర్మల్జీత్ సింగ్ కల్సి, ఢిల్లీ పోలీస్‌కు చెందిన స్పెషల్ కమీషనర్ పోలీస్ (ట్రాఫిక్) ముక్తేశ్ చందర్, నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ (సైబర్ భద్రత కార్యకలాపాలు) అలోక్ విజయంత్‌లూ ప్రసంగిస్తారు.

**లెక్కల నాని** *(సాక్షి-08-03-2014)*

- ఆరేళ్ల వయసులోనే అద్భుత ప్రతిభ
- ఉన్నత చదువులకు దత్తత తీసుకున్న ఆనందరావు

వావిలవలస (రేగడి) న్యూస్‌లైన్ : ఆరేళ్ల బాలుడు... ఎక్కాలు నేర్చుకునే వయసులో తన ప్రతిభతో లెక్కల్లో పండితులను తలపిస్తున్నాడు. క్యాలిక్యులేటర్ లేకుండా పెద్దవాళ్ళే లెక్కలు చేయలేకపోతుంటే ఏ



గుణింతమైనా తడుము కోకుండా నోటి లెక్కగా చెబుతున్నాడు. బాలుడి గణిత ప్రతిభను చూసిన వారంతా అబ్బురపడు తున్నారు. మండలంలోని వావిల వలస గ్రామానికి చెందిన పాలూరి నాని గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుచున్నాడు. తరగతి గదిలో అక్షరాలు దిద్దుకుంటున్నాడు. ఒకరోజు ప్రధానోపాధ్యాయుడు బి. అప్పలనాయుడు ఒకటోతరగతి పిల్లలను పది అంకెలు రాయమని చెబితే నాని వంద వరకు వ్రాశాడు. దీనిని గమనించిన అప్పల నాయుడు బాలుడితో మాట్లాడితే వెయ్యి అంకెలు వచ్చని చెప్పాడు. గణితానికి సంబంధించి బాలుడిని ఏ ప్రశ్న అడిగినా కలం, కాగితం ఉపయోగించకుండా నోటితోనే చెప్పడం విశేషం. ఈ విషయం ఆ నోటా ఈ నోటా పాకడంతో ఆనంద్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం నాని మేథస్సును పరీక్షించారు. విశ్రాంత సీనియర్ గణిత ఉపాధ్యాయులు కె. బసవరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పల నాయుడు, ఆనంద్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ముయిద ఆనందరావు, ఉపాధ్యాయులు పాలూరి రామకృష్ణ, అప్పలనాయుడు, గ్రంథాలయాధికారి ముళ్లపూడి విశ్వేశ్వరరావు తదితరులు నానిని పలు ప్రశ్నలు వేశారు. నాలుగుతో, రెండుతో గుణకారాలను కోటి సంఖ్య వరకు తడుము కోకుండా చెప్పాడు. 72×4, 722×4 ఎంత అని అడిగితే క్షణాల్లో చెప్పడంతో బాల మేథావిగా గుర్తించారు.

ఉన్నత చదువులు చదివిస్తా..... బాలుడి తల్లిదండ్రులు పాలూరి సూర్య నారాయణ, కామేశ్వరి వ్యవసాయ కూలీలు. బాలుడిలో అత్యున్నతమైన గణిత మేథావి ఉన్నాడని, గణితంలో ప్రత్యేక శిక్షణ ఇస్తే దేశం గర్వించే

స్థాయికి ఎదుగుతాడని విశ్రాంత గణిత ఉపాధ్యాయుడు కె.బసవరాజు అన్నారు. నాని ప్రతిభను గుర్తించిన ఆనంద్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ముయిద ఆనందరావు మాట్లాడుతూ, బాలుడిని ఉన్నత చదవు చదివించేందుకు దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రతిభావంతులైన నిరుపేదల పిల్లలు ఉంటే వారిని కూడా దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివిస్తానని చెప్పారు. నాని రోజు గ్రంథాలయానికి వచ్చి చిన్నచిన్న పుస్తకాలు చదువుతుంటాడని గ్రంథాలయాధికారి విశ్వేశ్వరరావు తెలిపారు. నాని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆశీర్వదించారు.

**పిన్న వయసు... భిన్న స్వరం...** *(సాక్షి 23-11-2014)*

అదితీ అయ్యర్ 2004 ఆగస్టు 5న ఢిల్లీలో పుట్టింది. పువ్వు పుట్టగానే పరిమళిస్తున్నట్టు 18 నెలల పాపగా ఉన్నప్పుడే అదితి రాగాలు ఆలపించడం మొదలు పెట్టింది. నాలుగేళ్ళ వయసులోనే సెలిన్ డియోన్, ఎంజె డబ్ల్యూ హౌస్టన్ మొదలైన పాశ్చాత్య గాయకుల పాటలు విన్న అదితి వారి పాటలు నేర్చుకోవడంలో అత్యంత ఆసక్తిని చూపింది. వారినే ప్రేరణగా తీసుకుంది.



ఆరేళ్ల వయసులోనే సంప్రదాయ, సమకాలీన పాశ్చాత్య సంగీతం తనకు తానే నేర్చుకోవడం ప్రారంభించి, అద్భుతమైన గాయనిగా ఎదిగింది. గుర్గావ్‌లోని ఎక్సెల్షియర్ అమెరికన్ స్కూల్ విద్యార్థిని అయిన అదితి ప్రతిభను ప్రముఖ గాయకుడు జ్యోత్స్నా రాణా గుర్తించారు. గుర్గావ్ ఆర్టెమిస్ ఆడిటోరియం వద్ద మహిళా దినోత్సవం రోజు జరిగిన సమావేశానికి అదితిని

ఆహ్వానించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రఖ్యాత శాంతి హరినంద్‌ను వేదిక మీదకు ఆహ్వానిస్తూ 'పవర్ ఆఫ్ లవ్' అనే పాటను అదితి పాడింది. మరొకసారి అక్కడే రిషి నిత్యప్రజ్ఞ (ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ స్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ శిష్యుడు) కోసం స్వాగత గీతాన్ని ఆలపించింది.

అదితి గౌరవనీయమైన, ప్రఖ్యాత వాయిస్ శిక్షకులు సీతూసింగ్ బ్యూహ్లర్ దగ్గర ఒపేరా నేర్చుకుంది. ఆయన దగ్గర శిక్షణ పొందిన వారందరిలోకీ చిన్న వయసు విద్యార్థిని అదితి మాత్రమే. ఆమెకు ఒక అధికారిక యూ ట్యూబ్ ఛానల్ ఉంది. దాని ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది సంగీత నిపుణులు, గాయకుల నుండి అధిక ప్రశంసలు, సానుకూల వ్యాఖ్యలు స్పందనలు అందాయి. ఆమె కేవలం 5 నెలల కాలంలో సుమారు 700 చందాదారులను, 1,20,000 వీక్షణలను పొందింది.

ఎనిమిది సంవత్సరాల వయసులోనే మధురమైన శక్తివంతమైన గళాన్ని, అందులోనూ గొప్ప శ్వాస నియంత్రణ కలిగిన ఒక ఒపేరా గళాన్ని కలిగిన గాయకురాలిగా అదితి పేరు తెచ్చుకున్న తీరు నిజంగా ప్రశంసనీయమే. చిన్న వయసు వాళ్ళందరికీ స్ఫూర్తిదాయకమే.

**భలే పిల్లండి...!** *(సాక్షి - 24-11-2014)*



సీతంపేట : నాలుగేళ్ల పిల్లలు సాధారణంగా ఏం చేస్తారు... ఇల్లంతా అల్లరి చేస్తారు... బడికి వెళతావా అంటే ఊ..హూ అంటారు. అఆలు దిద్దిస్తే అష్ట వంకరులు తిప్పుతారు. ఏబీసీడీలు చదవమంటే నోరు మెదపరు. అయితే పాతకొత్త వణుకువలసకు

చెందిన భవిత అలా కాదు. జనరల్ నాలెడ్జ్‌లో దిట్ట. ఏ ప్రశ్న అడిగినా టక్కమని సమాధానం చెబుతుంది. ఒకసారి వింటే చాలు గుర్తుపెట్టేసుకుంటుంది. ప్రపంచ దేశాలు వాటి రాజధానులు, రాష్ట్రాలు వాటి రాజధానులు, ఏయే సరస్సులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి... తెలుగు నెలలు, సంవత్సరాలు, ప్రముఖుల సమాధుల పేర్లు, అవి ఎక్కడ ఉన్నాయి వంటివి ఇట్టే చెప్పేస్తోంది. రోజూ ఇంటి వద్ద జనరల్ నాలెడ్జ్ చెప్పడానికి పాపకోసం అరగంట పాటు కేటాయిస్తానని. తొమ్మిదో తరగతి విద్యార్థికి ఓ మాస్టారు పాఠాలు చెబుతుండగా విని రాజధానులు వాటి పేర్లు చెప్పాలని ఇంటివద్ద పట్టుబట్టిందని దీంతో జనరల్ నాలెడ్జ్ విషయాలు భవితకు చెబుతున్నామని... అన్నీ చెప్పడమే తరువాయి ఇట్టే గుర్తుపెట్టుకుని అనర్గళంగా చెప్పేస్తుందని స్థానిక మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆమె తండ్రి దిలీప్ చెప్పారు. ఆదివారం యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సీతంపేట మండలంలో వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా పలువురు ఉపాధ్యాయులు ఆ చిన్నారిని పలు ప్రశ్నలు వేయగా టకటక చెప్పేస్తూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. చిన్నారి ప్రతిభను గమనించిన ఉపాధ్యాయులు అభినందించారు.

**నెల్లూరు బాలుడి 'రికార్డు'** *(సాక్షి - 07-11-2015)*

- **14 నిమిషాల్లో 200 దేశాల రాజధానుల పేర్లు చెప్పిన వైనం**
- **రెండు అంతర్జాతీయ రికార్డులు సాధించిన భార్గవకృష్ణ**

చిట్టమూరు :- ఆ బుడతడి వయస్సు మూడేళ్ల ఐదు నెలలు. అంత చిన్న వయసులోనే రెండు అంతర్జాతీయ రికార్డులు సాధించాడు.



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చిట్టమూరు మండలం కొత్తగుంటలోని టీఎమ్మార్ స్కూల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భార్గవకృష్ణ 200 దేశాల పేర్లు, వాటి రాజధానులను 14 నిమిషాల్లో చెప్పి జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్‌లో నమోదయ్యాడు. దేశంలోని రాష్ట్రాలు, రాజధానులు, రాష్ట్రంలోని జిల్లాలు, వాటి కేంద్రాలు అడిగిన వెంటనే చెప్పేస్తుండటంతో అక్కడున్న వారు ఆశ్చర్యంగా తిలకించారు. రాష్ట్ర, దేశ నాయకులు, ప్రముఖుల ఫోటోలు చూసి వారి పేర్లు, దేశాల పేర్లు చెబితే ప్రపంచ మ్యాప్‌లో అవి ఎక్కడున్నాయో చెప్పి అందరినీ ఆకట్టుకున్నాడు. లండన్‌కు చెందిన జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు ప్రతినిధులు నరేంద్రగౌడ్, స్వర్ణశ్రీ అడిగిన ప్రశ్నలకు తడుముకోకుండా సమాధానాలు చెప్పాడు. దీంతో వారు రికార్డు నమోదు చేసి సంబంధిత పత్రాలు అందజేశారు. చిట్టమూరు ఎస్.ఐ రవినాయక్ కుమారుడైన భార్గవకృష్ణ ఎల్‌కేజీ చదువుతున్నాడు. వాకాడు సీఐ అక్కేశ్వరరావు, తహసీల్దార్ వెంకటసునీల్, ఎంపీడీవో సురేష్‌బాబు బాలుడిని అభినందించారు. స్కూల్ కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

**మనోహరంగా...!**

- **నటన, పద్యాలతో ఆకట్టుకుంటున్న తొమ్మిదేళ్ల చిన్నారి...**
- **దేశ, రాష్ట్ర కళాకారుల సమక్షంలో శ్రీకృష్ణుడి రాయబారం ఏకపాత్రాభినయం**

జి.సిగడాం : పిట్టకొంచెం.. కూత ఘనం అన్న సామెత తొమ్మిదేళ్ల కర్రి మనోహర్‌నాయుడుకి అచ్చంగా సరిపోతుంది. మండలంలోని పెంట



గ్రామానికి చెందిన మక్క గంగేశ్వరి సంతకవిటి మండలానికి చెందిన కర్రి వైకుంఠీశ్వరరావు ప్రథమ పుత్రుడైన ఈ చిన్నారి శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, శివాజీ, సర్వేపల్లిరాధాకృష్ణ వేషధారణలో దిట్ట. పద్యాలను అలవోకగా ఆలపించగలడు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమములో శ్రీకృష్ణుని రాయభారం ఏకపాత్రాభినయం ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నాడు. సినీ కళాకారుడు గొల్లపూడి మారుతీరావు, ఎంవీఎస్ మూర్తి, విశాఖ తూర్పు మాజీ ఎమ్మెల్యే ఏఆర్ రెహమాన్, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తదితరులతో ప్రశంసలు అందుకున్నాడు. చిన్నారి తల్లి గంగేశ్వరి అలంకరణలో మంచి పేరు సంపాదించారు. పాఠశాలలు, కళాశాలల్లో జరిగిన వేడుకల్లో పాల్గొనే విద్యార్థులను ఆమె చక్కగా అలంకరిస్తారు. తన కుమారుడిని కూడా వివిధ వేషధారణలు వేయిస్తూ, నటనలో పొగిరి గ్రామానికి చెందిన వంజరావు సత్యం మాస్టారు వద్ద శిక్షణ ఇప్పిస్తున్నారు. చిన్నారి కూడా నటనలో రాణించాలని ఆకాంక్షిద్దాం.

**ఆటిజం కుర్రాడు బాల మేధావి అయ్యాడు** *(ఆంధ్రజ్యోతి 04-12-2014)*

బుద్ధిమాంద్యంతో బాధపడిన ఆ చిన్నారి తల్లి ప్రోత్సాహంతో పదకొండేళ్లకు స్కూల్లో చేరాడు. పన్నెండేళ్లకే ప్రముఖ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతం తప్పని చెబుతూ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చాడు. పదహారేళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్ డిగ్రీని పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. ఆ బాలమేధావే జాకోబ్ బార్నెట్....

జాకోబ్ బార్నెట్... పదహారేళ్ల ఆ బాలమేధావి ఐ.క్యూ 170. ఇది ప్రముఖ శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ ఐ.క్యూ కంటే ఎన్నో రెట్లు ఎక్కువ. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో జాకోబ్ బార్నెట్ కనపరుస్తున్న ప్రతిభను చూసి ప్రొఫెసర్లు సైతం ఆశ్చర్య పోతున్నారు. పదహారేళ్లకే ఫిజిక్స్‌లో మాస్టర్ డిగ్రీని పూర్తి చేసిన జాకోబ్ ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్నాడు. దీంతో ప్రపంచమంతా జాకోబ్‌ని చూచి ఆశ్చర్యపోతుంది. అయితే, బాల మేధావిగా ప్రపంచమంతా ప్రశంసలు అందుకుంటున్న జాకోబ్ తన చిన్నతనంలో ఆటిజంతో బాధపడ్డాడు.



జాకోబ్ అమెరికాలో ఇండియానా రాష్ట్రంలో ఉన్న ఇండియానా పాలిస్‌లో 1998లో జన్మించాడు. పుట్టినప్పుడు అందరి పిల్లల్లా సాధారణం గానే ఉన్నాడు. అయితే.. జాకోబ్‌కి రెండేళ్లు వచ్చేసరికి బుద్ధిమాంద్యం ఉందని అతని తల్లిదండ్రులు గుర్తించారు. డాక్టర్లు అతనికి ఆస్పెర్జెర్స్ సింద్రోమ్ ఉందని, అది బుద్ధిమాంద్యం లక్షణమని నిర్ధారించారు. కొంత కాలము చికిత్స చేస్తే ప్రయోజనం ఉంటుందని చెప్పారు. దాంతో, అతని తల్లి క్రిస్టెనీ పూర్తిగా జాకోబ్ ఆరోగ్యంపైనే దృష్టి పెట్టింది. స్కూల్లో చేరే వయసు వచ్చినా పంపకుండా ఇంట్లోనే ప్రైవేటుగా చదివించింది. నాలుగేళ్ల వయసు నుంచి జాకోబ్ ఇంట్లో ఉన్న గోడల మీద కిటికీల మీద ఎప్పుడూ ఏదో ఒక అక్షరాలు రాసేవాడు. ప్లస్, మైనస్, ఇంటూ మొదలైన గుర్తులతో అతని రూముతో పాటు ఇల్లంతా నిండిపోయేది. ఇండియానా స్టేట్ మ్యాప్‌ని

మొత్తం గుర్తు పట్టేవాడు. రాష్ట్రంలోని నేషనల్ హైవేల దగ్గర నుండి ప్రతి రోడ్డును గుర్తు పట్టేవాడు. తన ఎనిమిదో ఏట ఇండియానా స్టేట్ పోలీస్ శాఖ నిర్వహించిన ఆటిజం క్లాసులకు హాజరయ్యాడు పదకొండేళ్లు వచ్చే సరికి జాకోబ్ పూర్తి ఆరోగ్యవంతుడు కావడంతో తల్లితండ్రులు స్కూల్లో చేర్పించారు. అప్పటినుంచి జాకోబ్ రికార్డుల పర్వం ప్రారంభమైంది. చిన్నారులతో పాటు పెద్దలు కూడా భయపడే మ్యాథ్స్, ఫిజిక్స్, కెమీస్ట్రీలు అతనికి మంచినీళ్ళు తాగినంత ఈజీగా అనిపించేవి. అంతేకాదు స్కూల్లో చేరిన సంవత్సరం తిరిగే సరికి ప్రముఖ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతం తప్పని, కొత్త ప్రతిపాదనతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మేధావులను ఔరా అని ముక్కున వేలేసుకునేలా చేశాడు. పిల్లలంతా బొమ్మలు, ఆటవస్తువులతో ఆడుకుంటే అతను మాత్రము మ్యాథ్స్ ఈక్వేషన్స్, ఫిజిక్స్ ఫార్ములాలతో ఆడుకునేవాడు. ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీని పదహారేళ్లకే పూర్తి చేసిన అత్యంత పిన్నవయస్కుడిగా రికార్డులకు ఎక్కాడు.

వీరే కాకుండా ఈ అద్భుత ప్రతిభలు కనపరిచేవారు, గతజన్మలలో ఉన్న అభిరుచులు ఈ జన్మలో ఆత్మ అందించకపోతే, అంత చిన్న వయసులో వారికి సాధ్యమా? ఆలోచిద్దాం. ఎంతో పరిశోధన చేసి పునర్జన్మలు ఉన్నాయని తేల్చిన శాస్త్రవేత్తలకు సైతం అర్థము కాని విషయం ఏమంటే ఈ విధముగా 4-5 సంవత్సరాలలో చూపించిన ఇంకా తక్కువ వయసులలో కనబరిచిన ప్రతిభ వయస్సు పెరుగుతున్న కొలది, ఎందుకు తగ్గుతుందో తెలియటం లేదు అని చాలామంది మనోతత్త్వశాస్త్రవేత్తలు వ్రాయగా నేను చదివాను. అయితే వారు స్థూలమైన శరీరం, దాని భాగాలు మరియు మెదడు దాని భాగాలపైన పరిశోధన చేస్తే వారికి ఏమీ అర్థము కాదు. కానీ బ్రహ్మవిద్య అని పేరుకల్గిన సూపర్‌సైన్స్‌లో నీకు వెనుక నీ ఆత్మ ఉందని తెలిసిననాడు దేవుని గీత, (డిజైన్) ప్రణాళిక అర్థము కాగలదు.

కనుక ఇప్పటివరకు చెప్పిన, నేను తెలుసుకున్న విషయాలను, నా అభిప్రాయాలను మీతో పంచుకున్నా... కానీ వీటికన్నింటికీ ఆధారము **త్రిమత ఏకైక గురువు, త్రైత సిద్ధాంత ఆదికర్త, శ్రీ.శ్రీ.శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల** వారి గ్రంథములే... వారు చెప్పిన ప్రతీ విషయం సంచలనాత్మకమే, రహస్యమే...కనుక.


"నీరు త్రాగితే దాహం, ఆహారం తీసుకుంటే ఆకలి తీరుతాయా! అని సందేహించే వారికి ఇవేవీ అర్థము కావు" అని తెలియజేస్తూ ఈ పునర్జన్మలను బలపరుస్తున్న ఎందరో శాస్త్రవేత్తలను, మేథావులను, నోబెల్ బహుమతి గ్రహీతలను, రచయితలను వారి సందేశాలను ఇంటర్‌నెట్‌లో చూడవచ్చు. కొందరి పేర్లను క్రింద గమనించండి...

1) సోక్రటీస్
2) రాల్ఫ్ వాల్డోఎమర్సన్
3) జాక్‌లండన్
4) ఇజాక్ బుషేవిస్ సింగర్ (నోబెల్ బహుమతి గ్రహీత)
5) హెర్మన్ హెస్ (నోబెల్ బహుమతి గ్రహీత)
6) రిచర్డ్ ఖాష్
7) కంట్ లియోటాల్‌స్టోయ్
8) పాల్‌మక్ కర్ట్నీ
9) విలియమ్ సారోయన్
10) ఇ.ఎఫ్.షూమేకర్ ("స్మాల్ ఈజ్ బ్యూటిఫుల్" పుస్తక రచయిత)
11) ఐన్‌స్టైన్
12) అల్బర్ట్‌సెంట్ జార్జ్ (నోబెల్ బహుమతి గ్రహీత)
13) థామస్ హక్స్‌లీ
14) నీల్స్‌బోర్

15) జాన్‌వైఫర్ (The Human Brain Author)
16) డి.పి. డ్యూపే (Professor in Harward University)
17) సలింగర్
18) ఆర్థోపోపెన్ హవర్
19) పైథాగరస్
20) ప్లేటో
21) బోర్డాన్ బ్రూన్
22) జాన్ ఆడమ్స్
23) డోరో
24) విట్‌మాన్ (సాంగ్ఆఫ్ పాసల్స్ - రచయిత)
25) చాల్స్‌డికిన్స్
26) ఏరిక్ ఎరిక్‌సన్
27) కార్ల్‌యంగ్
28) జునాధన్ లివింగ్ స్టన్
29) మేస్ ఫీల్డ్
30) జార్జ్ హారిసన్
31) విలఫ్రెడ్.జి.బిజ్ ('మాంట్రియల్ గెజిట్' గ్రంథ రచయిత)
32) డబ్ల్యు. సోమర్‌సెట్ మామ్ ('రేజర్స్ ఎడ్జ్' గ్రంథ రచయిత)
33) ఇయాన్ స్టీవన్ సన్
34) బెనర్జీ
35) వాల్టర్ సెమ్‌కివ్
36) పీటర్ రామ్‌స్టర్
37) విక్రమ్‌సింగ్ చౌహాన్

**ఓం గురువే నమః**

– సమాప్తం –


మూలకర్త
త్రైత సిద్ధాంత ఆదికర్త
శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు
ఇందూ జ్ఞానవేదిక
ఇందూ జ్ఞానవేదిక (I.G.V)
(Estd in 1978 - Regd.No.: 168/2004)
e-mail id : info@thraithashakam.org
www. thraithashakam.org


మూలకర్త
త్రైత సిద్ధాంత ఆదికర్త
శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు
ప్రబోధ సేవా సమితి
ప్రబోధ సేవా సమితి (P.S.S.)
(Estd in 1978 - Regd.No.: 304/1991)
e-mail id : info@thraithashakam.org
www. thraithashakam.org